జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 26 సెప్టెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 202 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆశ్వయుజ మాసము , దక్షణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:07 AM , సూర్యాస్తమయం : 06:14 PM. దిన ఆనందాది యోగము : మాతంగ యోగము , ఫలితము: వాహన లాభం ,పెద్దల దర్శన భాగ్యము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## మాజీ సీఎం కుమారుడి అరెస్టు


న్యూఢిల్లీ, సెప్టెంబర్25(ప్రజాజ్యోతి): ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో జరిగిన భారీ లిక్కర్ స్కామ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి భూపేశ్ బఘేల్ కొడుకు చైతన్య బఘేల్‌ను అరెస్ట్ చేశారు. ఈ కేసులో అంటి కరప్షన్ బ్యూరో , ఎకనామిక్ ఆఫెన్సెస్ వింగ్ సెప్టెంబర్ 24, బుధవారం చైతన్యతో పాటు మరో వ్యక్తి దీపెన్ చావ్డాను

మిగతా1 2లో..

## సృష్టి ఫెర్టిలిటీ కేసులో ఈడీ ఎంటర్

హైదరాబాద్,సెప్టెంబర్25(ప్రజాజ్యోతి): సరోగసి పేరుతో పిల్లల ట్రాఫికింగ్‌కు పాల్పడిన సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ అక్రమాల వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారిన ఈ కేసులోకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్

మిగతా 2లో..



# రహదారులకు మహర్దశ

దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర కీలకం

- రూ.30వేల కోట్లతో రోడ్ల నిర్మాణానికి కేంద్రం ఆమోదం
- రాష్ట్రంలో రూ. 550 కోట్లతో నూతన రహదారుల నిర్మాణం
- రూ.860 కోట్లతో 422 కి.మి. రోడ్లను రాష్ట్రానికి మంజూరు
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో రహదారులపై చర్చ
- మీడియా సమావేశంలో వెల్లడించిన కిషన్ రెడ్డి
- కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు బీజేపీ ఫోబియా పట్టుకుంది

న్యూఢిల్లీ,సెప్టెంబర్25(ప్రజాజ్యోతి): దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర చాలా కీలకమని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో కూడా అభివృద్ధికి సరైన అడుగులు పడుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..వివిధ రాష్ట్రాలతో తెలంగాణకు జాతీయ రహదారులు అనుసంధానం అయ్యాయని, జాతీయ రహదారుల నిర్వహణ వల్ల దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు తగ్గాయని తెలియజేశారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమై తెలంగాణ రహదారులపై చర్చించానని, రాష్ట్రంలో రూ. 550 కోట్లతో నూతన రహదారులకు నిర్మాణం చేపట్టాం అని పేర్కొన్నారు. రూ.860 కోట్లతో 422 కి.మి. రోడ్లను రాష్ట్రానికి మంజూరు చేశామని, రూ.30 వేల కోట్లకు పైగా నూతన జాతీయ రహదారుల నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపిందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధిగా.. తెలంగాణ రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు రావాలని, ప్రజలకు మేలు జరగాలని కోరుకునే వ్యక్తుల్లో

మిగతా 2లో..



## ఉద్యోగులకు ప్రభుత్వం తీపికబురు

హైదరాబాద్, సెప్టెంబర్25(ప్రజాజ్యోతి): దసరా నవరాత్రుల వేళ రేవంత్ రెడ్డి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. పలువురు ఉద్యోగులకు దసరా కానుక ప్రకటించింది. అందులో భాగంగా రాష్ట్రంలో భారతి ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్‌కు కాంట్రాక్ట్ ఉద్యోగులుగా ప్రభుత్వం గుర్తించింది. దీంతో 708 మంది ఎఫ్‌టీఎస్‌లను టీజీటీఎస్ కాంట్రాక్టు ఉద్యోగులుగా మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అలాగే ఆయా ఉద్యోగుల జీతాలు పెంచుతూ గురువారం ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో కాంట్రాక్ట్ ఉద్యోగులు అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు కొనగాల మహేష్ స్పందిస్తూ.. సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# బీఆర్ఎస్‌కు నూకలు చెల్లాయి

వాటాల తేడాలు రావడంతోనే కేసీఆర్ కుటుంబంలో కల్లోలం

ఆ పార్టీని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరు : మహేశ్‌కుమార్‌గౌడ్

న్యూఢిల్లీ, సెప్టెంబర్25(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో నూకలు చెల్లాయని, ఆ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. వచ్చే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలవడం తథ్యమని ఆశాభావం వ్యక్తంచేశారు. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణను వంతులవారీగా పంచుకున్నారని.. ఇప్పుడు వాటాల దగ్గర తేడా రావడంతో కొట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్‌లో ఒక్క సామాజికవర్గానికే కాకుండా అందరికీ సంక్షేమం, అభివృద్ధి అమలు చేస్తున్నామని తెలిపారు. జూబ్లీహిల్స్ ఎన్నికపై సర్వేలు చేస్తున్నామని.. సర్వేలో

మిగతా 2లో..





# దేశ రక్షణ రంగాన్ని బలోపేతం చేస్తాం

రైఫిల్స్ తయారీ త్వరలో ప్రారంభం: ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్25(ప్రజాజ్యోతి): ఉత్తర్ ప్రదేశ్‌లో భారత రక్షణరంగ ఉత్పత్తుల్ని మరింత బలోపేతం చేస్తూ రైఫిల్స్ తయారీ త్వరలో ప్రారంభం కానుందని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. గురువారం ఉత్తర్ ప్రదేశ్ లోని నోయిడాలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన సందర్భంగా మాట్లాడిన మోదీ.. భారత సైన్యం స్వయం సమృద్ధి (ఆత్మనిర్భర్) లక్ష్యంతో విదేశీ ఉత్పత్తులపై ఆధారపడటాన్ని తగ్గించాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. 'మన సైన్యం స్వయం సమృద్ధిని సాధించాలని, విదేశీ మూలాలపై ఆధారపడటాన్ని తగ్గించాలని ఆశిస్తోంది. ఈ లక్ష్యానికి, భారతదేశంలో బలమైన రక్షణ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి మేము కట్టుబడి ఉన్నాం. ప్రతి ఉత్పత్తి 'మేడ్ ఇన్ ఇండియా'గా ఉండాలని నొక్కి చెబుతున్నాం. దీనికి మద్దతుగా, ఉత్తర్ ప్రదేశ్ కీలకపాత్ర పోషిస్తోంది. రష్యా సహాయంతో ఏర్పాటు చేసిన ఫ్యాక్టరీలో రైఫిల్స్

మిగతా 2లో..



## సచివాలయంలో ఘనంగా బతుకమ్మ

వేడుకలకు హాజరైన మంత్రులు సీతక్క, సురేఖ

హైదరాబాద్,సెప్టెంబర్25(ప్రజాజ్యోతి): డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ ఉత్సవాలను గురువారం సాయంత్రం అత్యంత ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర అటవీ, పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిలుగా

మిగతా 12లో..

# అల్పపీడన ప్రభావంతో మళ్లీ వర్షాలు

రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు

హైదరాబాద్ వాతావరణకేంద్రం హెచ్చరిక

ములుగు జిల్లాలో ఎడతెరిపి లేకుండా వాన

వర్షాలపై వాతావరణ శాఖ హెచ్చరిక

అప్రమత్తంగా ఉండాలని సీఎం ఆదేశం



హైదరాబాద్,సెప్టెంబర్25(ప్రజాజ్యోతి): తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈశాన్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతుందని.. దానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సగటున సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల వరకు విస్తరించిందని ఉందని పేర్కొంది. రాగల 24గంటల్లో పశ్చిమ-వాయువ్య దిశగా వాయువ్య బంగాళాఖాతం వైపు కదిలే అవకాశం ఉందని తెలిపింది. తూర్పు-మధ్య దానికి ఆనుకొని ఉన్న ఉత్తర బంగాళాఖాతం మీదుగా మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది.

మిగతా 2లో..

## అంగన్‌వాడీలకు దసరా సెలవులు

తొలిసారి 8 రోజుల పాటు మంజూరు

హైదరాబాద్, సెప్టెంబర్25(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం ఈ నెల 27 నుంచి అక్టోబర్ 4 వరకు ఎనిమిది రోజుల పాటు- దసరా సెలవులు మంజూరు చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. అంగన్వాడీల చరిత్రలో తొలిసారిగా దసరా సెలవులు ఇవ్వడం ఇదే ప్రథమం. ప్రభుత్వ పాఠశాలల మాదిరిగానే దసరా, బతుకమ్మ పండగలు జరుపుకునే విధంగా దసరా సెలవులు మంజూరు

మిగతా 12లో..

## మద్యం దుకాణాల కేటాయింపు షెడ్యూల్ ఖరారు

హైదరాబాద్, సెప్టెంబర్25(ప్రజాజ్యోతి): మద్యం దుకాణాల కేటాయింపు, షెడ్యూల్‌కు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 2,620 మద్యం దుకాణాలకు శుక్రవారం నుంచి అక్టోబర్ 18వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు మార్గదర్శకాల్లో ప్రభుత్వం పేర్కొంది. ఇక అక్టోబర్ 23వ తేదీన లాటరీ

మిగతా 12లో..

## ఐఏఎస్ స్మితాసబర్వాల్‌కు హైకోర్టులో ఊరట

ఘోష్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవద్దని ఆదేశం



హైదరాబాద్,సెప్టెంబర్25(ప్రజాజ్యోతి): ప్రస్తుతం రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారిన ఘోష్ కమిషన్ నివేదికపై పలువురు ఇప్పటికే కోర్టు మెట్లు ఎక్కారు. ఈనేపథ్యంలో సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితాసబర్వాల్ హైకోర్టును ఆశ్రయించగా ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా ఆమెపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని న్యాయస్థానం ఆదేశాలు జారీచేసింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఘోష్ కమిషన్ విచారణ జరిపి ప్రభుత్వానికి సమర్పించిన నివేదిక అమలును నిలిపివేయాలంటూ స్మితా సభర్వాల్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌పై వాదనలు విన్న ధర్మాసనం.. నివేదిక ఆధారంగా ఆమెపై చర్యలు తీసుకోవద్దని ప్రభుత్వానికి స్పష్టం చేసింది. ఘోష్ కమిషన్ ఆధారంగా చర్యలు తీసుకోవద్దు.. స్మితా సభర్వాల్‌కు హైకోర్టులో ఊరట సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్‌కు హైకోర్టులో ఊరట లభించింది. ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా

మిగతా 12లో..

# అంగన్‌వాడీలపై ప్రభుత్వం దాష్టీకం

ఇదేనా మహిళలను కోటీశ్వరులను చేయడం

మండిపడ్డ మాజీమంత్రి హరీష్‌రావు



హైదరాబాద్,సెప్టెంబర్25(ప్రజాజ్యోతి): అంగన్‌వాడీ టీచర్లపై రేవంత్ ప్రభుత్వం కర్కశంగా వ్యవహరిస్తున్నదని మాజీ మంత్రి హరీష్ రావు ధ్వజమెత్తారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఛలో సెక్రటేరియట్ పిలుపునిచ్చిన అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం పోలీసులను ప్రయోగించి, కర్కషంగా వ్యవహరించడాన్ని ఎక్స్ వేదికగా తీవ్రంగా ఖండించారు. మహిళలను కోటీశ్వరులుగా చేస్తామంటూ బీరాలు పలికిన రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యాప్తంగా

మిగతా 12లో..

# స్థానిక ఎన్నికలపై బీఆర్ఎస్ అప్రమత్తం



నేతలను అలర్ట్ చేసిన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ముఖ్యనేతలతో కేటీఆర్, హరీష్‌రావు టెలికాన్ఫరెన్స్

హైదరాబాద్,సెప్టెంబర్25(ప్రజాజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడైనా జరిగే అవకాశం ఉందన్న సమాచారంతో బిఆర్ఎస్ అప్రమత్తం అయ్యింది. పార్టీ శ్రేణులను,కార్యకర్తలను అలర్ట్ చేసింది. ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సూచించారు. పార్టీ నేతలతో కేటీఆర్, హరీశ్‌రావు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్రస్థాయిలో సన్నాహక సమావేశాలు ఏర్పాటు- చేయాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లను ఆదేశించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా

మిగతా 12లో..

# సంపాదకీయం

## అమెరికా ఆంక్షలకు అనుగుణంగా సాగాలి

అమెరికా అధ్యక్షుడు ట్రంపు లేపుతున్న కంపు కారణంగా ప్రపంచ దేశాలు అనేక ఇబ్బందుల్లో పడుతున్నాయి. ప్రధానంగా భారతదేశ యువత పరిస్థితి డోలాయమానంలో పడింది. ఎంఎస్, ఎంబిఎ చదువులు అక్కడే చదివి ఉద్యోగాలు పొందానల్న వారి కలలపై ట్రంప్ నీళ్లు చట్టారు. ఇటీవల హెచ్-1బి వీసాలను వ్యాపారంగా మార్చడంతో ఇప్పుడు అమెరికా వెళ్ళి ఇక చదువుకోవడం కష్టంగా మారింది. ఇకపోతే అమెరికాలో ఉన్నత చదువులు చదివిన భారతీయులు ఉద్యోగాలు లేక అక్కడ మగ్గుతున్నారు. మన దేశంలో ఉద్యోగాలు దక్కక ఎంతోమంది విదేశాలకు వెళ్లినా వారికి భరోసా దక్కడం లేదు. అటు ఉద్యోగాలు దొరక్క..బ్యాంకు రుణాలు కట్టలేక నానా అవస్థలు పడుతున్నారు. పోనీ దేశానికి వచ్చి ఇక్కడేమైనా చేద్దామా అంటే ఇక్కడా పరిస్థితి దారుణంగా ఉంది. దేశంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కనిపించడం లేదు. ఉన్న ఉద్యోగులను మెల్లగా తీసేస్తున్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల ఫలితంగా నిరుద్యోగం పెరుగుతున్నది. అలాగే ప్రైవేట్ పెట్టుబడులు తగ్గుతున్నవి. ప్రభుత్వ ఉద్యోగాలకోసం యువత ఎదురుచూడటం ఈ మధ్యకాలంలో ఎక్కువవుతున్నది. ఇలాంటి తక్షణ, అత్యవసర సమస్యల పరిష్కారం పట్ల దృష్టిసారించాల్సిందిపోయి నిర్లిప్తంగా ఉంటున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఓటు బ్యాంక్ పథకాలతో రాటుదేలాయి. విద్యా,ఉపాధి రంగాలను ప్రోత్సహించడం లేదు. విదేశాలపై ఆధారపడి వద్దంటున్న ప్రధాని మోడీ ఇక్కడ ఉపాధి, ఉద్యోగ రంగాలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తామన్న భరోసా ఇవ్వడం లేదు. రాజకీయ పార్టీలు ప్రజా సంక్షేమం, అభివృద్ధి కేంద్రంగా పాలన సాగించడం లేదు. ఈ క్రమంలో ముందు ఆర్థిక వ్యవస్థ బలపడాలి. తరవాత స్వయం ఉపాధి పథకాలు భారీగా చేపట్టాలి. కానీ కేంద్ర ప్రభుత్వం ఈ దిశంగా చర్యలు తీసుకోవడం లేదు. ఆర్థిక మందగమనంపై దిద్దుబాటు చర్యలు తీసుకోవడం లేదు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే కొనసాగుతున్నా ముందే చర్యలు తీసుకుని ఉంటే కొంతయినా పరిస్థితి మెరుగు పడేది. నిజానికి మనది మిశ్రమ ఆర్థిక వ్యవస్థ. గ్రామీణ ఆర్థికరంగం బలోపేతం కావాలి. కానీ అలా జరగడం లేదు. అమెరికా లాంటి దేశాలు ఆంక్షలు విధిస్తే అతలాకుతలం కావడం మినహా గత్యంతరం లేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నాం. ఇప్పుడు యువత మిగతా దేశాల వైపు చూస్తోంది. ఈ క్రమంలో కేంద్రం కఠిన నిర్ణయాలతో ముందుకు రావాల్సి ఉంది. ఇకపోతే రాష్ట్రాల్లో కులవృత్తులకు ప్రోత్సాహం దక్కడంలేదు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలను బలోపేతం చేసే చర్యలు తీసుకోవడం లేదు. నిరుద్యోగులను గట్టెక్కించే చర్యలకు బదులు, పన్నుల వసూళ్లపైనే దృష్టి సారిస్తున్నారు. దీంతో ఉద్యోగ,ఉపాధి రంగాలు తీవ్రంగా ప్రభావం చూపుతున్నాయి. డాలర్ బలపడుతుందే తప్ప రూపాయి బలపడడం లేదు. రోజురోజుకూ రూపాయి మరింత బలహీనం అవుతోంది. దీనిని పట్టించుకోక పోవడం వల్ల మాంద్యం దుస్థితి ఏర్పడిందనే చెప్పాలి. కారణాలను ఎవరో ఒకరిమీద నెట్టి తప్పించుకోవడం కన్నా దూరదృష్టితో సాగివుంటే ఇలాంటి దుస్థితి వచ్చేది కాదు. అమెరికా పెడుతున్న ఇబ్బందులు, సుంకాల నేపథ్యంలో డాలర్‌తో మారక విలువను ఆధీనంలోకి తెచ్చుకోక పోతే మరిన్ని కష్టాలు తప్పవు. అలాగే ఎగుమతులకు ప్రాధాన్యం పెరగాలి. అనవసర దిగుమతులకు కళ్లెం వేయాలి. లేకుంటే విదేశీ మారక నిల్వలపై తీవ్రప్రభావం చూపనుంది. దీంతో రూపాయి మరింత బలహీన పడనుంది. ఈ దశలో ఆర్థిక మందగమనానికి చికిత్స వేసేందుకు ప్రభుత్వం గట్టిగానే ప్రయత్నాలు చేయాల్సి ఉంది. ఆర్థికవృద్ధికి ఊతమిచ్చేందుకు చర్యలను ప్రకటించి అమలు చేయాలి. కేవలం జిఎస్టీ తగ్గింపులే కాకుండా దేశీయంగా వస్తూత్పత్తి ధరలు దిగివచ్చేలా చేయాలి. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే పారిశ్రామిక రంగానికి రుణాలు ఏ మాత్రం అందు బాటులోకి రాకపోవడంతో మార్కెట్‌లో మాంద్యం ఏర్పడిందని అప్పట్లో విమర్శలు వచ్చాయి. అది జిడిపి వృద్ధిరేటు దిగజారడానికి దారి తీసిందని విశ్లేషించారు. చిన్న మధ్యతరహా పరిశ్రమలకైతే రుణ వితరణలో ప్రతికూల వృద్ధి నమోద యింది. దేశ చరిత్రలో పారిశ్రామిక రంగానికి వాణిజ్య రుణాలు భారీగా తగ్గడం కూడా ఇదే ప్రథమమని భావించారు. ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పెట్టుబడి వ్యయాలను గణనీయంగా పెంచడం ద్వారా ఆ లోటును పూడ్చింది. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు పెరుగు తుండటం, అమెరికా వాణిజ్య యుద్ధ భయాలు, యుద్దాలు కూడా మన ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. కరెన్సీలు దారుణంగా పతనమవడం వంటి అంశాలు మన విదేశీ మారకపు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీస్తున్నాయి. రూపాయి క్షీణత ఇలాగే కొనసాగితే దిగుమతులపై ఎక్కువగా ఆధారపడే మన దేశానికి ఆర్థిక ఇబ్బందులు తప్పేలా లేవు. వాణిజ్యలోటు, కరెంటు ఖాతా లోటు, ద్రవ్యోల్బణం పెరిగేందుకు రూపాయి పతనం పరోక్షంగా దోహదపడే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రూపాయి క్షీణతతో దిగుమతులు భారమవుతాయి. చమురు, పసిడి దిగుమతుల వ్యయాలు పెరిగితే, దేశ వాణిజ్య లోటు అధికమవుతుంది. దిగుమతుల కోసం విదేశీ మారకపు నిల్వలను అధికంగా ఖర్చు చేయాల్సి రావడంతో, కరెంటు ఖాతా లోటు కూడా పెరుగు తుంది. విదేశీ ప్రయాణాలు, చదువుల ఖర్చులు భారమవుతాయి. పెట్రోలు, డీజిల్ ధరలు పెంచాల్సిన పరిస్థితి నెలకొంటుంది. దీంతో రవాణా వ్యయాలు పెరిగి సరకులు ప్రియమవుతాయి. అప్పుడు ద్రవ్యోల్బణం కూడా పెరుగుతుంది. ఆర్‌బీఐ వడ్డీ రేట్లను పెంచాల్సిన పరిస్థితి వస్తుంది. దీంతో పారిశ్రామిక ప్రగతిపై నీలినీడలు కమ్ముకుంటాయి. పరోక్షంగా ఇది దేశ అభివృద్ధిని అడ్డుకుంటుంది. దీంతోపాటు డాలర్ బలపడుతున్నందున, విదేశీ మదుపర్లు దేశీయ మార్కెట్ల నుంచి పెట్టుబడులు ఉపసంహరిస్తే, ఈక్విటీ మార్కెట్లు నష్టపోతాయి. ఈ మధ్య బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తమ హయాంలో వృద్ధిరేటు ఎక్కువ ఉందంటే తమ హయాంలోనే అని వాదులా డుకున్నాయి. కానీ జరుగుతున్న అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం, ఫలాల పంపకం ఏ రీతిన ఉన్నదో చూడడం లేదు. అభివృద్ధి అన్నది ఉద్యోగ కల్పనకు గీటురాయిగా ఉండాలి. మొత్తానికి ఇప్పట్లో ఆర్థికరంగం కోలుకునేలా కనిపించడం లేదు.

# రహదారులకు మహర్దశ

మొదటిపేజీ తరువాయి..

ముందువరసలో నేనుంటాను.. మా మంత్రిత్వ శాఖలో.. తెలంగాణ ప్రాజెక్టులకోసం స్పెషల్ సెల్ ఏర్పాటు చేసుకుని.. అన్నిరకాల అభివృద్ధి పనులను మానిటర్ చేస్తున్నాను.. మా పార్టీ తెలంగాణ అభివృద్ధికి చిత్త శుద్ధితో పనిచేస్తుంది.. రీజనల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్ మెట్రో విషయంలో..



అందరికంటే ముందే మేం ప్రొయాక్టివ్ గా వ్యవహరించామని తెలిపారు. ట్రిపుల్ ఆర్ కు ముందుగానే కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది.. మెట్రో విషయంలో.. రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలి.. ఆర్థిక సంస్థలు రుణాలు ఇస్తున్నప్పుడు.. చాలా విషయాలపై స్పష్టత కావాలని అడుగుతారు.. మెట్రో విషయంలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిని కలిసినపుడు.. వారు చాలా స్పష్టంగా చెప్పారు.. ఇప్పుడు మెట్రో రైల్ నిర్వహిస్తున్న ఎల్ అండ్ టి కొత్తగా నిర్మాణం చేపట్టనున్న కంపెనీ మధ్య ఏమైనా ఒప్పందం జరిగిందా అని ప్రశ్నించారు.. హైదరాబాద్ మెట్రో ఇప్పటికే నష్టాల్లో నడుస్తోంది.. ఇది రాష్ట్ర ప్రభుత్వంలోని అంశం. అది రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారం. దీన్ని వారే తేల్చుకోవాలి.. మెట్రో అంశానికి అన్నిరకాలుగా మా సహకారం ఉంటుందని కిషన్ రెడ్డి తెలిపారు. కాళేశ్వరం పై సీబీఐ ప్రతిపాదనలు అందాయని పరిశీలనలో ఉందని తెలిపారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు బీజేపీ ఫోబియా పట్టుకుంది... రెండు పార్టీలు అర్థం పర్థం లేకుండా, ఆధారాల్లేకుండా.. మాట్లాడుతున్నారు. మీరు మాకు నీతులు చెప్పాల్సిన అవసరం లేదు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా.. మేం ఇండిపెండెంట్ గా ముందుకెళ్తాం.. ఈ రెండు పార్టీలకు ప్రత్యామ్నాయంగా.. బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చే దిశగా పనిచేస్తున్నాం.. బీసీ రిజర్వేషన్ పెరగాలని అసెంబ్లీలో మద్దతిచ్చాం.. ఇది కేంద్ర ప్రభుత్వం పరిధిలోని అంశం కాదు. కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో పేర్కొన్నట్లుగా.. 42శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఇదే సందర్భంలో సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీపై ప్రతి ఒక్కరూ ఆరోపణలు చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీల నేతలు విచిత్రమైన మానసిక వ్యాధితో బాధపడుతున్నారని అన్నారు. వాళ్లకు బిజెపి ఫోబియా పట్టుకుందన్నారు. చిల్లర మాటలు, అవగాహన లేకుండా, ఆధారాలు లేకుండా మాట్లాడుతున్నారని తెలిపారు. బిజెపికి తెలంగాణలో ఎవరితో కలవాల్సిన అవసరం లేదన్నారు. కెసిఆర్, కేటీఆర్, బిఆర్ఎస్, కాంగ్రెస్‌లతో బిజెపి ఎప్పుడు కలవదని స్పష్టం చేశారు. కలిసి కాపురాలు చేసింది మీరు.. ఎన్నికల్లో పొత్తులు పెట్టుకుంది మీరు.. మంత్రి పదవులు పంచుకుంది మీరు.. బిజెపికి ఎటువంటి అవసరం లేదని ఫైర్ అయ్యారు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా స్వతంత్రంగా పోటీ-చేస్తాం.. టిఆర్ఎస్, కాంగ్రెస్లకు ప్రత్యామ్నాయంగా అధికారంలోకి వచ్చేందుకే మా ప్రయత్నం చేస్తామని కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి వ్యవహారశైలి సమంజసంగా లేదు. జెన్ జీ విషయంలో కేటీఆర్ వ్యాఖ్యలు దేశద్రోహ వ్యాఖ్యలు.. నేపాల్ లో జరిగినట్లుగా.. పీఎం ఇంటిపైనా, మంత్రుల ఇంటిపైనా.. న్యాయస్థానాలపైనా దాడులు జరిగినట్లుగా.. ఇక్కడ జరగాలని కేటీఆర్ భావిస్తున్నారా? బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఇక్కడ అమలవుతోంది.. దేశంలో సమర్థవంతమైన నాయకత్వం ఉంది. అభివృద్ధి వేగవంతంగా సాగుతోంది. ప్రపంచ దేశాలతో పోలిస్తే.. మనం వేగంగా పురోగతి సాధిస్తున్నాం. ఇలాంటి పరిస్థితుల్లో.. కొందరు దివాళాకోరు మాటలు మాట్లాడం సరికాదు. ప్రజలు ఇలాంటి వ్యాఖ్యలను ఖండించాలని సంచలన వ్యాఖ్యలు చేశారు.

# మాజీ సీఎం కుమారుడి అరెస్టు

మొదటిపేజీ తరువాయి..

కూడా అదుపులోకి తీసుకున్నాయి. ఇద్దరినీ ప్రత్యేక ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్ కోర్టులో హాజరుపరిచారు, అక్టోబర్ 6 వరకు వారిని ఏసీబీ/ఈఓడబ్ల్యూ కస్టడీకి అప్పగించారు. 2019 నుంచి 2022 వరకు భూపేశ్ బఘేల్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఈ లిక్కర్ స్కామ్ జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ స్కామ్ విలువ దాదాపు 2,500 కోట్ల రూపాయలకు పైగా ఉంటుందని అంచనా. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రకారం, చైతన్య బఘేల్ ఈ స్కామ్‌లో కీలక పాత్ర పోషించారు. ఈ కుంభకోణంలో సుమారు 1,000 కోట్ల రూపాయల అక్రమ ఆదాయాన్ని చైతన్య నిర్వహించినట్లు ఈడీ ఆరోపిస్తోంది. అక్రమ నిధులను దాచడానికి, బదిలీ చేయడానికి ఇతర సభ్యులతో కలిసి కుట్ర పన్నినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి. ఈ స్కామ్‌లో మద్యం అమ్మకాల నుంచి కమీషన్లు, చట్టవిరుద్ధమైన మద్యం అమ్మకాల ఆదాయం, రాష్ట్రంలో లాభదాయకమైన మద్యం వ్యాపారాన్ని నియంత్రించేందుకు డిస్టిలర్లతో కుమ్మక్కై లంచాలు తీసుకోవడం వంటివి ఉన్నాయి. చైతన్య బఘేల్ తరపు న్యాయవాది ఫైసల్ రిజ్వీ ఈ అరెస్ట్‌ను తీవ్రంగా వ్యతిరేకించారు. చైతన్యపై ఎలాంటి ఆధారాలు లేకుండానే లక్ష్యంగా చేసుకున్నారని ఆయన ఆరోపించారు. ఏసీబీ/ఈఓడబ్ల్యూ దాఖలు చేసిన ప్రధాన చార్జ్‌షీట్ ఆ తర్వాత సమర్పించిన అనుబంధ చార్జ్‌షీట్‌లలో చైతన్య పేరు నిందితుడిగా లేదని ఆయన స్పష్టం చేశారు. 45 మంది నిందితుల్లో 29 మందిని ఎప్పుడూ అరెస్ట్ చేయలేదని, ఎందుకు చైతన్యను మాత్రమే లక్ష్యంగా చేసుకున్నారని ఆయన ప్రశ్నించారు. మరో నిందితుడు లక్ష్మీ నారాయణ్ బన్సాల్ ఇచ్చిన వాంగ్మూలంలోనే చైతన్య పేరు వచ్చిందని రిజ్వీ తెలిపారు.

# సృష్టి ఫెర్టిలిటీ కేసులో ఈడీ ఎంటర్

మొదటిపేజీ తరువాయి..

ప్రవేశించింది. హైదరాబాద్ పోలీసులు నమోదుచేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ కేసు ఫైల్ చేసింది. సంతానం లేని దంపతుల నుంచి సరోగసి పేరుతో డాక్టర్ నమత్ర భారీగా నగదు వసూలు చేసినట్లు విచారణలో వెల్లడైంది. ఈ నేపథ్యంలో ఆమెను ఈడీ అధికారులు ప్రశ్నించనున్నారు. అబార్షన్ కోసం ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు నగదు ఆశ చూపి ప్రసవం తర్వాత వారి పిల్లల్ని డాక్టర్ నమ్రత కొనుగోలు చేసేవారు. అనంతరం సరోగసి ద్వారా పుట్టిన బిడ్డగా పిల్లలు లేని దంపతులను నమ్మించి పెద్ద ఎత్తున నగదు వసూలు చేశారు. నాలుగేండ్లలో దాదాపు రూ.500 కోట్ల వరకు లావాదేవీలు జరిపినట్లు అధికారులు గుర్తించారు. సికింద్రాబాద్‌తోపాటు విశాఖపట్నంలో ఫెర్టిలిటీ సెంటర్లు ఏర్పాటు చేసిన డాక్టర్ నమత్ర.. ఏజెంట్ల సాయంతో గర్భస్రావం చేయించుకోవాలని దవాఖానకు వచ్చే పేద మహిళలను లక్ష్యంగా చేసుకుని ఈ దందా కొనసాగించారు. ఈ నేపథ్యంలో డాక్టర్ నమ్రతను ఈడీ అధికారులు ప్రశ్నించనున్నారు.

# అల్పపీడన ప్రభావంతో మళ్లీ వర్షాలు



మొదటిపేజీ తరువాయి..

26వ తేదీ వరకు పశ్చిమ-మధ్య బంగాళాఖాతం, దక్షిణ ఒడిశా-ఉత్తరాంధ్ర తీర ప్రాంతాల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని పేర్కొంది. 27వ తేదీ నాటికి తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది. ఏపీ, తెలంగాణ మీదుగా సముద్రమట్టానికి ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని పేర్కొంది. ఆదిలాబాద్,



ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు పడే సూచనలున్నాయని వివరించింది. శుక్రవారం నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నారాయణపేట, నారాయణపేట జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. అలాగే, శని-ఆదివారాల్లోనూ పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ఇదిలావుంటే ములుగు జిల్లాల్లో వర్షం దంచి కొట్టింది. గురువారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా వాన పడుతున్నది. జిల్లాలోని వెంకటాపురం, వాజేడు, మంగపేట, ఏటూరు నాగారం, తాడ్వాయి, ములుగు, గోవిందరావుపేట, మల్లంపల్లి మండలాల్లో ఆగకుండా వాన కురిసింది. దీంతో వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నారు. లోతట్టు- ప్రాంతాలు జలమయ మయ్యాయి. పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తారు వానలు పడుతాయని తెలిపింది. 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతుందని పేర్కొంది. శుక్రవారం ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఇక శనివారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు- తెలిపింది. నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేశారు. వర్షాలపై నిరంతరం మానిటర్ చేయాలని సూచించారు. మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశముందని, నిరంతరం జాగ్రత్తగా ఉండాలని అధికారులను రేవంత్ ఆదేశించారు. అన్ని జిల్లాల కలెక్టర్లు హై అలెర్ట్‌గా ఉండి పరిస్థితిని సమీక్షించాలని కోరారు. అవసరమైతే లోతట్టు- ప్రాంతాల ప్రజలను ముందుగానే ఖాళీ చేయించి, పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. అన్ని కాజ్ వేలను పరిశీలించాలని, రోడ్లపై వరద నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తుగానే ట్రాఫిక్‌ను క్లియర్ చేయాలన్నారు. విద్యుత్ శాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అంతరాయం లేకుండా కరెంట్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. వేలాడే వైర్లను తొలగించటంతో పాటు-, ఎలాంటి ప్రాణాపాయం జరగకుండా చూడాలన్నారు. దసరా సెలవులు ఉన్నప్పటికీ విద్యా సంస్థలు కూడా వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ, హైడ్రాతోపాటు-, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇదిలావుంటే హైదరాబాద్ నగరంలో మళ్లీ వర్షం మొదలైంది. గురువారం సాయంత్రం నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. అమీర్ పేట్, పంజాగుట్ట, ఖైరతాబాద్, బేగంపేట, ప్యాటీ–÷–న, పారడైజ్, సికింద్రాబాద్, కోఠి, అబిడ్స్, చాదర్ ఘట్, మలక్ పేట్ తదితర ప్రాంతాల్లో వాన పడింది. గత వారం రోజులుగా ఆకాశమంతా మబ్బులుగా ఉంటూ అక్కడక్కడ వర్షం కురుస్తోంది. ఇక రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మరో రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ క్రమంలో సిఎం రేవంత్ రెడ్డి వర్షాలపై స్పందించారు. రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని జిల్లా కలెక్టర్లకు సిఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

# బీఆర్ఎస్‌కు నూకలు చెల్లాయి

మొదటిపేజీ తరువాయి..

ఎవరూ ముందుంటే వారికే సీటు ఇస్తామని క్లారిటీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో గెలిచే వారికి సీటు ఇస్తామని స్పష్టం చేశారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతగానో అభివృద్ధి చేశామని చెప్పుకొచ్చారు. గురువారం ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్ చేశారు మహేష్ కుమార్ గౌడ్. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో చాలామంది రేసులో ఉన్నారని చెప్పుకొచ్చారు. సీఎన్ రెడ్డి, బాబా ఫసియుద్దీన్, నవీన్ యాదవ్ , బొంతు రామ్మోహన్‌లతో సహ పలువురు జూబ్లీహిల్స్ టికెట్ అడుగుతున్నారని గుర్తుచేశారు. స్థానికులకు జూబ్లీహిల్స్ టికెట్ ఇవ్వాలనే డిమాండ్ ఉందని తెలిపారు. మంత్రుల కమిటీ, సర్వే ఫలితాల ఆధారంగా నిర్ణయాలు ఉంటాయని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ కూడా కాంగ్రెస్ ఖాతాలోకే వస్తోందని చెప్పుకొచ్చారు. గతంలో కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిందని గుర్తుచేశారు. గాంధీ భవన్‌లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమం చాలా బాగా జరుగుతోందని చెప్పుకొచ్చారు. గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అధ్యక్షతన తెలంగాణ డీసీసీల అంశంపై సమావేశం




నిర్వహిస్తామని వెల్లడించారు. రాహుల్ గాంధీ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ఏఐసీసీ కొత్తగా ఎంపిక చేసిన 22 మంది అబ్జర్వర్లు హాజరవుతారని తెలిపారు. అక్టోబర్ 4వ తేదీన 22 మంది అబ్జర్వర్లు తెలంగాణలో పర్యటిస్తారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. హైడ్రాతో సామాన్యుడికి ఇబ్బంది లేదు. కబ్జా చేసిన వారికే హైడ్రాతో ఇబ్బందులు. ప్రభుత్వ భూమి పోకుండా ఉండేలా హైడ్రా పని చేస్తుంది. సీఎం రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి ఇల్లు హైడ్రా కూలగొట్టడానికి వెళ్లింది, కానీ కోర్టు ఆర్డర్ స్థానికులు తీసుకొచ్చారు ఆగిపోయింది. తన, మన భేదం లేకుండా హైడ్రా పని చేస్తోంది. పీసీసీ పాదయాత్ర సీఎం రేవంత్ రెడ్డికి, ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌కి తెలియకుండా చేశారని కొందరు గతంలో ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నాలుగు ముక్కలు అయింది. బీఆర్ఎస్ మళ్లీ పునర్జీవం పోసుకోదు. ఏం చూసి బీఆర్ఎస్‌ను ప్రజలు ఆదరిస్తారు. కేసీఆర్ ఫామ్ హౌస్‌కే పరిమితం అయ్యారు. బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి బీజేపీ నాయకులకు ఉంటే ఒక్కరోజులో బీసీ బిల్లుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపొచ్చు ' అని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి అన్నిటిపైన సీబీఐ విచారణ జరిపితే బాగుంటుంది. కవితది ఆస్తుల పంచాయితీ. కాంగ్రెస్‌తో కవితకు ఏలాంటి సంబంధం లేదు. కవితకు ప్రజల్లో ఏం ఇమేజ్ ఉంది ?. దోపిడీ చేసిన వారిని ప్రజలు ఎందుకు ఆదరిస్తారు. ఫోన్ ట్యాపింగ్ పెద్ద కేసు, అందరి వాయిస్‌లు రికార్డు చేశారు. నాది, రేవంత్‌రెడ్డిది రెండున్నరేళ్ల నుంచి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేసింది. నేను వాడిన జియో సిమ్ కార్డు నెంబర్ జియోసంస్థకు గత కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చింది. జియో సంస్థకు రాసిన లేఖ కూడా దొరికింది. ఫోన్ ట్యాపింగ్ చేసి కేసీఆర్, కేటీఆర్ వ్యూహ రచన చేసి గత ఎన్నికల్లో గెలిచారు. ఫార్ములా ఈ కారు రేసు కేసులో కేటీఆర్ అరెస్ట్ తప్పదు.. క్లియర్ ఆధారాలు ఉన్నాయి' అని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# దేశ రక్షణ రంగాన్ని బలోపేతం చేస్తాం

మొదటిపేజీ తరువాయి..

తయారీ త్వరలో ప్రారంభం కానుంది' అని పీఎం మోదీ చెప్పారు. ఉత్తర్ ప్రదేశ్‌లో డిఫెన్స్ కారిడార్ అభివృద్ధి చేస్తున్నామని.. ఇక్కడ బ్రహ్మోస్ మిస్సైళ్లు, ఇతర ఆయుధ వ్యవస్థల తయారీ ఇప్పటికే జరుగుతోందని మోదీ చెప్పారు. ఇందులో భాగంగానే, 'అల్టిమేట్ సోర్సింగ్ బిగిన్స్ హియర్' అనే థీమ్‌తో సెప్టెంబర్ 25 నుంచి 29 వరకు ఈ ప్రదర్శన జరుగుతుందని తెలిపారు. ఇది ఆవిష్కరణ, సమైక్యత, అంతర్జాతీయకరణపై దృష్టిపెడుతూ.. విదేశీ కొనుగోలుదారులు, దేశీయ కొనుగోలుదారులను ఆకర్షిస్తుందని పేర్కొన్నారు.

రాష్ట్రంలోని వైవిధ్యమైన, ఆధునిక పరిశ్రమలు, కొత్త ఆర్థికవ్యవస్థలను సృష్టించబోతున్నాయని మోదీ అన్నారు. ఈ అభివృద్ధి భారత రక్షణ రంగంలో స్వదేశీ తత్వాన్ని బలపరుస్తూ, ఉత్తర్ ప్రదేశ్‌ను డిఫెన్స్ హబ్‌గా మార్చనుందని ప్రధాని చెప్పారు. దేశ ఆర్థిక, రక్షణ లక్ష్యాలకు ఇది మరో మైలురాయిగా మోదీ అభివర్ణించారు.



# అల్వాల్ నుంచి యాదగిరిగుట్ట

## పరిచయం లేని యువకులు

## ప్రేమ పేరుతో నయవంచన

## ముగ్గు బాలికలపై అత్యాచారం

## చివరకు ఫోక్సో కింద జైలుకు

హైదరాబాద్,సెప్టెంబర్25(ప్రజాజ్యోతి): అసలు పరిచయమే లేని ముగ్గురు బాలికలను ప్రేమిస్తున్నామని మాయమాటలు చెప్పి.. వారిపై అత్యాచారానికి పాల్పడ్డారు ముగ్గురు యువకులు. బాలికలను హైదరాబాద్ నగరం నుంచి యాదగిరి గుట్టకు తీసుకెళ్లి అక్కడ ఓ లాడ్జ్‌లో అత్యాచారం చేశారు. హైదరాబాద్ అల్వాల్ చెందిన ముగ్గురు బాలికలను విహార యాత్ర పేరుతో యాదగిరిగుట్టకు తీసుకెళ్లి వాళ్లపై ముగ్గురు యువకులు అత్యాచారం చేశారు. ముగ్గురిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... 20న పాఠశాలలో బతుకమ్మ వేడుకలు ఉన్నాయని తల్లిదండ్రులకు తొమ్మిదో తరగతి చదువుతున్న ముగ్గురు బాలికలు చెప్పి బయటకు వెళ్లారు. తార్నాకకు చెందిన గండికోట మధు(19) జిహెచ్ఎంసిలో ఒప్పంద కార్మికుడుగా పని చేస్తున్నాడు. ముగ్గురు బాలికలతో మధుకు పరిచయం ఉండడంతో మాయమాటలు చెప్పి హోటల్‌కు తీసుకెళ్లి తన స్నేహితుడు అరవింద్(22), ఈసం నీరజ్(21)లను పరిచయం చేసిన అందరూ కలిసి భోజనం చేశారు. విహారయాత్రకు యాదగిరిగుట్టకు వెళ్దామని వారిని తీసుకెళ్లారు. అక్కడి వెళ్లిన తరువాత మూడు వేర్వేరు రూమ్‌లు బుక్ చేసి వారిపై అత్యాచారం చేశారు. అనంతరం తార్నాకలో వారిని వదిలిపెట్టి వెళ్లిపోయారు. తమపై అత్యాచారం జరిగిన విషయం బాలికలు తల్లిదండ్రులకు చెప్పడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో వారు ఫిర్యాదు చేశారు. పోలీసులు పోక్సో యాక్టు కింద కేసు నమోదు చేసి ముగ్గురితో పాటు రూమ్ అద్దెకు ఇచ్చిన సోమేశ్‌ను కూడా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇక మరికొన్ని వివరాల ప్రకారం... అల్వాల్ ప్రాంతానికి చెందిన ముగ్గురు బాలికలు బతుకమ్మ ఆడటానికని తమ నివాసాల్లోంచి బయల్దేరారు. 9వ తరగతి చదువుతున్న ఈ ముగ్గురు బాలికలు కూడా ఉస్మానియా యూనివర్సిటీ పరిసర ప్రాంతాల్లోకి వచ్చారు. అక్కడున్న ఓ యువకుడు వారిపై కన్నేశాడు. వారి దగ్గరికి వెళ్లి మాట కలిపాడు. తియ్యని మాటలు మాట్లాడుతూ.. ప్రేమిస్తున్నట్లు- చెప్పాడు. ఆ లోపు మరో ఇద్దరు స్నేహితులను పిలిపించాడు. మాటల్లో పెట్టి ముగ్గురి బాలికలను యాదగిరి గుట్టకు తీసుకెళ్లారు. అక్కడ ఓ లాడ్జిలోకి తీసుకెళ్లి మైనర్లపై యువకులు అత్యాచారానికి పాల్పడ్డారు. తిరిగి వారిని హైదరాబాద్ నగరంలో వదిలిపెట్టారు. ఇంటికి చేరుకున్న బాలికలను ఎక్కడికెళ్లారని వారి తల్లిదండ్రులు నిలదీయడంతో జరిగిన ఘోరాన్ని చెప్పారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు బాలికలకు కౌన్సిలింగ్ చేసి, అత్యాచారం జరిగినట్టు- పోలీసులు నిర్ధారించారు. అఘాయిత్యానికి పాల్పడిన నిందితులను అదుపులోకి తీసుకుని, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. నిందితులను జీహెచ్ఎంసీ కాంట్రాక్ట్ ఉద్యోగి మధు(19), షాపింగ్ మాల్లో పనిచేసే వంశీ(22), పెట్రోల్ బంకులో పనిచేసే నీరజ్(21) గా పోలీసులు గుర్తించారు.

## లాభాల వాటా సాధనలో ఐఎన్టీయూసీ యూనియన్ కృషి

- ఎఐటియుసి, టిబిజికెఎస్, బిఎంఎస్ యూనియన్లు తప్పుడు ప్రచారాలు మానుకోవాలి
- ఐఎన్టీయూసీ కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్రావు



**మంచిర్యాల, 25, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** కార్మికుల సంక్షేమం కోసం ఐఎన్టీయూసీ చేస్తున్న కృషి ఫలితంగా ఈసారి దసరా పండుగకు ముందు లాభాల వాటా పొందేందుకు కార్మికులకు అవకాశం కలిగిందని ఇకనైనా ఎఐటియుసి, టిబిజికేఎస్, బిఎంఎస్ యూనియన్లు తప్పుడు ప్రచారాలు మానుకోవాలని, లేనిపక్షంలో కార్మికులే తగిన బుద్ధి చెబుతారన్నారని ఐఎన్టీయూసీ కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్రావు అన్నారు. లాభాల వాటా ఇచ్చిన సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియాలో ఐఎన్టీయూసీ కార్మికులతో కలసి టపాసులు పేల్చి సంతోశాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్రావు మాట్లాడుతూ, గత నెల రోజులుగా ఐఎన్టీయూసీ చొరవతో ప్రభుత్వ మంత్రులతో జరిగిన చర్చల ఫలితంగా ప్రభుత్వం ,యాజమాన్యం లాభాల్లో వాటా ప్రకటించిందన్నారు. ఐఎన్టీయూసీకి వస్తున్న కార్మికుల ఆదరణను తట్టుకోలేక, ఎఐటి యుసి నేతలు ఇప్పుడు అసత్య ప్రచారాలు చేస్తూ కార్మికులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. సభలో మోకరిల్లి ఆశీస్సులు తీసుకున్న వారే బయటకు వచ్చి నిందారోపణలు చేయడం ద్వేషపూరిత ప్రచారానికి నిదర్శనమని అన్నారు .కొద్దికాలంలో సింగరేణిలో పలు గనులు మూతపడనున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, సంస్థ అభివృద్ధికి ముందస్తుగా నిధులు కేటాయించడం ప్రతి ఒక్కరికీ తెలిసిన స్పష్టమైన అంశమే అని, అయితే, దీనిని వక్రీకరించి, కార్మికుల మద్దతు లేక ఇబ్బంది పడుతున్న యూనియన్లు ఇప్పుడు విమర్శలు చేయడం విడ్డూరం, బాధాకరం అన్నారు. గత టిఆర్ఎస్ హయాంలో గుర్తింపు పొందిన తెలంగాణా బొగ్గు గని కార్మిక సంఘం సమయంలో కూడా సింగరేణి సంస్థ అభివృద్ధికి లాభాల నుంచి నిధులు మళ్లించిన విషయంపై, ఇదే యూని యన్లు ఎటువంటి అభ్యంతరం చెప్పకపోవడం, ఇప్పుడేమో తుపాకీరాముడి నాటకాలాడుతున్నారాన్నారు. సింగరేణి కార్మికులకు ఒక్క రూపాయి లాభం చేకూర్చని బీజేపీ కేంద్ర ప్రభుత్వం పై, అనుబంధ బిఎంఎస్ యూనియన్ పై మండి పడ్డారు. కేంద్ర ప్రభుత్వ అనుకూలత ఉన్నా, కేంద్ర వాటా 49 శాతం ఉన్నా, అక్కడి నుంచి మరింత వాటా ఇప్పించే కృషి ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. లాభాల వాటా సాధనలో ఏ కృషి చేయని మీరు, విమర్శలు చేయడంమాని మీ బీజేపీ ప్రభుత్వం కార్మికులకు చేసింది ఏమిటో చెప్పాలాన్నారు. ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ బి.జనక్ ప్రసాద్ నేతృత్వంలో, కార్మిక హక్కుల కోసం ఐఎన్టీయూసీ నిరంతరం పోరాడుతోందని తెలిపారు. కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నాయకులు సిహెచ్ భీమ్ రావు, గరిగ స్వామి, కలవేని శ్యామ్, తిరుపతి రాజు, పేరం రమేష్, ఏనుగు రవీందర్ రెడ్డి, జీవన్ జోయల్, చాట్ల అశోక్, మనోజ్, గోపాల్ రెడ్డి, జీవన్ రావు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు ముందుగా విజయదశమి శుభాకాంక్షలు

- ఆయుర్వేద వైద్యులు రాజయ్య



**జైపూర్, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి) :** భక్తిశ్రద్ధలతో దసరా పండగను ఘనంగా జరుపుకోవాలని మహిళలు ఆడపడుచులు బతుకమ్మ ఆటపాటలతో అంగరంగ వైభవంగా జరుపుకోవాలని ఆయుర్వేద వైద్యులు రాజయ్య పేర్కొన్నారు,జైపూర్ మండలంలోని టేకుమట్ల గ్రామంలో ఉన్న సంతాన రాజరాజేశ్వర ఆయుర్వేద నిలయానికి వచ్చే భక్తులకు మండల ప్రజలకు ముందుగా విజయదశమి శుభాకాంక్షలు అని తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన భారత దేశంలో అత్యంత ముఖ్యమైన పండగలలో ఒక్కటైన విజయదశమిని దసరా అని పిలుస్తారని అన్నారు, ఇది పవిత్రమైన రోజు అని చెడుపై మంచి సాధించిన విజయానికి సాంకేతికం అన్నారు, రాక్షసుడు అయిన రాజు రావణాసురుడిపై శ్రీరాముడు సాధించిన విజయానికి ప్రతీక అన్నారు, మనదేశంలో అంగరంగ వైభవంగా ఈ పండుగను భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా జరుపుకుంటారన్నారు.ప్రతి కుటుంబాలలో సుఖసంతోషాలతో అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుణ్ణి కోరుకుంటున్నాను అని తెలిపారు.

## చెట్టుకు ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య



**జైపూర్, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి) :** చెట్టుకు ఉరివేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. జైపూర్ మండల పరిధిలోని ఇందారం గ్రామ సమీపంలో ఉన్న ఫారెస్ట్‌లో బోయిని శంకర్ (35) మద్ది చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు, మృతుడు మంచిర్యాలలో నివాసముంటు చేపలు పట్టుకొని జీవించేవాడు గత ఐదు సంవత్సరాల నుండి కడుపునొప్పితో ఒళ్లంతా తిమ్మిర్లతో బాధపడుతూ కరీంనగర్‌లో ఉన్న హాస్పటల్‌కి వెళ్లిన తగ్గకపోవడంతో మనస్థాపం చెంది ఇంటి నుండి వెళ్లిపోయి తన చావుకు ఎవరు కారణం కాదని సూసైడ్ లెటర్ రాసి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్సై శ్రీధర్ తెలిపారు. మృతుడి అమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**జైపూర్, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి) :** గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎల్లంపల్లి ప్రాజెక్ట్ గేట్లు ఎత్తివేయడం వల్ల నీటి ప్రవాహం దిగువకు చేరుతాయని ప్రాంత ప్రజలందరూ గమనించి అప్రమత్తం కావాలని తహసిల్దార్ వనజ రెడ్డి,(ఆర్ డబ్ల్యు ఎస్) (డి ఈ) విద్యాసాగర్ అన్నారు,జైపూర్ మండలంలోని వేలాల గ్రామాన్ని గురువారం వారు పుష్కరఘట్ వద్ద వరద పరిస్థితి ని పరిశీలించి పలు సూచనలు తెలియజేశారు,గోదావరి ప్రాంత సమీపానికి ఎవరు రాకూడదని చాపలు పట్టేవారు లేదా మేకలు మేపడం పశువుల కోసం వచ్చి ప్రమాదంలో చిక్క కూడదని హెచ్చరించారు.

## కేశవపట్నంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం







- 82 ద్విచక్ర వాహనాలు, 18 ఆ టోలు, 1 మాక్స్ స్వాధీనం
- చదువుపై ఉన్న ప్రాధాన్యతను తెలియజేసిన జిల్లా ఎస్పీ
- ఎలాంటి ఆ సాంఘిక కార్యక లాపాల నిర్వహణ చట్టరీత్యా నేరం
- విద్యార్థులను చదువు కునేలా ప్రోత్సహించాలని
- తల్లిదండ్రులకు సూచన
- వాహనదారులు ట్రాఫిక్ నియ మ నిబంధనలు పాటించాలి
- ప్రజల సంరక్షణ, భద్రత కై క మ్యూనిటీ కాంటాక్ట్ ల నిర్వా హణ
- సిసి కెమెరాల ప్రాధాన్యత పై వివరణ
- 120 మంది సిబ్బంది తో ఉద యం 5 గంటల నుండి తనిఖీలు
- పాల్గొన్న 20 మంది మహిళ పోలీసు అధికారులు, సిబ్బంది
- నార్కోటిక్ డాగ్ రోమతో గం జాయి పై తనిఖీ
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 25, (ప్రజాజ్యోతి) :** ప్రజల రక్షణ, సంరక్షణ సక్రమంగా నిర్వహించడానికి కమ్యూనిటీ కాంటాక్ట్ (కార్డెన్ అండ్ సెర్చ్)లను నిర్వహించడం జరుగుతుందని ఆది లాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. ఉ దయం ఐదు గంటల నుండి 120 మంది సిబ్బందితో ఉట్నూర్ అడిషనల్ ఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో సరైన ధ్రువపత్రాలు లేనటువంటి 82 ద్విచక్ర వాహనాలు, 18 ఆటోలు, ఒక మ్యాక్స్ వాహనం తాత్కాలికంగా స్వాధీనం చేసుకున్నారు.

నా ర్కోటిక్ డాగ్ రోమా సహాయంతో గంజాయి కోసం తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుం డా.ఇచ్చోడ మండలంలోని కేశ వపట్నం గ్రామానికి చేరుకోని ప్ర జలతో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎ స్, మొదటగా గ్రామాన్ని అధి కారులతో కలిసి తిరిగి విద్యా ర్థులకు చదువుపై ఉన్న ప్రాధా న్యతను తెలియజేశారు. ఏర్పా టు చేసిన సమావేశంలో పాల్గొ ని తల్లిదండ్రులు యువతకు చదువుకునేలా ప్రోత్సహించా లని, చదువు వలన భవిష్య త్తు, మంచి పేరు లభిస్తాయని సూచించారు. గ్రామంలో ఎ లాంటి అసాంఘిక కార్యకలా పాలు నిర్వహించకుండా ఉం డాలని సూచించారు. ఒకే గ్రా మం నుండి గత ఐదు సంవత్స రాలలో 90 కేసులు నమోదు అయ్యాయని, ఇక నుండి స న్మార్గంలో వెళ్లాలని సూచించా రు. గ్రామంలో నమోదైన రౌడీ షీట్లు, సస్పెక్ట్ షీట్లను పరిశీలిం చడం జరుగుతుం దని, ఎలాం టి అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనని వారిపై ఒక సంవ త్సరం పాటు పరిశీలించి రౌడీ షీట్లను, సస్పెక్ట్ షీట్లను ఎత్తివే యడం జరుగుతుందని తెలి పారు. అక్రమంగా కలప రవా ణాను, చెట్లను నరికి వేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. వాహనాలలో ప్రయాణించేట పుడు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, ట్రాఫిక్‌ని యమాలు పాటించాలని సూచించారు.

రానున్న ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వ హించుకునేలా ప్రతి ఒక్కరు సహకరించాలని, ఎలాంటి అ వాంఛనీయ సంఘటనలు జర గకుండా చూసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యతను తెలియ జేస్తూ వాటి ఏర్పాటకు కృషి చేయా లని తెలిపారు. మహిళల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ ఉండాలని ఎలాంటి గృహ హింస చర్యలకు పాల్పడకుండా ఉండాలని సూచించారు. రాత్రి సమయాలలో అనవ స రంగా తిరగరాదని, ఈవిటీజింగ్, మహిళలను వేధించడం లాంటివి నిర్వహించకూడదని, గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో స్పెష ల్ బ్రాంచ్ డిఎస్పి పోతారం శ్రీని వాస్, ఇచ్చోడ సిఐ బండారి రా జు, ఉట్నూర్ సీఐ ఎం.ప్రసాద్, ఎస్సైలు వి.విష్ణువర్ధన్, వి.సాయన్న, ఎల్ శ్రీకాంత్, ఇమ్రాన్, డి.రాధిక, పూజ, స్పెషల్ బ్రాం చ్ ఎస్సై అన్వర్ ఉల్ హక్, సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

## అధికారుల నిర్లక్ష్యం వలన జరగని న్యాయం

న్యాయంచేయాలని బాధిత కుటుంబం కన్నీళ్లు...







**వాంకిడి,సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి) :** వాంకిడి మండలంలోని ఆర్లి గ్రామనికి చెందిన పద్మ ఈ సందర్భంగా మీడియా తో మాట్లాడారు.. తను నివాసం ఉంటున్న ఇల్లుకి అన్ని తగిన పత్రాలు ఉన్నాయని తెలి పింది. ఇల్లుని, ఈనెల ఏడున గ్రామానికి చెందిన వ్యక్తులు కక్షసాధిం పుగా భూ తగాదాలతో రౌడీ దుండగులు ధ్వంసం చేశారని వాపో యారు. అలాగే పెట్టెలో ఉన్న మూడు తులాల బంగారం, ఐదు లక్షల నగదును దోచుకెళ్లారని ఆవేదన వ్యక్తం చేసింది. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసిన ఇంతవరకు న్యాయం లేదని ఆరోపించారు. తలదాచు కుంటున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. వాంకిడి పోలీసులకు ఫిర్యాదు ఈవిధంగా చేశానన్నారు. నాకు వరుసకు మరిది అయిన వాడై సురేందర్ అనునతనికి మాకు గత ఐదు సంవత్సరాల క్రితం నుంచి భూతగాదాలు ఉన్నాయన్నారు. గ్రామ పెద్ద మనుషులు చెప్పినట్లుగా ఆరు నెలల క్రితంసర్వే నెంబర్ 104లో గల భూమిలో కర్రలతో ఇంటిని నిర్మించుకుని జీవిస్తున్నామన్నారు. ఇట్టి భూమి అదే పోచయ్య పేరు మీద ఉందని ఇట్టి భూమికి సంబంధించి మాకు భూమి ఇచ్చినట్లుగా ఎటువంటి ఆధారాలు పేపర్లు లేవని అన్ని హక్కు పత్రాలతో ఇంటిని కట్టుకుని బతికమన్నారు. ఈ భూమికి సంబంధించిన మాకు మరియు వాడై సురేందర్ మధ్య కోర్టులో కేసు నడుస్తుందన్నారు.ఈనెల తేదీ ఏడున నేను మరియు నా కుటుంబం సభ్యులు చేను పనుల నిమిత్తం మార్కగూడా శివారుకు వెళ్లి చేను పనుల్లో నిమగ్నమై ఉండగా నా కొడుకు ఆకాష్ కి ఫోన్ చేసి వాడై సురేందర్ అతని భార్య మరికొందరు గొడ్డళ్లు, కర్రలతో వచ్చి అక్రమంగా ఇంట్లోకి ప్రవేశించి ఇల్లుని కూలగొట్టారని,ఇంట్లో ఉన్న అత్యవసర నిత్యావసర వస్తువులను చిందరవందరగా చేశారు.ఇంటి చుట్టుపక్కల వారు కూడా చెప్పగా ఇంటిని వచ్చి చూసే సరికి ఇల్లు ధ్వంసం అయి ఉంది.ఇట్టి విషయం పై స్థానిక పీఎస్ లో ఫిర్యాదు చేశామన్నారు.న్యాయం లేదని ఆరోపించారు. కలెక్టర్ కు కూడా ఫిర్యాదు చేశామన్నారు.ఈవిధంగా నేను నా కుటుంబ సభ్యులు ఈనెల ఏడు తేదీన చెనులో పనికి వెళ్ళాం అని మా ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి సురేందర్ మరికొందరు,రౌడీలతో కలసి మా ఇంటిపై దాడి చేశారు. ఇంట్లో ఉన్న అన్ని చెల్లాచెదురుగా ధ్వంసం చేశారు. పెట్టెలో ఉన్న మూడు తులాల బంగారం, ఐదు లక్షల నగదు రూపాయలు తీసుకుని దుండగులు దోచుకెళ్లారు. సామగ్రిని పూజ గది లోని దేవత మూర్తులను సైతం వదలకుండా ధ్వంసం చేశారు. గ్యాసు సిలిండర్ ను ఎత్తు కెళ్లారు. ఈ దౌర్జన్యం చూసిన గ్రామస్తులు నా కుమారుడికి తెల్పగా పరుగున ఇంటికి వచ్చి చూస్తే మా ఇల్లు మొత్తం సర్వనాశనం కుప్పకూలి ధ్వంసం అయి ఉండి ఏడుచు కుంటూ గ్రామ పెద్దలు మరియు గ్రామ తాజమాజి సర్పంచ్‌తో కలసి వాంకిడి పోలీస్టేషన్ లో ఫిర్యాదు చేశగా నామమాత్రంగా కేసు పెట్టి చూసి చూడనట్లుగా పోలీసులు ఉన్నారని ఆరోపిస్తూ కలెక్టరేట్ లో ఫిర్యాదు చేశామని తెలిపారు. మాకు ఇప్పుడు ఉండటానికి ఇల్లు లేదు సరుకులు ధ్వంసం చేయడంతో తినడానికి కనీసం తిండి లేదు ఉండేందుకు ఇల్లు లెక గ్రామంలోని ఆంజనేయ స్వామి మందిరంలో తలదాచుకుంటున్నామని ఆవేదన ఫిర్యాదులో పేర్కొన్నామన్నారు. మళ్లి వారు, రౌడీ లు ఎప్పుడు దాడి చేస్తారో అంటూ బిక్కుబిక్కుమంటూ బతుకు తున్నామని తెలిపారు.సమగ్ర విచారణ జరిపించాలని కలెక్టర్ కు ఫిర్యాదు చేశామన్నారు.న్యాయం చేయాలని కోరారు.ఆ మనిషిని.. నన్ను ఎవ్వరూ ఏమీ చేయలేరు.. మీరు ఎన్ని సంవత్సరాల నుంచి ఇక్కడున్నా సరే.. ఇక్కడి నుంచి వెళ్లాల్సిందే' అంటూ ఆయన బెదిరిస్తున్నారని వాపోయారు.కక్ష దారులు బెదిరించి నట్టు బాధితులు తెలిపారు. బాధితురాలు వాడై పద్మ కథనం ప్రకారం.. గత ఐదు ఏండ్లుగా భూ తగాదాలు ఉన్నట్లు తెలిపింది. ఇదే అదునుగా చూసుకుని వారు ఎవరు లేని సమయంలో వారు నివాస ఇల్లుని, డబ్బులను ఎత్తుకెళ్లారని అన్నారు.ఐదు ఏండ్లుగా ఇదే తగాదా అన్నారు.ఇప్పుడు రోడ్డున ఉన్న బంగారం, డబ్బులు ఇల్లుని అన్ని ధ్వంసం చేశారని కన్నీళ్లే వారికి మిగిలాయని హృదయాలను కలచివేస్తున్న దృశ్యాలను అక్కడి పరిస్థితులు బట్టి బరువెక్కుతున్నాయి. కొంతమంది రౌడీలు,కక్షసాధింపు దారులు ఇష్టమొచ్చినట్టు రోడ్డుపై పడేసారని ఆధారం లేదని న్యాయం చేయాలని కోరుతున్నారు. ఇంటిని ధ్వంసం చేసిన వారిని శిక్షించాలని కోరారు.అధికారులు న్యాయం చేస్తామని హా మీ ఇచ్చిన ఇంతవరకు ఇంకా లేదన్నారు.ఇప్పుడు ఏం చేయాలో అర్థం కావడం లేదన్నారు. కక్ష దారుల అనుచరులు వీరంగం సృష్టించడంతో ఇల్లు లేదు సరుకులు లేవు వారికి ఇప్పుడు ఉండేందుకు దేవుడే దిక్కు అయ్యారు. ఆ మందిరమే వారికి ఇల్లు అయింది. ఇది చూసిన అక్కడి పటేల్ కొందరు గ్రామస్తులు సైతం న్యాయం చేయండి అంటూ మీడియా వ్యక్తులపై పడి కన్నీళ్లు పెట్టుకున్నారు. ఏదైనా గొడవ ఉంటే న్యాయ పరంగా వెళ్లాలని ఇలా ఉంటున్న ఇల్లుని,డబ్బులు ఎత్తుకెళ్లడం ఏమి లేకుండా చేయడం ధ్వంసం చేయడమేమిటని చర్చించుకుంటున్నారు. మళ్లీ నేడు వెలుగులోకి సంఘటన వెలుగులోకి వచ్చింది. ఏం చేయాలో తెలియక బాధితులు కన్నీరు పెట్టుకుంటున్నారు. బాధిత ఇల్లుని, తినే సామగ్రిని పాడు చేయడం డబ్బులు, బంగారం దోచు కెళ్లడం కూలగొట్టి కబ్జాకు యత్నిస్తుం డటంపై విమర్శలొస్తున్నాయి.తినడానికి సరుకులు కొనేందుకు డబ్బులు లేకుండా తీసుకెళ్లారని ఎవరైనా ఆర్థిక సహాయం చేయాలని బాధితులు నాయకులను వేడుకుంటున్నారు.

## పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ విలక్షణమైన ఆలోచనపరుడు దూరదృష్టి కలిగిన రాజనీతి విజ్ఞుడు

- పార్టీ కార్యాలయంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి



**మంచిర్యాల, 25, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ విలక్షణమైన ఆలోచనపరుడు దూరదృష్టి కలిగిన రాజనీతి విజ్ఞుడు అని బిజెపి నాయకులు కొనియాడారు. బిజెపి జాతీయ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు గురువారం మంచిర్యాల జిల్లా పార్టీ కార్యాలయంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు ప్రధాన కార్యదర్శి మేరడికొండకొండ శ్రీనివాస్, గర్మిల్ల జోన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దీన్ దయాల్ ఉపాధ్యాయగ గొప్ప దార్శనికుడు, మార్గదర్శకుడు, ఆదర్శ కర్మయోగి, విలక్షణమైన ఆలోచనపరుడు, దూరదృష్టి కలిగిన రాజనీతి విజ్ఞుడు అని కొందరు మరణించే వరకు జీవిస్తారని, కొందరు మరణించిన తర్వాత కూడా జీవిస్తారని రెండవ కోవకు చెందినవారు పండిట్ దీన్ దయాలకు ఉపాధ్యాయ అని అన్నారు .అతి సామాన్య కుటుంబంలో 1916 సెప్టెంబర్ 25న జన్మించి అసామాన్య వ్యక్తిగా ఎదిగారని, విశ్వ మానవాళిని దృష్టిలో పెట్టుకొని ఆయన చెప్పిన సిద్ధాంతం ఏకాత్మత మానవతావాదం, అట్టడుగున పడి ఉన్న మానవుడు ఐహిక సుఖంతో వర్ధిల్లు ఆధ్యాత్మికత దృష్టితో మానవ సేవ వ చేయడమే సరైన జీవిత విధానమని ఆయన చెప్పారని అన్నారు. దీన్ దయాల్ ఉపాధ్యాయ మార్గదర్శకాలు ప్రతి బిజెపి కార్యకర్తలకు, సమాజానికి స్ఫూర్తి దాయకం అని, ఆయన స్ఫూర్తితో ముందుకు వెళ్తామని నేరేడు కొండ శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో బూర్ల చిరంజీవి, ఆదేపు రాజబాబు, గుండా రాజబాబు, అర్రుకొండ శ్రీనివాస్, సింగరవేణి శివకుమార్, పొన్నవేని రవీందర్ యాదవ్, కుందారపు సాయి కృష్ణ, ఆడేపు రాహుల్‌లు పాల్గొన్నారు.

## ఖానాపూర్‌లో పండిత్ దీన్ దయాల్ జయంతి





**ఖానాపూర్ సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి) :** పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఖానాపూర్ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్ర పటానికి ఖానాపూర్ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు అనంతరం సేవా పక్వాడ కార్యక్రమంలొ భాగంగా 11వ వార్డు ఫరిదిలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేంధర్ పట్టణ అధ్యక్షులు కీర్తీ మనోజ్ కుమార్,సేవా పక్వాడ కార్యక్రమాల కన్వీనర్ పోల్సాని అనిల్ రావు, జిల్లా నాయకులు నల్లా రవీందర్ రెడ్డి,ఇనుముల స్వామి,పిట్టల భూమన్న,ప్రధాన కార్యదర్శులు..., దాసరి శ్రీనివాస్, కొండవేని రమేష్, పుప్పాల పవన్, దానిపెల్లి.., రాపెల్లి రవీంధర్,ఎనగందుల నారాయణ, బత్తుల నారాయణ, ఎనగందుల కుమార్, ఎడ్ల రాజేశ్వర్, వడ్లకొండ భూమన్న, కొండ సురేష్ పలువురు బూత్ అధ్యక్షులు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ నివాసితులకు పట్టాలివ్వాలంటూ ఎమ్మార్వో సుజాతకు వినతి



**ఖానాపూర్ సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలోని కొమరం భీమ్ చౌరస్తాలో గత ప్రభుత్వం 400పై చిలుకు మందికి డబుల్ బెడ్ రూమ్‌లు కేటా యించింది అయితే ఇప్పటి వరకు పట్టాలి ఇవ్వకపోవడంతో బాధితులంతా గురువారం ఎమ్మార్వో సుజాత రెడ్డిని కలిసి పట్టాలిప్పించాలని వినతి పత్రం సమర్పించారు. అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం లక్కీ డ్రాలో కేటాయించినప్ప టికి మూడేళ్లుగా అరకొర వసతులతో నివాసముంటున్న తమకు ఇంటి నెంబర్లు విద్యుత్తు మీటర్లు బిగించారు తప్ప పట్టాలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా పట్టాలు ఇవ్వాలంటూ బాధితులు డిమాండ్ చేస్తున్నారు ఈ కార్యక్రమంలో నందిరామయ్య బాణామతు గోవిందు నాయక్ బాల సంకుల ప్రభాకర్ మస్రత్ షేక్ సమీ షేక్ హైమద్ వర్మ పద్మ రజిత లక్ష్మి బీమక్క స్వాతి భారతి వాణి తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్‌లో సీటు సంపాదించిన అక్షిత




**ఖానాపూర్ సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ పట్టణవిద్యానగర్ కాలానికి చెందిన మైలారపు భూమేష్, లక్ష్మీ దంపతుల కుమార్తె మైలారపు అక్షిత గత మే నెలలో నిర్వహించిన జాతీయ స్థాయి నీట్ పోటీ పరీక్షలో ఉత్తమ ర్యాంక్ సాధించి, కరీంనగర్ ప్రతిమ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్‌లో సీటు సంపాదించింది చిన్నప్పటినుండి క్రమశిక్షణ, పట్టుదలతో 6వ తరగతి వరకు ఖానాపూర్‌లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో చదివి, 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు నిర్మల్ లోని వాసవి స్కూల్‌లో, ఇంటర్మీడియట్ శ్రీచైతన్య కళాశాలలో పూర్తిచేసింది. డాక్టర్‌గా వైద్య వృత్తిలోకి చేరబోతున్న మైలారపు అక్షిత ని తల్లితండ్రులు, బంధుమిత్రులు, అభినందించారు.

## నేడు జూనియర్ కళాశాలలో అధ్యాపకుల పోషకుల సమావేశం

ప్రిన్సిపాల్ ఆనందం వెల్లడి




**ఖానాపూర్ సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలో గల జూనియర్ కళాశాలలో శుక్రవారం ఉదయం 11 గంటలకు అధ్యాపకుల పోషకుల సమావేశం నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ ఆనందం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సమావేశంలో పోషకులుతప్పక పాల్గొని అధ్యాపకుల సూచనలు సలహాలతొ పాటు విద్యాభివృద్ధి తమ పిల్లల హాజరు శాతాన్ని చర్చించడం జరుగుతుందన్నారు.

## టిషాట్ నిపుణలో మస్కాపూర్ ఉపాధ్యాయుడు కుర్ర శేఖర్




**ఖానాపూర్ రూరల్ సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం మస్కాపూర్ హైస్కూల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు కుర్ర శేఖర్ అత్యంత విద్యా విధానంలో ఆదరణ పొందాడు ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విద్యా చానెల్ టిషాట్ నిపుణ హైదరాబాద్ స్టూడియో తొ గురువారం ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ కోసం దరఖాస్తు చేసే విధానంపై లైవ్ లో ప్రసారమైన కార్యక్రమం పాల్గొన్నారు మస్కాపూర్ ఉన్నత పాఠశాల సోషల్ స్కూల్ అసిస్టెంట్ కుర్ర శేఖర్ ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఈ జాతీయ ఉపకార వేతనానికి అరులని ఎంపికైన వాళ్ళకి 12 వ తరగతి దాకా ఏడాదికి 12వేల చొప్పున వస్తాయి. ఈ ప్రక్రియలో కీలకమైన దరఖాస్తు చేసే విధానం పై విద్యార్థులు,తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు టిషాట్ చానెల్ యాజమాన్యం అనుమానాల నివృత్తి కోసం లైవ్ ప్రోగ్రాం నిర్వహించింది. ఈ సందర్భంగా కుర్ర శేఖర్ ఈ జాతీయ ఉపకార వేతన లక్ష్యం, విద్యార్థులకు ఉపయుక్తమైన సమాచారం అందించారు. పలు అనుమానాలను నివృత్తి చేసారు. ఈ సందర్భంగా మస్కాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు, మస్కాపూర్ ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## "పోటీలో లేని పార్టీల తొలగింపు": జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్



**గద్వాల సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి ప్రతినిధి):** జోగులాంబ గద్వాల జిల్లాలోని నిష్క్రియ రాజకీయ పార్టీలను రిజిస్టర్ పార్టీల జాబితా నుండి తొలగించాలని ప్రతిపాదిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు.జై మహాభారత్ పార్టీ గత 6 సంవత్సరాలుగా లోక్‌సభ,రాష్ట్ర శాసనసభ మరియు ఉప ఎన్నికల్లో పోటీ చేయకపోవడంతో ప్రజా ప్రాతినిధ్య చట్టం సెక్షన్ 20ఎ ప్రకారం ఆ పార్టీ ఇక పనిచేయడం లేదని ఆయన పేర్కొన్నారు.ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 లోని సెక్షన్ 29ఎ ఆర్టికల్ 324 ప్రకారం ఎన్నికల కమిషన్ తన అధికారాలను వినియోగించి ఆ పార్టీని రిజిస్టర్ పార్టీల జాబితా నుండి తొలగించనున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు లేదా ప్రధాన కార్యదర్శి తమ అభ్యంతరాలను ఈనెల 29వ తేదీ లోపు తెలంగాణ ముఖ్య ఎన్నికల అధికారికి సమర్పించాలని సూచించారు.అక్టోబర్ 8వ తేదీన విచారణ జరగనుందని,ఆ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు లేదా ప్రధాన కార్యదర్శి తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.తగిన సమాధానం ఇవ్వని పక్షంలో పార్టీకి ఎటువంటి అభ్యంతరాలు లేవని భావించి,ఎన్నికల కమిషన్ ఆ పార్టీని రిజిస్టర్ పార్టీల జాబితా నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేస్తుందని కలెక్టర్ సంతోష్ స్పష్టం చేశారు.

# ముస్లీం మైనారిటీలకు అండగా ఉంటాం

- ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు నెరవేరుస్తాం
- పట్టణంలోని దర్గాలకు నిధులు కేటాయిస్తా
- ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి







**ంనాగర్ కర్నూల్ : 25 సెప్టెంబర్ (ప్రజా జ్యోతి)** నాగర్ కర్నూల్ నియోజకవర్గం లోని ముస్లింలకు అండగా ఉంటూ వారి అభివృద్ధికి సహకరిస్తానని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచకుల్లా రాజేష్ రెడ్డి అన్నారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జామా మస్జీద్ పై అంతస్తు స్లాబ్ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం మస్జిద్ ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో మస్జిద్ కమిటీతోపాటు ముస్లిం సంఘాల బాధ్యులు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ని శాలువాలు,పూలమాలలతో సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ముస్లింలకు అండగా ఉంటూ అవసరమున్నా,ఆపద వచ్చినా వెన్నుదన్నుగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగిందని,అందుకు అనుగుణంగానే ముస్లింల సంక్షేమం,అభివృద్ధికి పకడ్బందీ ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.ముస్లింలు పవిత్రంగా భావించే మస్జిద్, దర్గా, ఈద్గాల అభివృద్ధికి సహకారం ఎల్లప్పటికీ ఉంటుందన్నారు. నాగర్ కర్నూల్ పట్టణం లోని దర్గాల అభివృద్ధి కోసం నిధులు కేటాయిస్తానని, అదేవిధంగా జామామస్జిద్ సెల్లార్ పనులు పూర్తి చేయడమే కాకుండా మస్జిద్ నిర్మాణ పనులు పెండింగ్ లేకుండా పూర్తి చేయించే బాధ్యతను తానే తీసుకుంటానని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముస్లింల సంక్షేమం, అభివృద్ధికి అనేక పథకాలతో ముందుకు పోతుందని,రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు మాట్లాడుతూ ముస్లింల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందని ముస్లింల సహకారం కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డికి ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మస్జిద్ కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ ఖాదర్ ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించి జమా మస్జిద్ అభివృద్ధికి ఎమ్మెల్యే చేస్తున్న కృషి పట్ల ఆయన ప్రత్యేకంగాఅభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ముస్లిం సంఘాల పెద్దలు మొహమ్మద్ సాదిక్ పాషా, యాకూబ్ బావజీర్, షేక్ ఫరీద్ అహ్మద్, కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు హబీబ్-ఉర్-రహమాన్,మాజీ కౌన్సిలర్ మహమ్మద్ నిజామొద్దీన్, మాజీముషావరత్ కమిటీ అధ్యక్షుడు హబీబ్ ఖాన్ తదితరులు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపి, ముస్లింల సంక్షేమాన్ని కోరుకునే మీకు మీరు చేసే అభివృద్ధి పనులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ముస్లిం పెద్దలు అన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం సంఘాల పెద్దలు, వివిధ మస్జిద్ కమిటీల బాధ్యులు,యువజన సంఘాల బాధ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## లలితాదేవి అవతారంలో వాసవి మాత



**దేవరకద్ర సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు అయిన గురువారము వాసవి మాత లలితా దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. మండల కేంద్రంలో స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి అర్చకులు ప్రత్యేకంగా అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలతో అలంకరణ చేశారు. తదుపరి మహిళలు కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. బతుకమ్మ ఆటలు ఆడారు. భక్తుల సందడితో ఆలయం కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మహిళలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాత్యాయని దేవి అలంకారంలో వాసవి మాత



**మల్దకల్ సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి డివిజన్):** దసరా నవరాత్రి ఉత్సవాలు 4వ,రోజు వైభవంగా జరుగుతున్నాయి.మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో బుధవారం అమ్మవారిని శ్రీ కాత్యాయనిదేవిగా అలంకరించి ఆలయ అర్చకులు రమేష్ ఆచారి, రవి, చైతన్య, ప్రద్యుమ్నలు విశేష పూజలు, లక్ష్మీ, సరస్వతి, కాత్యాయని హోమాలు నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు.ఈ సందర్భంగా అమ్మవారికి నివేదన చేశారు.గురువారం పూజా దాతలు ఇల్లూరి అశోక్ అండ్ సన్స్, ఆళ్లగడ్డ వెంకటేష్,కొల్లూరు సత్యనారాయణ అండ్ సన్స్,మనసాని వెంకటేష్ అండ్ సన్స్ దంపతులు పూజలు నిర్వహించారు.సాయంత్రం దేవాలయంలో కుంకుమార్చన భక్తిశ్రద్ధలతో మహిళలు పాల్గొని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షులు నాగరాజు,పట్టణ అధ్యక్షులు బాదామి శ్రీనివాసులు,వ్యవస్థాపకులు మనసాని నాగరాజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడి ఉపాధ్యాయులు ముందస్తు అరెస్టు



**దేవరకద్ర సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి** అంగనవాడి ఉపాధ్యాయుల సమస్యల కోసం గురువారం ఉదయం హైదరాబాద్ కు వెళ్తుండగా పోలీసులు వారిని ముందస్తుగా అరెస్టు చేశారు. ప్రభుత్వము అంగన్వాడి ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం చేయడంలో పూర్తిగా విఫలమైందని అంగన్వాడి ఉపాధ్యాయులు ఆరోపించారు.ఫ్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించాలని, విద్యాబోధన బాధ్యత అంగన్వాడి ఉద్యోగులకు ఇవ్వాలని,ఎఫ్ ఆర్ ఎస్ ను రద్దు చేయాలని ఆన్లైన్ యాప్ ఉండాలి, 5%స్త్ర% నెట్వర్క్ తో కూడిన మొబైల్ ఫోన్లు ఇవ్వాలని 18000 వేతనాలు మంజూరు చేయాలని మంజూరు చేయాలని ఐసిడిఎస్ హామీ ప్రకారము 20 రోజుల సమ్మె వేతనాలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ జీవో 8ని సవరించాలని పెంచిన బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని మూడు నెలల పిఆర్సి మినీ టీచర్స్ కు 11 నెలల ఏరియాస్ రిటైర్మెంట్ అయిన వాళ్లకు 10 నెలల సిబిఈ బకాయిలు వెంటనే చెల్లించాలని ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అంగన్వాడి ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు తదుపరి అరెస్ట్ అంగన్వాడి ఉపాధ్యాయులను పోలీసులు సొంత పుచికత్తులపై విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### అన్నపూర్ణాదేవి
## అవతారంలో అమ్మవారు..



**దేవరకద్ర సెప్టెంబర్ 25 ప్రజాజ్యోతి** మండల కేంద్రంలో స్థానిక ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయంలో గురువారం వాసవి మాత అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలతో అలంకరణ చేశారు. తదుపరి మహిళలు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సంజీవ చారి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్లు పెంచడం చేతకాకపోతే రాజీనామా చేయి

- రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచాలి - మానవత్వం లేని ముఖ్యమంత్రి
- నవంబర్‌లో ఛలో హైదరాబాద్.. పెన్షన్ దారుల మహాగర్జన.. - ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ





**దేవరకద్ర సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి** వికలాంగులకు పింఛన్లు పెంచడం చేతకాకపోతే వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలని తెలంగాణ వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకుడు రాష్ట్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. గురువారము మండల కేంద్రంలో శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో వికలాంగుల హక్కుల పోరాట సమితి, చేయూత పెన్షన్ దారుల ఆధ్వర్యంలో నియోజకవర్గ సన్నాహక సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మందకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ రూ 6 వేలకు మరియు వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు, మరియు అన్ని రకాల చేయూత పెన్షన్లు రూ 4 వేలకు పెంచాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. వృద్దులకు,వితంతువులకు, ఒంటరి మహిళలకు 4000/-మరియు వికలాంగుల కు 6 వేలు పెన్షన్ ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవ్వకుండా మోసం చేశాడని అన్నారు.2023 ఎన్నికల సమయంలో వికలాంగుల పెన్షన్ 6 వేలు , మిగితా చేయూత పెన్షన్ దారుల పెన్షన్ రూ 4 వేలకు పెంచుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బహిరంగంగా హామీ ఇచ్చారు. ఈ నెల ఓటు వేయండి,వచ్చే నెల నుండే పెన్షన్ తీసుకోండని మాట్లాడిన రేవంత్ రెడ్డి ఓటు వేశాక ముఖ్యమంత్రి అయి పెన్షన్ దారులందర్నీ ఘోరంగా మోసం చేశాడని ఆయన విమర్శించారు. రేవంత్ రెడ్డి చేసిన మోసం గురించి ప్రతిపక్షాలు కూడా మాట్లాడకుండా చేయూత పెన్షన్ దారులకు అన్యాయం చేస్తున్నాయని ఆయన అన్నారు.50 లక్షల పెన్షన్ దారుల పక్షాన వికలాంగుల హక్కుల పోరాట సమితి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పోరాటం చేస్తుందని ఆయన అన్నారు.వెంటనే 4000 /-6000 /- పెంచి ఇవ్వాలని అదేవిధంగా కొత్త పెన్షన్ దారులకు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ ఆయన చేశారు.పెన్షన్లు పెంచకపోతే చలో హైదరాబాద్ నవంబర్ లో పరేడ్ గ్రౌండ్ లో లక్షలాది మందితో మహా గర్జన నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో వి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లపల్లి నరేందర్, వి హెచ్ పి ఎస్ జాతీయ ఉపాధ్యక్షులు బి.కె నరసింహం, ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి (జిల్లా ఇంచార్జి) బొర్ర బిక్షపతి మాదిగ,రాష్ట్ర కార్యదర్శి (జిల్లా కొ ఇంచార్జి) భైరపోగు శివకుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ దేవరకద్ర నాయకుడు బాలరాజు మాదిగ వి హెచ్ పి ఎస్ మండలం ఇంచార్జి మట్టం పారిజాత, వీహెచ్పీఎస్ మండలం అధ్యక్షులు వెంకటేష్,శ్రీలక్ష్మి,కొండ తిరుపతయ్య, ఎం ఆంజనేయులు, మాధవ్ రెడ్డి,వెంకటమ్మ, కృష్ణ రెడ్డి, వెంకట్రాములు, జైపాల్ రెడ్డి, నాగన్న,శ్రీరాములు, దగ్గుల బాలరాజు,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

### కాత్యాయని అవతారంలో
## భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు



**దేవరకద్ర సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు అయిన శివాలయంలో ఏర్పాటుచేసిన అమ్మవారు కాత్యాయని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి పట్టు వస్త్రాలతో అలంకరణ చేశారు. అనంతరము ఆలయ ప్రాంగణం వద్ద మహిళలు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. తదుపరి బతుకమ్మ ఆటలు ఆడారు. బతుకమ్మ ఆటలతో ఆ ప్రాంతమంతా దద్దరిల్లిపోయినది. వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు ఉత్సాహ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాటు చేశారు.

## గ్రంథాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే..



**దేవరకద్ర సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి** నియోజకవర్గ పరిధిలో చిన్నచింతకుంట మండల పరిధిలోని ధమగ్నాపురం గ్రామంలో గురువారము నూతన గ్రంథాలయము స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, తో కలిసి ప్రారంభించారు. యువకులకు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా గ్రంథాలయం ఏర్పాటు చేయడం జరిగిందని దానిని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. గ్రంథాలయం అనేది ఒక దేవాలయం లాంటిదని దానిని ప్రతి ఒక్కరు కూడా సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. తమ గ్రామానికి గ్రంథాలయం ఏర్పాటు కావడం ఎంతో సంతోషంగా ఉన్నదని అందుకు ప్రజలు కూడా వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కమిషనర్‌గా ఎంపికైన దేవరకద్ర యువకుడు



**దేవరకద్ర సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి** మున్సిపల్ కమిషనర్ గా దేవరకద్ర యువకుడు ఎంపికయ్యారు. దేవరకద్ర గ్రామానికి చెందిన సంజీవరెడ్డి కుమారుడు వెంకటేష్ గ్రూప్ ఫలితాల్లో 244 ర్యాంకు సాధించి మున్సిపల్ కమిషనర్ గా ఎంపికయ్యారు. తల్లిదండ్రుల కృషి వాళ్ళనే తాను గ్రూప్ వన్ ఫలితాలలో 244 ర్యాంకు సాధించి మున్సిపల్ కమిషనర్ గా ఎంపిక కావడం జరిగిందని వెంకటేష్ గురువారం విలేకరులకు తెలిపారు. వెంకటేష్ మున్సిపల్ కమిషనర్ గా ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు అతని స్నేహితులు కృతజ్ఞతలు తెలిపారు.

### కాత్యాయని అవతారంలో
## భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు

**కొల్లాపూర్ సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి.** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు కొల్లాపూర్ పట్టణ మహబూబ్ ఫంక్షన్ హాల్ పక్కన శమీ వృక్షం క్రింద దేవాలయ మండపంలో ఏర్పాటు చేసిన అమ్మవారు. నాలుగవ రోజు కాత్యాయని అవతారంలో భక్తులకు దర్శన మిచ్చారు.



అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు భక్తులు అమ్మవారికి తీసుకువచ్చిన పట్టు వస్త్రాలతో అలంకరణ చేశారు. అనంతరము ఆలయ ప్రాంగణం భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్న భోజనాలు కూడా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పెట్టారు. కార్యక్రమంలో. ఆలయ కమిటీ భక్తులు చిన్నారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పిపిసి సెంటర్‌లపై వివోఏలకు అవగాహన

డిపిఎం.దాస్



**రాయపర్తి సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని స్వర్ణ భారతి మహిళా సమాఖ్య భవనంలో గురువారం స్వయం సహాయక సంఘాలలో పనిచేస్తున్న వివోఏలకు పిపిసి సెంటర్లపై అవగాహన కార్యక్రమం ఏపిఎం రవీందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ (డిపిఎం) హాజరై మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. మన రాయపర్తి మండలం లో ప్రస్తుతం 26 పీపీసీ సెంటర్స్ ఉన్నాయి అదనంగా 23 పీపీసీ సెంటర్స్ కొత్తగా ఏర్పాటు చేయాలని నిర్ణయం చేయడం జరిగింది. అలాగా పోయిన సీజన్‌లో వడ్లు కొనుగోలు చేసిన ధాన్యం కొనుగోలును బట్టి 5000 క్వింటాళ్లు కొనుగోలు చేసిన సెంటర్స్ కి అదనంగా మరొక సెంటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయం చేయడం జరిగింది అన్నారు. ఇదంతా రైతుల శ్రేయస్సు కోసం రైతులకి సకాలంలో అమౌంట్ రావడం కోసం ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది .కావున ఇట్టి విషయానికి అందరు సహకరించగలరు అని కోరారు. ఈ కార్యక్రమంలో డీపీఎం దాసు ఏపీఎం రవీందర్ సీసీ స్వామి, యాదగిరి, సమ్మయ్య సుధాకర్, పావని, వివోఏలు కరుణ శ్రీ, నవల, హస్సిన, పుష్ప, పాల్గొన్నారు.

## పర్వతారోహణ శిక్షణ శిబిరానికి ఎన్‌సిసి విద్యార్థుల ఎంపిక



**ప్రజాజ్యోతి-మొగుళ్ల పల్లి (సెప్టెంబర్ 25) :** ఈనెల 25 నుంచి అక్టోబర్ 2 వరకు,ఆంధ్ర ప్రదేశ్ లోని తిరుపతిలో జరుగు పర్వతారోహణ శిక్షణ శిబిరానికి మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాల ఎన్.సి.సి విద్యార్థులు ఎం.అర్జిత్ కుమార్, బి.అరవింద్, జి.అరవింద్ (10వ తరగతి) పి. వీరమల్లు( 9వ తరగతి) ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు పింగిలి విజయపాల్ రెడ్డి, ఎన్.సి.సి అధికారి గుండెల్లి రాజయ్యలు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడారు. ఇలాంటి శిక్షణ శిబిరానికి ఎంపిక అవ్వడం పాఠశాలకు గర్వకారణమని ఈ శిక్షణ ద్వారా జాతీయ సమైక్యత భావం పెంపొందించుకోవచ్చన్నారు. సాహసోపేతమైన కఠినమైన దారుల వెంట నడవడం క్యాడెట్స్ లోని ఆత్మవిశ్వాసం, ధైర్యం సోదర భావాన్ని నెలకొల్పడం కొరకు ఈ శిక్షణలు ఇస్తారని అందువల్ల శిక్షణలో మెలుకువలు తెలుసుకొని దేశభక్తిని పెంపొందించుకొని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తీజ్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



**భూపాలపల్లి టౌన్, ప్రజాజ్యోతి, సెప్టెంబర్ 25 :** భూపాలపల్లి పట్టణంలోని భానోత్ వీధిలో హాతీరాం సేవా సంఘ్ ఆధ్వర్యంలో జరిగిన తీజ్ వేడుకల్లో పాల్గొన్నారు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జోరు వర్షంలో సైతం జరిగిన తీజ్ వేడుకల్లోపాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.యువతులతో కలిసి నృత్యం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. లంబాడీల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక తీజ్ పండుగ అని, ఆచారాలు, విలువలను భావితరాలకు తీసుకువెళుందన్నారు లంబాడీ కులస్తుల అభివృద్ధి కోసం పలు సంక్షేమ పథకాలు అమలుకు పార్టీ కృషి చేస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు, వారితోపాటు భానోత్ రాజు నాయక్, సొమ్లు నాయక్,అజ్మీరా తిరుపతి నాయక్, బానోత్ రాజేందర్,సేవా నాయక్, భానోత్ బాలు నాయక్, భానోత్ జమ్మూ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు

– దేశం, కుటుంబం, సమాజం పట్ల బాధ్యతలపై కడమంచి విశ్వేశ్వర్ ప్రసంగం



**నెక్కొండ, ప్రజాజ్యోతి, సెప్టెంబర్ 25 :** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని, నెక్కొండ మండల కేంద్రంలో ఒక ఘనమైన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకకు ఎనభై మందికి పైగా ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, స్థానికులు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా ఆర్ఎస్ఎస్ సీనియర్ నాయకుడు కడమంచి విశ్వేశ్వర్ విచ్చేశారు. ఆయన తన ప్రసంగంలో హిందూ జీవన విధానం, దేశం పట్ల బాధ్యతలపై ప్రసంగించారు. హిందూ జీవన విధానం కేవలం మతం కాదని, అది ఒక సంస్కృతి అని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండాలని, అది సమాజానికి ఎంతో అవసరమని సూచించారు. కుటుంబ వ్యవస్థపై మాట్లాడుతూ, కుటుంబం ఒక ఆలయం వంటిదని, కుటుంబ పెద్దలు తమ పిల్లలకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను నేర్పించాలని అన్నారు. పెద్దల పట్ల గౌరవం, చిన్నల పట్ల ప్రేమను బోధించడం ద్వారా కుటుంబాలు బలంగా తయారవుతాయని తెలిపారు. సమాజం పట్ల బాధ్యత గురించి వివరిస్తూ, ప్రతి పౌరుడు స్వార్థం లేకుండా ఇతరులకు సహాయం చేయాలని, సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. దేశభక్తి కేవలం జెండా ఎగురవేయడం మాత్రమే కాదని, దేశం కోసం నిరంతరం పనిచేయడం అని ఆయన నొక్కి చెప్పారు. ప్రకృతి విపత్తుల వంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రజలందరూ ఐక్యంగా సహాయం అందించాలని సూచించారు. ఈ ఉత్సవాలు రాబోయే తరాలకు ఆర్ఎస్ఎస్ లక్ష్యాలను, ఆశయాలను చాటిచెప్పేలా ఉన్నాయని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఆర్ఎస్ఎస్ కార్యకర్తలతో పాటు స్థానిక ప్రజలలో కూడా దేశభక్తి, సామాజిక బాధ్యతలపై ఒక కొత్త స్ఫూర్తిని నింపింది.

# పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళి దేవస్థానం

నాల్గవ రోజు మహాలక్ష్మిగా అమ్మవారి పూజలు





**హన్మకొండ, 25 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** కాకతీయుల రాజధాని ఏకశిలా నగరంగా చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలో పరమ పావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళి దేవస్థానంలో దేవీ శర న్నవరాత్రులు నాల్గవ. గురువారం చేరుకున్నాయి. ఉదయం గంటలు 04-00లకు నిత్యాహ్నికం నిర్వర్తించిన పిమ్మట అర్చకులు అమ్మవారిని మహాలక్ష్మి గా అలంకరించి పూజారాధనలు జరిపారు. మంత్రదీక్ష తీసుకొనిన సాధకుడు మంత్రానుష్ఠానం చేస్తుండగా అమ్మవారు ధనమూలమిదం జగత్ అని కదా అందుకోసం సాధకుడి అనుష్ఠానం పట్ల ప్రసన్నమైన అమ్మవారు సాధకుడికి అమితమైన ఐశ్వర్యాన్ని స్తుంది అనటానికి సంకేతంగా అమ్మవారిని మహాలక్ష్మి గా అలంకరించడంలోని నేపథ్యం నవరాత్రులలో మహాలక్ష్మీరూపం లో దర్శించిన భక్తులకు అఖండలక్ష్మీ ప్రాప్తి కలిగిస్తుంది. నవదుర్గా కల్పోక్త నవరాత్ర పూజా విధానాన్ని అనుసరించి అమ్మవారిని కూష్మాండీ మరియు గిరిజా క్రమాలలో పూజారాధనలు జరిపారు. ఈ రోజు సాధకుని మనస్సు అనాహత చక్రం నందు స్థిరమౌతుంది. కావున ఈ దినమున సాధకుడు మిక్కిలి పవిత్రమైన మనస్సుతో కూష్మాండాదేవి స్వరూపాన్ని ధ్యానిస్తూ పూజలు జరపాలి. తద్వార అమ్మవారు భక్తుడి ఉపాసనకు పరితృప్తయై అసరీ శక్తులను భక్తులనుండి దూరం చేస్తుంది. గిరిజా క్రమంలో ఆరాధింపబడిన అమ్మవారు సాధకులకు సకల సౌభాగ్యాలు ప్రాప్తింపజేస్తుంది. ఈరోజు అమ్మవారిని ఉదయం సూర్యప్రభ వాహనం మీద సాయంకాలం హంస వాహనం మీద ఊరేగింపు జరిపారు. ఉదయం సూర్యప్రభ వాహనం మీద సావిత్రిగా అలంకరించి సాయంకాలం హంస వాహనంపై బ్రాహ్మీమాతగా అలంకరించి ఊరేగించారు. సూర్యప్రభ వాహనం మీద సావిత్రి మాతగా ఊరేగుతున్న అమ్మవారిని దర్శించిన వారికి ధర్మ శ్రద్ధ ఏర్పడుతుంది. యతో ధర్మ స్థతో జయః అని కదా శాస్త్ర వచనం. ధర్మాన్ని నమ్ముకున్నవాడు విజయం సాధిస్తాడు. అట్లాగే హంస వాహనం మీద బ్రాహ్మీమాతగా ఊరేగుతున్న అమ్మవారిని దర్శించడం వలన మేధాశక్తి కలిగి ఉంటాడు.మంచి, చెడు విచక్షణ కలిగి ఉంటారు. ఈరోజు కార్యక్రమాలకు ఉభయ దాతలుగా నాగభూషణం దేవి దంపతులు శ్రీకళ సారీస్ అండ్ ఫ్యాబ్రిక్స్ హనుమకొండ వారి అధినేతలు పింగిలి పవన్ కుమార్ రెడ్డి లత దంపతులు వ్యవహరించారు. దేవాలయానికి తైలవర్ణాలంకరణ చేసిన దాతలు కుందూరు వినయ్ నారాయణరెడ్డి దంపతులకు అమ్మవారి దర్శనం అనంతరం అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి దేవాలయ ధర్మకర్తలు అమ్మవారి శేష వస్త్రాలను బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భక్తులు దేవాలయానికి పోటెత్తారు.సాయంకాలం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా హరికథ, భక్తి సంగీతం, కర్నాటక సంగీతం, కూచిపూడి నృత్యాలు భక్తులను ఎంత గానో అలరించాయి. అని భద్రకాళి దేవస్థానం,వరంగల్ రామల సునీత కార్యనిర్వాహణాధికారి, సహాయ కమిషనర్ తెలియచేశారు.

# ఇందిరమ్మ గృహాలను ప్రారంభించిన మంత్రి పొన్నం

కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన మంత్రి





**భీమదేవరపల్లి సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ గృహాలను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు గురువారం భీమదేవరపల్లిలో ఇందిరమ్మ ఇళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భీమదేవరపల్లి మండలానికి సంబంధించిన కళ్యాణి లక్ష్మీ ,షాది ముబారక్ లబ్ధదారులకు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం కొత్తపల్లి గ్రామంలో జాతీయ రహదారి పై సెంట్రల్ లైటింగ్ ప్రార్థించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మండలంకి సంబంధించిన 69 కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు ఇవ్వడం జరిగింది. కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు అప్లై చేసుకున్న 24 గంటల్లో ప్రతిపాదనలు పంపి శాంక్షన్ చేస్తున్నాం. గత ప్రభుత్వ పథకమైన ఎక్కడ ఇబ్బందులు లేకుండా ఈ పథకాన్ని నిరటకంగా కొనసాగిస్తుంది. 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్,ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాము. ఇళ్ల నిర్మాణాలు వేగంగా పనులు జరుగుతున్నాయి మిగిలిన వారికి ఫేజ్ 2 కింద 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం.అరత ఉన్న వారందరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం.కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నాంసన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం, ప్రభుత్వం సంక్షేమం అభివృధి కార్యక్రమాలు ముందుకు తీసుకుపోతున్నాం.. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరేశం, తహసిల్దార్ రాజేష్, తోపాటు అధికారులు మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కొండా సురేఖతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ భేటీ

– బతుకమ్మ కుంట పునరుద్ధరణ శభాష్ అంటూ సురేఖ కితాబు – ఎండోమెంటు భూముల పరిరక్షణకు హైడ్రా సాయం కావాలన్న మంత్రి
– సీఎం అనుమతితో చర్యలు తీసుకునేందుకు యత్నిస్తామన్న రంగనాథ్



**వరంగల్, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖతో గురువారం సచివాయలంలోని ఫారెస్టు మినిస్టర్ ఛాంబర్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ భేటీ అయ్యారు. బతుకమ్మ కుంట పునరుద్ధరణ విషయంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను మంత్రి సురేఖ అభినందించారు. బతుకమ్మ కుంట పునరుద్ధరణకు శభాష్ అంటూ కితాబు ఇచ్చారు. అయితే, తన పరిధిలో ఉన్న ఎండోమెంటు శాఖలోని భూముల పరిరక్షణకు హైడ్రా సాయం అవసరమని మంత్రి గుర్తు చేయగా... సీఎం అనుమతితో చర్యలు తీసుకుంటామని రంగనాథ్, మంత్రి సురేఖకు వివరణ ఇచ్చారు. దేవాదాయ శాఖ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని పరిక్షించేందుకు ఇప్పటికే డీజీపీఎస్ సర్వే చేపడుతున్నట్టు చెప్పారు. అందుకోసం ప్రభుత్వ పరంగా, శాఖ పరంగా కావాల్సిన సాంకేతిక అంశాలపై దృష్టి సారిస్తామని చెప్పారు. హైడ్రా వచ్చాక చేపట్టిన పనుల వివరాలను రంగనాథ్ మంత్రికి సమగ్రంగా వివరించారు. అయితే, మంచి పనులు చేసే సందర్భంగా కొన్ని ఇబ్బందులు ఎదరవుతాయని, కానీ సామూహిక ప్రయోజనంలో భాగంగా చేశారని మంత్రి సురేఖ కొనియాడారు. హైడ్రా చేస్తున్న పనులు రానున్న కాలంలో అందరికీ తెలుస్తాయని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ వరంగల్ నాలాల ఆక్రమణలను కూడా రంగనాథ్‌తో చర్చించారు. వాటిని పరిష్కరించేందుకు తమకు సహకరించాలని అన్నారు. అందుకు ఆయన సుముఖత తెలిపారు. కాగా, బతుకమ్మ కుంట వేడకులకు మంత్రి సురేఖను, రంగనాథ్ ఆహ్వానించారు.

# డివిజన్‌లలో వేగవంతంగా లెగసీ వ్యర్థాల తొలగింపు చేపట్టాలి

– నగర మేయర్ గుండు సుధారాణి – "ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్" ప్రోగ్రాంలో పాల్గొన్న మేయర్, కమిషనర్
– వీధులు ఊడ్చి చెత్త తొలగించిన మేయర్, కమిషనర్





**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి) :** డివిజన్‌లలో వేగవంతంగా లెగసీ వ్యర్థాల తొలగింపు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. గురువారం స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా బల్దియా పరిధి ములుగు రోడ్ కాకతీయ కెనాల్ కన్నె మూల గణపతి ఆలయ ప్రాంతం నిర్వహించిన "ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్" ప్రోగ్రాంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొని వీధులను ఊడ్చి చెత్తను ఎత్తడం జరిగింది. ఈ సందర్భంగా చెత్త తొలగింపుపై చేపట్టిన అవగాహన ర్యాలీలో మేయర్, కమిషనర్ పాల్గొన్నారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ స్వచ్ఛతాహి సేవ అనే కార్యక్రమం 2017 నుండి కొనసాగుతుందని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ /అక్టోబర్ మాసాలలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని కార్యక్రమంలో భాగంగా ఒక ప్రాంతంలో ఏడు రోజుల కంటే ఎక్కువ కాలం పేరుకుపోయిన లెగసి వ్యర్థాలను గుర్తించి వాటిని తొలగించడంతోపాటు ఆ ప్రాంతాన్ని అందంగా తీర్చి దిద్దడం జరుగుతుందని, వార్డులలో గార్బేజ్ వర్ణరేబుల్ పాయింట్స్(జీవిపి) లను శుభ్రం చేసుకోవడంతో పాటు మళ్ళీ ఆ ప్రాంతంలో చెత్త వేయకుండా చూడడం స్వచ్ఛతాహి సేవా ప్రధాన ఉద్దేశం అని అన్నారు. ఏక్ దిన్, ఏక్ గంట, ఏక్ సాత్ కార్యక్రమ నిర్వహణలో భాగంగా పారిశుధ్య, అర్బన్ మలేరియా,డిఆర్ సిసి సిబ్బంది పాల్గొని ఆరు నెలలుగా పేరుకుపోయిన లెగసి వ్యర్థాలను గుర్తించి తొలగించడం జరిగిందని ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయడంతో పాటు అక్కడ మొక్కలు నాటడం జరుగుతుందని తెలిపారు. కేవలం ఈ కార్యక్రమాలే కాకుండా సఫాయి మిత్రల ఆరోగ్య పరిరక్షణకు హెల్త్ క్యాంపు ఏర్పాటుతో పాటు జనసంచారం ఉండే ప్రాంతాలైన పార్కులు, ఆలయాలు, హాస్టల్ లలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా ఆ ప్రాంతాలను శుభ్రం చేయాలని జీరో వేస్ట్ కార్యక్రమంలో భాగంగా నగరంలో ఏమైనా సభలు సమావేశాలు, శుభకార్యాలు, ఫంక్షన్ లు జరిగినప్పుడు సింగిల్ ప్లాస్టిక్ ను వినియోగించకుండా చూడడంతో పాటు తడి పొడి చెత్తను వేరుగా సేకరించి తడి చెత్తతో కంపోస్ట్ ఎరువును తయారు చేయడమే కాకుండా పొడి చెత్తను రీసైక్లింగ్ కు పంపించడంతో పాటు ఆయా డివిజన్లో ఉండే ఎన్జీవోలు స్థానిక కాలనీ అసోసియేషన్లు స్వయం సహాయక మహిళా బృందాలు (ఎస్ హెచ్ జీ) అందరినీ భాగస్వాములను చేస్తూ నగర పరిశుభ్రతకు దోహదం చేయాలని ఈ సందర్భంగా మేయర్ అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్వచ్ఛ ప్రతిజ్ఞలో మేయర్ కమిషనర్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, సానిటరీ సూపర్ వైజర్ లు భాస్కర్, నరేందర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, హెల్త్ ఇన్స్పెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

## నవ భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పరచడంలో ఖబర్దార్ అంబేద్కర్ వ్యతిరేకుల్లారా

– తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి) :** అక్కన్నపేట మండలలోని గోవర్ధనగిరి గ్రామంలో గత ఐదు సంవత్సరాల క్రితం బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికై భూమి పూజ చేసిన అప్పటి ప్రజాప్రతినిధులు ఈరోజు కావాలనే గద్దెను కూల్చే ప్రయత్నం చేస్తున్నారు దీనిని మా అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ పక్షాన వీరిపైన ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని ప్రకాష్ మాట్లాడారు. అదేవిదంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా ఈ దేశం ఇన్ని సంవత్సరాలు ప్రజాస్వామ్యం బద్ధంగా నిలకడగా ఎలాంటి అవకతవకలు లేకుండా పాలన జరుగుతుంది. అంబేద్కర్ దేశంలోని అన్ని వర్గాలకు, అన్ని మతాలకు, అన్ని కులాలకు కావలసిన హక్కులను, జీవించే హక్కు, స్వేచ్ఛ, సమానత్వంగా ఉండాలి అందరి కోసం తను రాయడం జరిగినది, అలాంటి మహానుభావుని విగ్రహాన్ని పెట్టనీయకుండా అడ్డుకోవడం చాలా దారుణం ఇప్పటికైనా స్థానిక అన్ని వర్గాల ప్రజలు ఇదే గద్దెపై అంబేద్కర్ గారి విగ్రహాన్ని ప్రతిష్టించాలని అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్, తొందూరి ఎల్లయ్య, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వీరన్న సన్నిధిలో సిద్దిపేట కలెక్టర్ ప్రత్యేక పూజలు





**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి) :** తెలంగాణలో ప్రసిద్ధి చెందిన మండలంలోని కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు గురువారం కొత్తకొండ గ్రామంలో గల శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంను సిద్దిపేట్ జిల్లా కలెక్టర్ కట్ట హైమావతి అదనపు కలెక్టర్ గిరిమా అగర్వాల్ శ్రీ స్వామివారిని దర్శించి శ్రీ వీరభద్ర స్వామివారికి అభిషేకము మరియు భద్రకాళి అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అనంతరం వారికి దేవాలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందించారు ఈ కార్యక్రమంలో ఈవో కిషన్ రావు అర్చకులు సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

## స్వచ్ఛతతోనే అందరికీ ఆరోగ్యం

– పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి) :** స్వచ్ఛ మహోత్సవం 2025 కార్యక్రమంలో భాగంగా నగరంలోని ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం చారిత్రాత్మక ఖిలా వరంగల్ లో ఆర్కేలోజికల్ సర్వే ఆఫ్ ఇండియా మరియు ఏవివి ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో "ఏక్ దిన్, ఏక్ గంట, ఏక్ సాత్" అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ప్రముఖ కళాకారుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య ముఖ్యఅతిథిగా విచ్చేసి చారిత్రాత్మకమైన ఈ ప్రదేశంలో పాల్గొనడం మనందరి అదృష్టమని, పరిశుభ్రతతోనే మనం అందరం ఆరోగ్యంగా ఉంటామని అన్నారు. ఇంటిని మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా మనకు ఈ సీజన్లో వచ్చే వ్యాధులను నివారించవచ్చునని అన్నారు. కావున ప్రతి ఒక్కరూ స్వచ్ఛభారత్ ప్రోగ్రాంలో పాల్గొని తమ ఇంట్లో, వాడలో చుట్టుపక్క ప్రాంతాల్లోనీ ప్రజలను చైతన్య పరచవలసినదిగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను కోరారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ డివిజన్ ముఖ్య ఆఫీసర్ హెచ్ ఆర్ ఆరు దేశాయి, అసిస్టెంట్ ఆర్కియాలజీ ఆఫ్ ఇండియా ఇంజనీరు కృష్ణ చైతన్య, కన్జర్వేషన్ అసిస్టెంట్ గోల్కొండ ఎం మల్లేశం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు, గైడ్ రాజు సీనియర్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు దేవిశ్రీప్రసాద్, సాకేత్ ,సాత్విక్, చిరంజీవి, శివ, ఫయాజ్, సాయి హర్షిత్, క్రాంతి, మన్మిత ,నవ్య శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఆగని వర్షం ఆగమవుతున్న రైతులు

– మిర్చి, పత్తి పంటలకు తీరని నష్టం
– గాలులతో నేలకు వంగుతున్న వరి పంట

**పలిమేల సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అల్పపీడన ద్రోని తో విస్తారంగా ఆగకుండా వర్షం కురుస్తుండడం తో పలిమెల మండలంలోని మిర్చి పత్తి రైతులు ఆగమాగం అవుతున్నారు. అటవీ మండలమైన పలిమేల మండలంలో ఎల్లప్పుడూ వర్షాకాలం మోస్తారు కన్నా అధికంగానే వర్షపాతం నమోదు అవుతూ ఉంటుంది. ఇందులో అల్పపీడనం కారణంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో 24 గంటలు గడిచినా కూడా వర్షం ఆగకపోవడంతో పత్తి, మిర్చి రైతులు ఆగమాగం అవుతున్నారు. మిర్చి రైతులయితే ఈ వర్షం కారణంగా పంటకు బూజు రావడం, తెగుళ్లు ఏర్పడటం జరుగు తుందని వాపోతుంటే పత్తి రైతులు పూలు రాలిపోవడం, పత్తి కాయకు మరకరావ డం జరుగుతుందని పత్తి, మిర్చి పంటల రైతులు ఆగమాగం అవుతూ దిక్కుతోచని స్థితిలో దీనంగా అర్థిస్తున్నారు. ఈదురు గాలులు అధికంగా వీయడం వలన వరి పంట నేలకు వంగుతుందని వరి పంట రైతులు వాపోతున్నారు. అల్పపీడన కారణంగా అకాల వర్షంతో రైతాంగానికి భారీ గానే పంట నష్టం జరుగుతుందని మండల వాణిజ్య వేత్తలు అంటున్నారు.

## సీఎంఆర్ చెక్కు అందజేత

**త్రిపురారం సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోనిగురువారం అంజనపల్లి గ్రామానికి చెందిన వాల్వాయి



వసంత కి సీఎంఆర్ ద్వారా మంజూరైనా 60,000 విలువగల చెక్కును అందిచిన మాజీ సర్పంచ్ వీరయ్య, గ్రామశాఖ అధ్యక్షులు యల్లయ్య, మాజీ ఉపసర్పంచ్ సైదయ్య,తదితరులు పాల్గొనడం జరిగింది.

## జానకమ్మ చెరువుకు పూజలు చేసిన కాంగ్రెస్ నేతలు

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 25, (ప్రజాజ్యోతి) :** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని జానకమ్మ చెరువు వర్షపు



నీటితో నిండి అలుగు పోస్తుండడంతో కాంగ్రెస్ నాయకులు గురువారం గంగ పూజలు చేశారు. గత పది రోజులుగా కురుస్తున్న వర్షాలకు జానకమ్మ చెరువు నిండింది. నాలుగేళ్ల తర్వాత భారీగా కురిసిన వర్షాలకు చెరువు నిండడంతో ప్రజలు రైతులు రాజకీయ పార్టీల నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా చెరువు వద్ద కు వెళ్లి కొబ్బరికాయలు కొట్టి గంగ పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు ఎండి అక్బర్ అలీ, డిసిసి ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ, జిల్లా కార్యదర్శులు ఏపూరి సతీష్, నోముల మాధవరెడ్డి, మాజీ ఎంపీటీసీ రాసమల్ల యాదయ్య, అంతటి స్వామి, బద్దం జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఇటికాల రవీందర్

**ఆత్మకూరు ఎం సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి):** నల్గొండ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్ఫూర్తి భవన్‌లో గురువారం నిర్వహించిన ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం తెలంగాణ రాష్ట్ర సర్వసభ్య సమావేశంలో దత్తప్పగూడెం గ్రామానికి



చెందిన ఇటికాల రవీందర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొంపెల్లి బిక్షపతి,రాష్ట్ర, జిల్లా,మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులు ఉన్నత విద్య కోసం జి.ఓ. నం. 342ను అమలు చేయాలని, జి.ఓ. నం. 2లోని అడక్వసీ తొలగించి ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు రావలసిన ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే కులం పేరుతో ఉపాధ్యాయులపై జరుగుతున్న వివక్ష, వేధింపులను అరికట్టాలని, అలాంటి వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని రవీందర్ హామీ ఇచ్చారు.

## పెండింగ్ లో ఉన్న సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు

### ధన్యవాదాలు తెలిపిన పద్మశాలి సంఘం అధ్యక్షుడు తొర్ర విష్ణు

**ఆత్మకూర్ ఎం, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):** ఆత్మకూరు చేనేత కార్మికుడు ఎలగందుల శ్రీనివాస్ కి గతంలో పెండింగ్‌లో ఉన్న సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో మంజూరైంది. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్యకు పద్మశాలి సంఘం అధ్యక్షుడు తొర్ర విష్ణు ధన్యవాదాలు తెలిపారు. శ్రీనివాస్ దంపతులు ఎమ్మెల్యే కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని అన్నారు.

## ఘనంగా శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

### 108 కళాశాలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు

**కోదాడ టౌన్, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):** కోదాడ నయా నగర్ 13వ వార్డులో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆజారామంగా కొనసాగుతున్నాయి. గురువారం కాత్యాయనీ రూపంలో దర్శనం ఇచ్చిన అమ్మవారికి భక్తులు 108 కలశాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు జరిపారు. పీటలపై అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాల ఇంచార్జ్ కుందూరు జైపాల్ రెడ్డి దంపతులు, గింజుపల్లి సురేష్ దంపతులు కూర్చుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సుమారు 2000 మంది భక్తులకు అన్నదాతలుగా కుందూరు జైపాల్ రెడ్డి సురేష్ దంపతులు వ్యవహరించి అన్నదానాన్ని ప్రారంభించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నయా నగర్ శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలు కమిటీ సభ్యులు భక్తులు ఉన్నారు.



# దేశ రాజకీయాలలో యువత ప్రధాన పాత్ర పోషించాలి

**కోదాడ టౌన్, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):** ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణా తరగతులు సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని లాల్ బంగ్లాలో ప్రారంభం అయినాయి. ఈ రాజకీయ




శిక్షణ తరగతులకు ముందుగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ళ రమేష్ బిగిపిడికిలి జండాను ఆవిష్కరణ చేయగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. అఖిల భారత రైతుకూలీ సంఘం(ఎఐకెఎంఎస్) రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి కోటేశ్వరరావు ప్రారంభోపన్యాసం చేశారు. సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జె వి చలపతిరావు ప్రస్తుత రాజకీయ పరిస్థితులను వివరించారు. ప్రపంచవ్యాప్తంగా మార్కెట్ కోసం సామ్రాజ్యవాదుల మధ్య పోటీ కొనసాగుతుందన్నారు. అమెరికన్ సామ్రాజ్యవాదం పేద దేశాలపై ఆధిపత్యం చాలా ఇస్తుందన్నారు. రష్యా దేశం ఉక్రెయిన్ పై దాడులను కొనసాగిస్తుందన్నారు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ మారణహోమాన్ని సృష్టిస్తుందన్నారు. గాజా నగరాన్ని స్మశానం చేశారన్నారు. సామ్రాజ్యవాదుల మధ్య ఆధిపత్యం ప్రపంచ యుద్ధాలకు దారితీసే ప్రమాదం ఉందన్నారు. దీనిని ఖండించాల్సిన భారత ప్రభుత్వం కనీసం మాట్లాడలేని స్థితిలో ఉందన్నారు. భారతదేశంలో అనేక రకాల సమస్యలు రోజురోజుకు పెరిగిపోతూ ప్రజల జీవనం భారమైపోతుందన్నారు. ప్రజల మధ్య అసమానతలు పెరిగి సమాజం దోపిడీకి గురవుతుందన్నారు. పాలిస్తున్న పాలకులు మతోన్మాదం ముసుగులో ఆర్ఎస్ఎస్ భావజాలంతో ప్రజలను భ్రమలో ఉంచారన్నారు. ఒకపక్క నిరుద్యోగం పెరిగిపోయి. మరోపక్క రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక ప్రజల సంక్షోభంలో ఉన్నారన్నారు. ముస్లిం మైనారిటీలపైన, కమ్యూనిస్టులపైన, హేతువాదులపైన మతోన్మాద బిజెపి ప్రభుత్వం యుద్ధం ప్రకటించిందన్నారు. ప్రజలను చంపేస్తామంటూ నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారన్నారు. దీనికి వ్యతిరేకంగా ఈ దేశంలో యువతీ యువకులు పోరాడాలన్నారు. ప్రగతిశీల యువజన సంఘం యువతను చైతన్యవంతులను చేసి యువజన పోరాటాలను నిర్మించాలన్నారు. భారతదేశంలో యువజన పోరాటాలు అవసరం అన్నారు. మార్క్సిస్టు మహోపాధ్యాయుల జీవిత చరిత్రను సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు బోధించారు. మార్క్స్ చూపిన మార్గమే ప్రపంచ విముక్తికి, పీడిత దేశాల విముక్తికి మార్గం అన్నారు. మార్క్సిజం, లెనినిజం మావో ఆలోచన విధాన వెలుగులో నూతన ప్రజాస్వామిక విప్లవమే లక్ష్యంగా ఈ దేశంలో దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథా వెలుగులో యువత అనేకమంది పోరాడి తమ జీవితాలను త్యాగం చేశారన్నారు. దేశ చరిత్ర అంతా త్యాగాలమయమైందన్నారు. అనేకమంది వీరుల త్యాగాలతో నిర్మితమైన దేశ వ్యవస్థను నేడు పెట్టుబడుదారులు, కార్పొరేట్ శక్తులు, బహుళ జాతి సంస్థలు, భూస్వాములు కూటమిగా ఏర్పడి దళారీ ప్రభుత్వాలను ఏర్పాటు చేసి పాలన కొనసాగిస్తున్నాయన్నారు. ఈ దళారీ



ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్మించాలన్నారు. ప్రగతిశీల యువజన సంఘం మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి ఐలయ్య మాట్లాడుతూ ప్రగతిశీల యువజన సంఘం ఒక బలమైన నిర్మాణ శక్తిగా ఎదగాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ సమస్యపై, గంజాయి, డ్రగ్స్ మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలపై యువజన తిరుగుబాటులను నిర్మించాలన్నారు. ప్రగతిశీల యువజన సంఘం సమాజ మార్పులో క్రియాశీలకమైన పాత్ర పోషించుటకై సంఘ నిర్మాణాన్ని పటిష్టం చేసుకుని గ్రామ గ్రామాన అన్ని జిల్లాలలో బిగిపిడికిలి జెండాను ఎగరవేయాలన్నారు. ప్రజా చైతన్య వేదిక నాయకులు రాయపూడి చిన్ని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) రాష్ట్ర ఉపాధ్యక్షులు వనమాల సత్యం, గొర్రెపాటి రమేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు బేజాడి కుమార్, పర్శిక రవి, ఎం సిద్దేశ్వర్, రాష్ట్ర కోశాధికారి ధరావత్ రవి, జిల్లా అధ్యక్షులు నల్గొండ నాగయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రవి, మోతిలాల్, బి వి చారి, సిద్దులు, సిద్దేశ్వర్, ఉమాశంకర్, మనోహర్, చింతా నరసింహారావు, ఆరుమూళ్ళ తిరుపతి, బట్టు చైతన్య, వెంకటస్వామి, ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మతిభ్రమించిన కేటీఆర్ ను ఎర్రగడ్డకు పంపాలి

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 25,(ప్రజాజ్యోతి):** పదేళ్లు అధికారాన్ని అడ్డం పెట్టుకుని చేసిన అవినీతి బయటపడుతుందన్న అక్కసుతో కేటీఆర్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని, ట్రీట్మెంట్ కోసం ఎర్రగడ్డ పంపాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ భవన్ లో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్), రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్,పార్టీ నాయకులతో కలిసి ఆయన మీడియా సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రజా



పాలనలో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దూసుకుపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ప్రభుత్వ తీరును ఓర్చుకోలేక ప్రభుత్వంపై బురద చల్లేందుకు బిఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారనిమండిపడ్డారు. పదేళ్లపాటు అధికారంలో ఉండి బిఆర్ఎస్ అధినాయకుల అవినీతి బాగోతాన్ని సాక్షాత్తు కేటీఆర్ సోదరి కవిత బయట పెట్టడంతో దిక్కు తోచని స్థితిలో కేటీఆర్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని,ఆయనకి ఎర్రగడ్డలోట్రీట్మెంట్ అవసరమన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో కొత్తపేటతండా బెల్ట్ షాపు వద్ద జరిగిన ఘర్షణ ను యూరియా కోసం జరిగిన గొడవగా బిఆర్ఎస్



చిత్రీకరిస్తుందన్నారు.వాస్తవాలు తెలియకుండా కేటీఆర్,జగదీష్ రెడ్డి అబద్దాలను ప్రచారం చేస్తున్నారన్నారు.యువకుల ఘర్షణ విషయంలో పోలీసులు చట్టబద్ధంగానే వ్యవహరించినప్పటికీ రాజకీయ లబ్ధి కోసం పోలీసుల పైనా బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గత పదేళ్లుగా రజాకార్లను తలపించేలా తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన చేసింది బిఆర్ఎస్ పార్టీ వారేనని అన్నారు. అన్నదమ్ముల్లాగా ఉన్న గిరిజనుల మధ్య చిచ్చుపెట్టేందుకు బి ఆర్ఎస్ కుట్ర చేస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ జిల్లాలో బిఆర్ఎస్, బిజెపిలు చిల్లర రాజకీయాలకు తెర లేపుతున్నాయన్నారు. అసలు యూరియా కొరత ఎవరి వల్ల ఏర్పడిందో తెలుసుకోలేని స్థితిలో బిజెపి, బిఆర్ఎస్ నాయకులు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. పదేళ్లపాటు అవినీతి అక్రమాలకు పాల్పడిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులకు చంచల్ గూడ లో, జిల్లా నియోజకవర్గ నాయకులకు జైల్లలో ఇందిరమ్మ ఇల్లులు ఏర్పాటు చేస్తామని ఏద్దేవా చేశారు . ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులు నిజాలు తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు గిరిజనుల మధ్య చిచ్చు పెట్టొద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యుడు చిరుమర్రి కృష్ణయ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణు గోపాల్ రెడ్డి,గాయం ఉపేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తలకోప్పుల సైదులు, ధనావత్ సిద్దు నాయక్, ధీరావత్ రవితేజ, మాజీ ఎంపిటిసి బాలు, మండల పార్టీ అధ్యక్షులు కాకునూరి బసవయ్య గౌడ్, మాలికాంత రెడ్డి,గాజుల శ్రీనివాస్, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులతో జాగ్రత్త : డాక్టర్ తరుణ్

**చిన్నపిల్లలు, వృద్ధులను వణికిస్తున్న సీజనల్ వ్యాధులు**

**దోమ తెరలు వాడాలి.. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి**

**ప్రజాజ్యోతి శీర్షికతో నాంపల్లి వైద్యాధికారి ముఖాముఖి వెల్లడి**

**నాంపల్లి, సెప్టెంబర్,25(ప్రజాజ్యోతి):** వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని నాంపల్లి పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ తరుణ్ అన్నారు. గురువారం ఆయన ప్రజాజ్యోతి శీర్షికతో ముఖానికి మాట్లాడారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల ప్రభావం ఉండే అవకాశం ఉందని ఇటీవలే ఆలస్యంగా కురుస్తున్న వర్షాలతో పలు గ్రామాల్లో జ్వరాల బారిన పడే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రజలు అపరిశుభ్రంగా ఉంటే జ్వరం, టైఫాయిడ్ తో పాటు డెంగీ, మలేరియా వంటి వ్యాధులు విజృంభించే ప్రమాదం ఉందని వైద్యాధికారులు హెచ్చరిస్తున్నారు. నాంపల్లి మండల పరిధిలోని దోమల నివారణ, నిల్వ నీటిలో దోమల సంతానోత్పత్తి నివారణకు మందులు పిచికారి చేయిస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ అధికారులతో సమన్వయం చేసుకొని పారిశుద్ధ కార్యక్రమాలు, ప్రతి శుక్రవారం డ్రై డేగా చేపడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిలువ లేకుండా చూసుకోవాలని, ప్రజలకు సూచిస్తున్నాం.ముఖ్యంగా పూల కుండీలు,



కొబ్బరి చిప్పలు, ఇనుప డబ్బాలు, తొట్టి, బకెట్లలో నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. వైద్య సిబ్బందిని అప్రమత్తం చేసి దోమలు నివారణ చర్యలు చేపట్టడంతో పాటు చర్యలు తీసుకుంటామన్నారు.

**డెంగీ, మలేరియా కేసులు నమోదు అవుతున్నాయా..?**

మండలంలో గత మూడు నెలలుగా డెంగీ, మలేరియా కేసులు నమోదు కాలేదని తెలిపారు. టైఫాయిడ్ కేసులు వారానికి 6 నుంచి 7 కేసులు నమోదు అవుతున్నట్లు వెల్లడించారు. ప్రతి రోగులకు తగిన చికిత్స అందిస్తున్నాం. ఇంకా ఆయా గ్రామాల్లో ఆశ వర్కర్లతో ఇంటింటి సర్వే చేపట్టి వైద్యం అందిస్తున్నాం. అవసరమైన వారికి రక్త పరీక్షలు చేయిస్తున్నాం. ప్రజలు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి.

**ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు**

మండల పరిధిలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయిస్తున్నాం. సాధారణ జలుబు, జ్వరం, తలనొప్పి ఇతర సమస్యలు ఉంటే పరీక్షలు చేస్తున్నాం. తగిన చికిత్స అందిస్తున్నామన్నారు.

**సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు**


చేతులను సబ్బుతో తరచూ కడగాలి. భోజనానికి ముందు తర్వాత శుభ్రంగా కడుక్కోవాలి.ఇంట్లోనే వండిన వేడి వేడి ఆహారం తీసుకోవాలి. బయటి ఆహారం జోలికి వెళ్ళకూడదు.గోరు వెచ్చని వడపోసిన నీటిని తీసుకోవాలి. కూల్ డ్రింక్స్ లాంటి పానీయాలను తీసుకోవద్దు. వాహనాల మీద బయటకు వెళితే పిల్లలకు చెవులలో దూది, తలకు బట్ట కట్టాలి. పండ్లు, కూరగాయలు శుభ్రం చేసిన తర్వాత తినాలి. సాధారణ జలుబు, జ్వరం, తలనొప్పి, కీళ్ల నొప్పులు ఇతర సమస్యలు వేధిస్తే వైద్యులను ఆలస్యం చేయకుండా సంప్రదించాలి.

## కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే సర్పంచ్ శంకర్ నాయక్ మృతి

**సర్పంచుల సంఘం రాష్ట్ర జాక్ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్**

**వ్యవసాయ క్షేత్రంలో శంకర్ నాయక్ విగ్రహావిష్కరణ**

**సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 25, (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచుల బిల్లులు చెల్లించకపోవడం వల్లనే సంస్థాన్ నారాయణపురం మండలం, కడపగండి తండా మాజీ సర్పంచ్ శంకర్ నాయక్ మరణించాడని సర్పంచుల సంఘం రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ విమర్శించారు. శంకర్ నాయక్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని గురువారం సుర్వి యాదయ్య గౌడ్ ఆవిష్కరించారు. శంకర్ నాయక్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా



మాట్లాడుతూ శంకర్ నాయక్ గ్రామాభివృద్ధి కోసం అప్పులు చేసి ఖర్చు చేశాడన్నారు. గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడంతో ఉత్తమ సర్పంచి అవార్డు కూడా సాధించాడన్నారు. ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లించకపోవడం వల్ల అనారోగ్యం పాలై అర్ధాంతరంగా మరణించాడన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడం వల్ల రాష్ట్రంలో అనేకమంది సర్పంచులు చనిపోయారన్నారు. ఇకనైనా ప్రభుత్వం మాజీ సర్పంచుల బిల్లులు అన్ని చెల్లించిన తర్వాతనే ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శంకర్ నాయక్ భార్య సాలా, కుటుంబ సభ్యులు, గుడిమల్కాపురం బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు సిద్ధ గొని శ్రీనివాస్ గౌడ్, కరంతోత్ గణేష్, కొర్ర లాలు నాయక్, జగ్రామ్, రవి, రాజు ,రాము, శ్రీను, నవీన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాత్యాయని దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు

### వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**కోదాడ టౌన్, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):** కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి



దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా నాలుగోవ రోజు అమ్మవారు భక్తులకు శ్రీ కాత్యాయని దేవి రూపంలో దర్శనం ఇచ్చారు. వేద పండితులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శరన్నవరాత్రుల ఉత్సవాలు సందర్భంగా దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని దాతలు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, సెక్రటరీ కోట తిరుపతయ్య, బ్యాటరీ చారి బాడిశా సత్యం, అన్నదాన నిర్వాహకులు హనుమంతరావు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## దుర్గ మాత
# సన్నిధిలో మహా అన్నదానం



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్) సెప్టెంబర్,25** ఇందల్వాయి మండల కేంద్రంలోని శ్రీ దుర్గా మాత పండగను పురస్కరించుకొని నాలుగవ రోజు గురువారం గ్రామంలోనీ మీది వాడ,భవాని కమిటీ ఆధ్వర్యంలో గంగపుత్ర ఫంక్షన్ హాల్ లో భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ దుర్గా మాత దేవిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.అనంతరం మొక్కులు తీర్చుకొని మహా అన్నదాన కార్యక్రమంలో భాగంగా వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భక్తులు తండోపతండాలుగా భారీ సంఖ్యలో పాల్గొన్నారు.మహా అన్నదాన కార్యక్రమాన్ని మీదివాడ భవాని కమిటీ వారు ఏర్పాటు చేశారు. మహా అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన భక్తులకు గ్రామ ప్రజలకు స్వాములకు అందరికీ భవాని కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు,అమ్మవారి మాల భక్తులు, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇస్రోజీవాడి
# గ్రామ నూతన జిపిఓగా రవి

**కామారెడ్డి రూరల్ సెప్టెంబర్ 25 2025 ప్రజాజ్యోతి** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామ రెవెన్యూ అధికారిగా గ్రామ పరిపాలన అధికారిగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా వీఆర్వోల స్థానంలో జిపిఓ లను నియామకం జరిగింది ఇస్రోజీ వాడి రవి మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను నా పరిధిలో అయ్యే ప్రతి పనిని ప్రజలకు చేస్తాను నా సహకారం సేవ ప్రజలకు చేయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కుక్కల బెడద నివారించండి



**బీర్కూర్ సెప్టెంబర్ 25 ప్రజాజ్యోతి** కుక్కలంటే ఇండ్లలో ప్రేమగా పెంచుకునే వాళ్ళు కానీ ఇప్పుడు కుక్కలు అంటేనే వెన్నులో దడ పుడుతుంది. బీర్కూరు మండలంలోని బరంగేడిగి గ్రామానికి చెందిన చైనాపూర్ కామప్ప ఆయన ఇంటిదగ్గర ఉన్న సమయంలో హఠాత్తుగా ఆయనపై కుక్కలు దాడి చేశాయి ,కామప్ప కుక్కల దాడిలో తీవ్ర గాయాల పాలయ్యారు వైద్యం నిమిత్తం ఆయనను బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. గ్రామపంచాయతీ అధికారులు కుక్కల బారి నుండి ప్రజలకు రక్షణ కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పల్లెల్లో బతుకమ్మ సంబరాలు



**భిక్కనూరు, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి)** బిక్కనూరు మండలం రామేశ్వర్ పల్లి గ్రామంలో గురువారం ఉదయం నుండి కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా, మహిళలు వరుణ దేవుడినీ భక్తిశ్రద్ధలతో పూజించి, శాంతించమని వేడుకుంటూ, రంగురంగు పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ ప్రకృతిని ఆరాధిస్తూ, పాడి, పంటలు బాగుండాలని ,రైతుకు ఎటువంటి కష్టం రాకుండా చూడాలని ,పాటల రూపంలో పాడుతూ ఆటపాటలతో బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.

# ఆసుపత్రుల పనితీరును మరింతగా మెరుగుపర్చాలి

– ధర్పల్లి సీహెచ్‌సీ, తహసీల్దార్ కార్యాలయాలు తనిఖీ – కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి





**నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 25 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు మరింతగా మెరుగుపడాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. నిజామాబాద్ జిల్లా రూరల్ ధర్పల్లి మండల కేంద్రంలోని కమ్యూనిటి హెల్త్ సెంటర్, తహసీల్దార్ కార్యాలయాలను గురువారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సీ.హెచ్.సీ ద్వారా అందిస్తున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహిళల ఆరోగ్య పరిరక్షణ కోస%శీ% స్వస్థ్ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సీ.హెచ్.సీలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఆరోగ్య శిబిరంలో స్త్రీ వైద్య నిపుణులు, ఇతర స్పెషలిస్టు డాక్టర్లు అందుబాటులో ఉన్నారా అని పరిశీలించారు. ఈ శిబిరంలో మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్య సేవలు అందించడం జరుగుతోందని, దీనిని దృష్టిలో పెట్టుకొని ఈ శిబిరాలను మహిళలు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. శిబిరాల గురించి ముందుగానే అన్ని గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు. మొబిలైజేషన్ ద్వారా లబ్ధిదారులను గుర్తించి, ప్రత్యేక వైద్యులు పాల్గొనే ఈ శిబిరాలకు తరలించాలని అన్నారు. లబ్ధిదారులకు ప్రత్యేక వైద్య నిపుణుల సేవల గురించి వివరించి వారి అవసరానికి అనుగుణంగా మొబిలైజ్ చేయాలన్నారు. మరింత మెరుగైన ఆరోగ్య సేవలు అవసరం ఉన్న వారిని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి రిఫర్ చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, మండలంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్న తీరును పరిశీలించారు. 2002 ఓటరు జాబితాతో కొత్త ఓటరు జాబితాను జాగ్రత్తగా పరిశీలించి, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్ణీత నమూనాలో వివరాలు రూపొందించాలని తహసీల్దార్ టి.శాంతకు సూచించారు. తప్పిదాలకు తావు లేకుండా కంట్రోల్ టేబుల్ మ్యాపింగ్, ఎలక్టోరల్ టేబుల్ మ్యాపింగ్ పూర్తి చేయాలని అన్నారు. నిర్దిష్ట గడువు లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా జనగామలో
# కొనసాగుతున్న దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు

– ప్రతి సంవత్సరం జిల్లాలోనే ఘనంగా నవ రాత్రి వేడుకలు – రాత్రి అయితే కోలాటాలు, దండి ఆటలతో సందడి

– ప్రముఖ వ్యాపారవేత్త, సంఘ సేవకులు తిమ్మయ్య సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉత్సవాలు







**ఒబీబీపేట్ సెప్టెంబర్ 25. (ప్రజాజ్యోతి)** బతుకమ్మ దసరా పండుగ వచ్చిందంటే ఆ గ్రామంలో సందడి సందడిగా ఉంటుంది. ఆ గ్రామ నివాసి అయిన ప్రముఖ వ్యాపారవేత్త, విద్యాదాత, సంఘ సేవకులు తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ దసరా ఉత్సవాలను దుర్గామాత సెట్టింగ్ వేయించి లక్షల ఖర్చు చేసి అత్యంత వైభవంగా కామారెడ్డి జిల్లాలోని ఏ గ్రామంలో జరిగిన విధంగా ఆ గ్రామంలో ఈ దసరా ఉత్సవాలను నిర్వహిస్తారు. గత కొన్ని సంవత్సరాల నుండి ఇవే పద్ధతిగా కొనసాగిస్తున్నారు.

**దండియా మాస్టర్లతో గ్రామస్తులకు ఆటలు..**

ప్రతిరోజు రాత్రి ప్రత్యేకంగా దండిగాను గ్రామ ప్రజలకు నేర్పేందుకు ప్రత్యేకంగా మాస్టర్నులను పిలిపించి గ్రామస్తులతో దండి ఆటలు నేర్పిస్తూ ఆడిస్తూ ఉంటారు.

**30 నుండి 50 మందికి పైగా దీక్ష మాలాధారణ..**

ప్రతి సంవత్సరమా గ్రామంలోని యువకులు 30 నుండి 50 మందికి పైగా నవరాత్రి ఉత్సవాలకు దీక్ష మాలదరణ చేస్తారు. అక్కడ ఉండే హనుమాన్ ఆలయంలోని వారికి ఉదయం సాయంత్రం అల్పాహారం, భోజనం ఏర్పాటు చేస్తారు.

**చుట్టుపక్కల గ్రామాల నుండి తరలివచ్చే ప్రజలు రాక..**

ఆ గ్రామంలోని ప్రజలే కాకుండా గ్రామ చుట్టూ ఉన్న బిబిపేట్, మాందాపూర్, దోమకొండ, అంబర్పేట్, కామారెడ్డి తదితర గ్రామాల నుండి సైతం ఇక్కడ ఉత్సవాలను చూసేందుకు భక్తులు వస్తూ ఉంటారు.

# ప్రజల మన్ననలు పొందుతున్న 'స్వస్థనారి'







**బిక్కనూరు,సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి)** బిక్కనూరు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి యమీమా మాట్లాడుతూ....కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్వస్తినారి స్వశక్తి అభియాన్ కార్యక్రమం తో మహిళల సంపూర్ణ ఆరోగ్యంతో ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడాలన్న ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువచ్చి ప్రైవేటు ఆసుపత్రులను తలదన్నే విధంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తూ, మునుపెన్నడూ లేని విధంగా మహిళల ఆరోగ్యానికి భరోసాను ఇస్తూ, ప్రజల మన్ననలు పొందుతూ ఆరోగ్య శిబిరాలు విజయవంతంగా నిర్వహించబడుతున్నాయి అని తెలిపారు. అదేవిధంగా వైద్యాధికారి యమీమా ఆదేశాలతో రామేశ్వర్ పల్లి, ఇస్సన్నపల్లి ,కాచాపూర్, పల్లె దావఖానాల లో వైద్య శిబిరాలను నిర్వహించారు. మండలంలోని ఏడు ఉపకేంద్రాలలో జరుగుతున్న వైద్య శిబిరాల నిర్వహణ పట్ల "ప్రజాజ్యోతి" రోగుల అభిప్రాయాలను అడగగా మహిళా ఆరోగ్యానికి ఇంతటి ప్రాధాన్యతనిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ...ముఖ్యంగా వైద్యాధికారి యమీమా సేవలను కొనియాడారు. ఆసుపత్రి సిబ్బంది అన్నివేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తు,అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుతూ సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించిన విధానం చాలా అభినందనీయం అని, ముఖ్యంగా వైద్య విస్తరణాధికారి వెంకటరమణ ఉపకేంద్రాల లో జరుగుతున్న వైద్య సేవలను పరిశీలిస్తున్న విధానం బాగుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు అమిత,పూజ, ప్రశాంత్, ఏఎన్ఎంలు శ్యామల, మాధవి, యశోద మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సకాలంలో బి పాజిటివ్ రక్తం అందజేసిన భానుప్రకాశ్

– ఇద్దరు బాధితులకు సకాలంలో రక్తం అందజేత

– ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు

**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 25. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన శ్రీనివాస్ సిద్దిపేట్ ప్రభుత్వ వైద్యశాలలో బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో సిద్దిపేట్ కు చెందిన స్వాములపల్లి భానుప్రకాష్ సహకారంతో బి పాజిటివ్ రక్తాన్ని, మెదక్ జిల్లా నార్సింగ్ వైద్యశాలలో ఆపరేషన్ నిమిత్తమై కొల్లుగారి నరసింహ కు బి పాజిటివ్ రక్తాన్ని అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రతి రోజు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ వైద్యశాలలో చికిత్సల నిమిత్తమై పది మంది వరకు వివిధ గ్రూపుల రక్తము కోసం సంప్రదించడం జరుగుతుందని వారికి కావలసిన రక్తాన్ని అందజేయడం కోసం నిరంతరం రక్తదాతల సహకారంతో అందజేయడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. నేటి సమాజంలో ఇప్పటికి రక్తదానం పట్ల అపోహలు ఉన్నాయని,కొన్ని సందర్భాల్లో బాధితుల కుటుంబ సభ్యులు కూడా రక్తదానానికీ ముందుకు రావడం లేదని అన్నారు.రక్తదానం చేయాలనుకున్న వారు వారి వివరాలను 9492874006 కు పంపించాలని అన్నారు.



# బాల్య వివాహం చేసుకున్న వ్యక్తిపై కేసు నమోదు



**నిజాంసాగర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 25** బాల్య వివాహాలు చట్టరిత నేరం అని తెలిసిన చట్టానికి విరుద్ధంగా బాల్య వివాహాలు చేసుకుంటే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ శివకుమార్ సూచించారు. మహమ్మద్ నగర్ మండలంలోని ఓ వ్యక్తి బాల్య వివాహం చేసుకున్నాడు. ఎస్ ఐ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మగ్దుంపూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అదే గ్రామానికి చెందిన మైనర్ బాలికను బలవంతంగా పెళ్లి చేసుకున్నాడు. గురువారం ఫిర్యాదు రావడంతో దర్యాప్తు చేపట్టి వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు. ఎవరైనా బాల్య వివాహాలకు పాల్పడితే వారిపై శాఖపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## అంగన్వాడి
# కార్యకర్తలను ముందస్తుగా అరెస్ట్



**మోర్తాడ్ సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)** అంగన్వాడి సమస్యల పైన హైదరాబాదులో సచివాలయం ముందు ధర్నా ఉన్నందుకు ముందస్తుగా అంగన్వాడి కార్యకర్తలను గురువారం పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు దేవాగంగు మోర్తాడ్ అంగన్వాడి నాయకురాలు జ్యోతి మాట్లాడుతూ అంగన్వాడి సమస్యలపై ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ సచివాలయంలో అంగన్వాడి సమస్యలపై ధర్నాకు వెళ్లడం తప్ప పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం బాధాకరమని అన్నారు.

# నాగపూర్‌లో స్వచ్ఛతా హీ సేవ





**కమ్మర్ పల్లి సెప్టెంబర్ 25,(ప్రజా జ్యోతి).** కమ్మర్‌పల్లి మండలం నాగపూర్ గ్రామం లో గురువారం రోజున స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఏక్ దిన్, ఏక్ ఘంటా, ఏక్ సాథ్, శ్రమదాన్ కార్యక్రమాన్ని గ్రామ కార్యదర్శి కే.సంధ్య నిర్వహించారు. ఉదయం 8 గంటల నుండి 9గంటల వరకు శ్రమ దానం చేశారు.మురికి కాల్వ లను, పిచ్చి మొక్కలు, రోడ్డు లను శుభ్రం చేశారు. సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొని స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు.

## తెలంగాణ నూతన మద్యం పాలసీ







**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 25. (ప్రజాజ్యోతి)** (2025–27 )లో భాగంగా జిల్లాలో 49 మద్యం షాపుల నిర్వహణకు ఎస్సీ, ఎస్టీ మరియు బిసి గౌడ కులస్తుల రిజర్వేషన్ ఎంపిక కొరకు గురువారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఆధ్వర్యంలో వీడియోగ్రఫీ మధ్య జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ, ఎస్టీ అభివృద్ధి శాఖ మరియు బీసీ అభివృద్ధి శాఖల అధికారుల సమక్షంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ వారు డ్రా నిర్వహించారు. జిల్లాలో మొత్తం 49 మద్యం దుకాణాలు ఉండగా వాటిలో 05. ఎస్సీ సామాజిక వర్గానికి, 02. ఎస్టీ సామజిక వర్గానికి మరియు 07. బిసి గౌడ కులాలకు లాటరీ ద్వారా మద్యం షాపులను ఎంపిక చేసి వాటి ఆమోదానికి రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కమిషనర్ కు పంపిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్, జిల్లా ఎక్సైజ్ సూపరింటిండెంట్ హనుమంతరావు, జిల్లా ఎస్సీ అభివృద్ధిశాఖ అధికారి వెంకటేష్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జయరాజ్, జిల్లా ఎస్టీ అభివృద్ధి అధికారి సతీష్ మరియు ఎక్సైజ్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందూర్‌లో బతుకమ్మ సందడి

- ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థినులు
- భావితరాలకు అందించే గొప్ప సంస్కృతి బతుకమ్మ






**సిద్దిపేట అర్బన్ సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి)** నిత్యం కంప్యూటర్లతో కుస్తీ పట్టే ఇంజినీరింగ్ విద్యార్థినిలు బతుకమ్మ ఆటా పాటలతో హోరెత్తించారు. కోలాటం ఆడుతూ సందడి చేశారు. ఆధునిక వస్త్రధారణపై మక్కువ చూపే యువతులు సాంప్రదాయ దుస్తుల్లో తళుక్కుమన్నారు. ఇందూరు ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం నిర్వహించిన బతుకమ్మ వేడుక ఉత్సాహ భరిత వాతావరణంలో కొనసాగింది. విద్యార్థినిలు చీరెలు, పరికిణీలు ధరించి తెలంగాణ సాంప్రదాయానికి పెద్దపీట వేస్తూ ఇందూరు కళాశాలలో విద్యార్థినులు బతుకమ్మ వేడుకలో మునిగితేలారు. బతుకమ్మ పాటలకు అనుగుణంగా లయబద్ధంగా చేతులు కదుపుతూ కేరింతలు కొట్టారు. మహిళా ఉద్యోగులు కూడా వీరితో జతకట్టారు. కోలాటం కూడా ఆడడంతో కళాశాల ఆవరణ సందడిగా మారింది. ఈ సందర్భంగా డాక్టర్ విపి రాజు ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పువ్వులను బతుకమ్మ లా పేర్చి పూవులను పూజించే సాంప్రదాయం మన దేశంలో మన తెలంగాణ తప్ప ఎక్కడ లేదని అన్నారు. బతుకమ్మ పండుగ సంస్కృతి సంస్కృతి విషయాలన్నీ పిల్లలకు తెలియజేస్తూ మన కళాశాల యందు బతుకమ్మ సంబరాలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి పి రాజు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బెనర్జీ, పి ఆర్ ఓ బొడ్డు రఘు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ బి. జయ శ్రీ, చైతన్య, కిరణ్మై, మానస, శ్రీలత, అపర్ణ, చైతన్య భవాని, ప్రియాంక, త్రివేణి వివిధ డిపార్ట్మెంట్ హెచ్వోడీస్, టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ మెంబర్స్, బీటెక్, డిప్లొమా ఎంబీఏ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక సాహిత్య సామాజిక సేవల్లో కృషి చేయాలి



**కొమురవెల్లి, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):** మండలంలోని అయినాపూర్ గ్రామంలోని రావిచెట్టు హనుమాన్ గుడిలో శ్రీరామ భజన మండలి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఆధ్యాత్మిక సన్మాన కార్యక్రమంలో పలువురు ఆధ్యాత్మికవేత్తలు, భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక, సాహిత్య, సామాజిక, కళా సేవల్లో భక్తులు చురుకుగా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ప్రముఖ పద్యకవి డా. బి. వెంకట్ మాట్లాడుతూ రామాయణం రసామృత కావ్యం, అది భక్తికి ఆధ్యాత్మిక శోభను ప్రసాదిస్తుంది అని పేర్కొన్నారు. పిఆర్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కాయిత నరసింహారెడ్డి మాట్లాడుతూ భజనల ద్వారా మనసుకు ప్రశాంతత కలుగుతుందని, విశాలమైన ఆధ్యాత్మిక భావనలు పెంపొందుతాయని అభిప్రాయపడ్డారు. కట్ట మైసమ్మ గుడి చైర్మన్ సంపత్ మాట్లాడుతూ భక్తి చైతన్యం కలిగితే దుర్గామాత కరుణాకటాక్షాలు లభిస్తాయని, సామాజిక సమస్యలు దూరమవుతాయని వివరించారు. హనుమాన్ భక్తులు మాట్లాడుతూ నవవిధ భక్తి మార్గాల్లో హనుమంతుని కీర్తించాలని, "జై శ్రీరామ్" నినాదంతో శ్రీరాముడిని స్మరించాలని సూచించారు.

**కవికి విశిష్ట సేవారత్న బిరుదు**

ఈ సందర్భంగా అయినాపూర్‌కు చెందిన ఆధ్యాత్మికవేత్త, ప్రముఖ పద్యకవి డా. బి. వెంకట్ గారిని "విశిష్ట సేవా రత్న" బిరుదుతో శ్రీరామ భజన మండలి వారు శాలువా, మెమెంటోతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా బుడిగె గంగమ్మ, రామయ్య, కిష్టయ్య స్మారకార్థం పలువురు భజన భక్తులను కూడా సన్మానించారు. కార్యక్రమంలో వి. నారాయణ, గురుస్వామి రాంరెడ్డి, కానుగుల మల్లయ్య, పెద్ద గోపాల్ రెడ్డి, ఊడెం పులిందర్ రెడ్డి, తిరుమల వెంకటరమణ, జైన నరేశ్, జె. వెంకట్ రెడ్డి, బూరుగు స్వామి, కుక్కల సత్యం, కమ్మరి బాలనర్సయ్య, బట్టు బాలకిషన్, టి. కనకయ్య, చెన్నూరి భిక్షపతి, బరిగె కిష్టయ్య, హెల్పర్ నర్సింలు, టి. వివేక్, పి. ఉదయ్, లోకేశ్, బి. త్రినాథ్, ఏనుగుల రాములు తదితరులు పాల్గొన్నారు.

# అంత్యోదయ సిద్ధాంతం దేశానికి స్ఫూర్తిదాయకం అన్న గొప్ప వ్యక్తి

- మానవతావాదం అనే రాజకీయ తత్వాన్ని రూపొందించిన గొప్ప వ్యక్తి దీన్ దయాల్
- ఘనంగా దీన్ దయాల్ జయంతి వేడుకలు – తాజా మాజీ కౌన్సిలర్ మట్ట మల్లారెడ్డి



**దుబ్బాక ప్రతినిధి , సెప్టెంబర్ 25( ప్రజా జ్యోతి)** అంత్యోదయ సిద్ధాంతం దేశానికి స్ఫూర్తిదాయకమని అని చాటి చెప్పిన గొప్ప వ్యక్తి దీన్ దయాల్ అని తాజా మాజీ కౌన్సిలర్ మట్ట మల్లారెడ్డి అన్నారు. గురువారం రోజున దుబ్బాక ఎంపీ రఘునందన్ రావు కార్యాలయంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ గారి జయంతి సందర్భంగా బీజేపీ జిల్లా నాయకులు కిష్టమ్మ గారి సుభాష్ రెడ్డి తో కలిసి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారతీయ జనసంఘ్‌కు సిద్ధాంతాలు లేవన్నవారి నోర్లు మూయించడానికి ఏకాత్మతా మానవతా వాదం అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడని, అట్టడుగున పడివున్న మానవుడు ఐహిక సుఖంతో వర్ధిల్లి, ఆధ్యాత్మిక దృష్టితో మానవసేవ చేయడమే సరైన జీవిత విధానమని అందులో వాదించాడన్నారు. ప్రతి మానవుడి శరీరం, మనస్సు, తెలివితేటలు, ఆత్మ యొక్క ఏకకాల సమగ్ర కార్యక్రమాన్ని సూచించే సమగ్ర మానవతావాదం అనే రాజకీయ తత్వాన్ని దీన దయాళ్ ఉపాధ్యాయ రూపొందించారన్నారు. భారతీయ రాజకీయాలు మన ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలలో పాతుకుపోలేదని ఆయన అభిప్రాయపడ్డారని, దీన దయాళ్ ఉపాధ్యాయ ప్రకారం, భారతీయ ఆలోచన యొక్క పెరుగుదలకు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విషయానికి వస్తే, దానిని స్వీకరించాలని ఆయన కోరుకున్నారన్నారు. కానీ అది భారతీయ అవసరాలకు తగినట్లుగా ఉండాలని చెప్పేవాడని ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దిశా బోర్డు మెంబర్ సుంకోజు ప్రవీణ్ కుమార్ , బిజెపి నాయకులు గాజుల భాస్కర్, కిష్టమ్మ గారి రమేష్ రెడ్డి , ఆకుల నరేష్ , భరత్ చారి , నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు దుబ్బాకలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్

- విద్యార్థుల తల్లిదండ్రులతో జూనియర్ కళాశాలలో మీటింగ్
- కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ వెల్లడి



**దుబ్బాక , సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)** దుబ్బాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో శుక్రవారం నాడు సమావేశం ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ పి. లక్ష్మీనారాయణ తెలిపారు. ఇంటర్మీడియట్ కమిషనర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను కళాశాలలో శుక్రవారం ఉదయం 10- 30 గంటలకు ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సమావేశానికి విచ్చేసి, తమ విలువైన సూచనలు, సలహాలు ఇవ్వాలని ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ కోరారు.

# నేనున్నాను ఆపదలో ఆపద్బాంధవుడు

- నేటి యువతకు ఆయన సేవే స్ఫూర్తి
- ప్రజాసేవే లక్ష్యంగా సాగుతున్న వంగ రాజేశ్వర్ రెడ్డి









**చిన్నకోడూరు సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి):** కష్టాలలో ఉన్న తన ప్రజలకు సహాయం చేయాలనే తపన ఆయనది. సమాజంలోని ప్రతి ఒక్కరికీ అండగా నిలవాలని, అవసరమైన సమయంలో వారి కష్టసుఖాల్లో తోడుగా ఉండాలని కలలుకన్న ఒక వ్యక్తి ఎప్పుడూ సేవా కార్యక్రమాల పట్ల ముందంజలో ఉంటాడు. స్వార్థం లేకుండా, రాజకీయాలు, కులమత భేదాలు పక్కనపెట్టి సమాజంలో ప్రతి ఒక్కరికీ సహాయం అందించాలనే లక్ష్యంతో ఆయన నిరంతరం శ్రమిస్తున్నారు. ప్రముఖ వ్యాపారవేత్త, సమాజసేవకుడు వంగ రాజేశ్వర్ రెడ్డి. మానవతా విలువలు పెంచుతూ, ప్రజా సేవే పరమావధిగా భావిస్తూ సహాయహస్తం అందించడంలో ఎల్లప్పుడూ ముందుంటున్నారు వంగ రాజేశ్వర్ రెడ్డి. ఎక్కడైనా కష్టాలు, ఆపదలు ఎదురైనప్పుడు, వెంటనే స్పందించి సహాయం అందించడం ఆయన ప్రత్యేకత. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఆహారం, వైద్య సేవలు, విద్యా, ఇతర కారణాలకు ఆర్థిక సహాయం అందిస్తూ విభిన్న రంగాల్లో తన సేవలతో గుర్తింపు పొందుతున్నారు. ప్రజల సమస్యలను దగ్గరగా అర్థం చేసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న వంగ రాజేశ్వర్ రెడ్డి, సామాజిక సేవలో తనదైన ముద్ర వేస్తున్నారు. అవసరమున్నవారికి తోడ్పాటు అందించడం తన కర్తవ్యంగా భావిస్తున్న ఆయన సేవాభావం అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. యువత సమాజ మార్పుకు ప్రధాన శక్తి అని, అందరూ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని రాజేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రజలు ప్రశంసిస్తూ మా రాజన్న నిజమైన యూత్ ఐకాన్ అని యువత కొనియాడుతున్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన ధ్యేయమని చెబుతున్న ఆయన, "సేవే పరమ ధర్మం, అవసరంలో ఉన్నవారికి తోడుగా ఉండటం మన అందరి బాధ్యత" అని పేర్కొన్నారు. ఆయన తపన వల్ల అనేక కుటుంబాలు ఊరట పొందుతున్నాయని స్థానికులు అభినందిస్తున్నారు. యువతలో భక్తి భావం పెంపొందించడంతోపాటు గణేష్, అమ్మవారి నవరాత్రులలో ఆర్థిక, ఇతరత్రా సహాయాలను చందాల రూపంలో అందిస్తూ అందరూ ఒకే తాటిపై ఉండాలని కోరుతూ మానవ సేవే మాధవ సేవ అంటూ నిత్యం ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటున్న వంగ రాజేశ్వర్ రెడ్డి పేరు ప్రజల హృదయాలలో ఇప్పటికే నిలిచిపోయింది.

# రేపే సద్దుల బతుకమ్మ



**కొండపాక సెప్టెంబర్ 25( ప్రజా జ్యోతి)** తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన బతుకమ్మ పండుగ తెలంగాణ వ్యాప్తంగా తొమ్మిది రోజుల నాడు బతుకమ్మను సద్దుల బతుకమ్మగా ముగింపు చేస్తారు. కొండపాక మండల పరిధిలోని మండల కేంద్రమైన కొండపాక తో పాటు ధమక్క పెల్లిలో ఏడవ రోజుననే సద్దుల బతుకమ్మ జరుపుకుంటారు. ఈ సంవత్సరం శనివారం నాటికి 7 రోజులు ముగించుకొని సద్దుల బతుకమ్మను ఘనంగా నిర్వహించుకునేందుకు గ్రామస్తులు సన్నద్ధమైనారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం అనాది కాలము నుండి ఏడు రోజుల నాడు సద్దుల బతుకమ్మ నిర్వహిస్తున్నారన్నారు గ్రామము 7తో ముడివడి ఉన్నందున ఏడవ రోజును బతుకమ్మ పండుగగ నిర్వహిస్తారని తెలిపారు ఏడు రోజులపాటు చిన్న పెద్ద అంత కలిసి గ్రామ కూడలిలో బతుకమ్మలను ఆడిన గ్రామస్తులు ఏడవ రోజున పెద్ద బతుకమ్మలను చెరువు వద్ద బతకమ్మలను ఒకే దగ్గర ప్రతిష్టించి బతుకమ్మ ఆడతారు. అనంతరం స్థానిక చెరువులో నిమజ్జనం చేసి వెంట తెచ్చుకున్న ప్రసాదాన్ని పిండి వంటలను ఇరుగుపొరుగు తో పంచుకొని సద్దుల బతుకమ్మకు ముగింపు పలుకుతారు. స్థానిక చెరువు వద్ద గ్రామపంచాయతీ సిబ్బంది విద్యుత్ దీపాలతో అలంకరించారు. నిమజ్జనం చేసే చెరువు వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు

# శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో అంగరంగ వైభవంగా సామూహిక కుంకుమార్చన

- కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు





**మిరుదొడ్డి, సెప్టెంబర్ 25, ( ప్రజా జ్యోతి ) :** మిరుదొడ్డి మండల కేంద్రంలోని ప్రసిద్ధ రామాలయం ప్రాంగణంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా గురువారం నిర్వహించిన అమ్మవారి సామూహిక కుంకుమార్చన కార్యక్రమం అంగరంగ వైభవంగా సాగింది. ఆలయ పరిసరాలు భక్తుల నినాదాలతో మార్మోగాయి. మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారికి కుంకుమార్చన చేసి, శ్రద్ధాభక్తులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురోహితులు రాజ పున్నయ్య శర్మ, చంద్రశేఖర్ లు వేదమంత్రాల మధ్య మంగళహారతులు ఇవ్వగా భక్తులు తల్లిని దర్శించుకొని ఆశీర్వాదాలు పొందారు. మహిళలు సంప్రదాయ వేషధారణలో, తలపై కుంకుమ, పసుపు, ఆకులతో భక్తి శ్రద్ధలతో అమ్మవారిని పూజించడం విశేషంగా నిలిచింది. ఉత్సవాలను మరింత వైభవోపేతంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ, ఉత్సవ కమిటీ, స్థానిక గ్రామస్తులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయ ఆవరణ భక్తుల రాకతో కిక్కిరిసిపోయింది. కార్యక్రమం అనంతరం పాల్గొన్న వారికి ప్రసాదం పంపిణీ చేశారు. పతి ఏడాది జరిగే ఈ సామూహిక కుంకుమార్చన కార్యక్రమం మిడిదొడ్డి మండల పరిసరాల్లో విశేష ప్రాధాన్యం సంతరించుకుంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం కమిటీ అధ్యక్షులు గొల్ల విజయ్ మాట్లాడుతూ అమ్మవారి పూజ అనంతరం దాండియా, కోలాటం లాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు . ఈ సంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు లాటరీ ద్వారా రోజు పది చీరలను అందజేయడం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో వివిధ సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగనున్నాయని నిర్వాహకులు తెలిపారు. అమ్మవారి దయ ఉంటే అన్నీ ఉన్నట్లే కాబట్టి భక్తులు అమ్మవారిని దర్శించుకుని, మొక్కలు తీర్చుకోవాలన్నారు.

# సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను అందజేసిన నర్సాపూర్ ఎమ్మెల్యే

**కొల్చారం( ప్రజాజ్యోతి), సెప్టెంబర్ 25 :** ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ వరం లాంటిది అని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. కొల్చారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 25 మంది లబ్ధిదారులకు 6 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ నిధుల మంజూరిలో నిర్లక్ష్యం చేస్తుందని దింతో నిరుపేద ప్రజలు ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. ఇప్పుడు 20% వరకు సీఎంఆర్ఎఫ్ నిధులు రావడం లేదని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, మేఘమాల సంతోష్, మాజీ ఎంపీపీ మంజుల కాశీనాథ్, మండల శాఖ అధ్యక్షులు గౌరీ శంకర్ గుప్తా, టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ముత్యం గారి సంతోష్ కుమార్, రవి తేజ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వేమారెడ్డి మాజీ సర్పంచులు యాద గౌడ్, రాజా గౌడ్, యాదయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.



# రాజరాజేశ్వరుని కొమురవెల్లి మల్లన్నను దర్శించుకున్న స్వాములు



**కొల్చారం (ప్రజాజ్యోతి )సెప్టెంబర్ 25 :** మండల కేంద్రం కొల్చారంలో యువత ఆధ్యాత్మికం వైపు నడుస్తుంది. రంగంపేట ఆశ్రమ పిఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామివారి ఆశీస్సులతో కొల్చరం మండల యువత ఆధ్యాత్మికం వైపు నడుస్తుంది కుల్చారంలోని యువకులు దేవీ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని 11 రోజుల పాటు అమ్మవారి మాలలు ధరించి నవరాత్రులు దీక్షబూనారు ఇందులో భాగంగా గురువారం నాడు మాల ధరించిన భక్తులు దైవ దర్శనాలకై వేములవాడ రాజరాజేశ్వరుడు, సిద్ధిపేట జిల్లా కొండపాక లోని అష్టాదశ శక్తి పీఠాలు, కొమురవెల్లి మల్లికార్జున స్వామి, విద్యా సరస్వతి వర్గల్ దేవాలయాలను దర్శించుకున్నామని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జూలకంటి సంగమేశ్వర్ మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్థానిక శివాలయం వద్ద దుర్గామాత నవరాత్రుల పూజలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా మాలలు ధరించి దీక్షపూనమన్నారు. ఈ కార్యక్రమంలో గంగసాని రాజిరెడ్డి, పాల్వంచ రామకృష్ణ గౌడ్ పాలాట అశోక్ గౌడ్, శివకుమార్ గౌడ్ కుమ్మరి నాగరాజు పెద్దాపురం అశోక్ రమేష్ కృష్ణ నింగోళ్ల చెన్నయ్య ఆకుల సిద్ధిరాములు, ఎందుగుల కృష్ణ, చింతల రామనుజం, చౌరి గారి చిన్న రాములు, నింగోళ్ల లచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్

- ప్రతి విద్యార్థికి ఉజ్వలమైన భవిష్యత్తును అందించడం మా కళాశాల యొక్క ముఖ్య లక్ష్యం
- కళాశాల ప్రిన్సిపాల్ బి శ్రీనివాసులు



**వెల్దుర్తి ప్రజాజ్యోతి సెప్టెంబర్ 25** వెల్దుర్తి పట్టణంలోని శ్రీమతి రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ కమిషనర్ ఆదేశానుసారం కళాశాలలో 26 సెప్టెంబర్ శుక్రవారం ఉదయం 11 గంటలకు పేరెంట్స్ సమావేశం ఏర్పాటు చేయడం జరుగు తుందని కళాశాల ప్రిన్సిపాల్ బి శ్రీనివాసులు తెలిపారు. ఈ సమావేశంలో తల్లి ండ్రులకు విద్యార్థుల యొక్క అభివృద్ధి కోసం నిర్వహి స్తున్నామని, తల్లిదండ్రులు తప్ప కుండా సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి విద్యార్థికి ఉచిత, నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అలాగే పిల్లల విద్యా పురోగతి, వ్యక్తిత్వ వికాసం కొరకు కలిసి పని చేయడానికి మీ భాగస్వామ్యం అత్యంత అవసరమని, ప్రతి విద్యార్థి యొక్క తల్లిదండ్రులు పాల్గొని కళాశాల అభివృద్ధికి మీ సలహా సూచనలు అభిప్రాయాలను తెలియజేయాలనీ కోరారు. ముఖ్యంగా ప్రతి విద్యార్థికి ఉజ్వలమైన భవిష్యత్తును అందించడం మా కళాశాల యొక్క ముఖ్య లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## వేముకుంటలో అమ్మవారి అన్నప్రసాదంలో పాల్గొన్న మిరియాల ప్రీతం



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):** దేవి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా చందానగర్ డివిజన్ పరిధిలోని వేముకుంటలో ఏర్పాటు చేసిన అమ్మవారి నీ దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన మిర్యాల ప్రీతం. అదేవిధంగా భక్తులు ఏర్పాటుచేసిన అన్నప్రసాదం కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మిరియాల ప్రీతం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,అమ్మవారి అనుగ్రహం ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని, ప్రతి ఒక్కరికీ ఐశ్వర్యం, ఆయురారోగ్యం, శాంతి, సంతృప్తి లభించాలని మనసారా కోరుకుంటున్నాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సాయి, రాజన్, కన్నా, ప్రవీణ్, శ్రీకాంత్, రమేష్, సంగీత, కవితతో పాటు స్థానిక కాలనీవాసులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనతో నిజాంపేట్ కార్పొరేషన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం


– బిఆర్ఎస్ ఎల్పీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి) :** నిజాంపేట్ మున్సిపల్ కార్యాలయంలో నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని డివిజన్లు, కాలనీలలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంజీరా నీటి నిర్వహణ, బిల్లులు, వీధి దీపాల నిర్వహణ, సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజ్, చెరువుల అభివృద్ధి, వర్షపు నీటి కాలనీలలో నిలిచిపోవడం, నత్త నడకన సాగుతున్న బాచుపల్లి ఫ్లై ఓవర్ పనులతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మెల్యే అధికారులతో సమీక్షించారు. అనంతరం ఎమ్మెల్యేగారు మాట్లాడుతూ... గత పదకొండేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని అన్నీ డివిజన్లు, కాలనీలలో సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, మంజీరా నీటి సరఫరా, వీధి దీపాల ఏర్పాటుతో పాటు చెరువుల పునరుద్దరణకు కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో కూడా నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని అన్నీ ప్రాంతాలను అభివృద్ధి పరుస్తున్నారు. బాచుపల్లి ఫ్లై ఓవర్ పనులను త్వరితగతిన పూర్తిచేసి ట్రాఫిక్ రద్దీని తగ్గించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అంతేకాక మౌలిక వసతుల కల్పనలో భాగంగా టెండర్లు పూర్తయిన పనులను త్వరగా ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాల న్నారు. చెరువులు, పార్కుల సుందరీకరణ....చెరువుల సుందరీకరణలో భాగంగా నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని ఎనిమిది చెరువులకు 22 కోట్లు, ఐదు పార్కుల అభివృద్ధికి 10 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని ఈ పనులను త్వరితగతిన ప్రారంభించాలి. స్మశాన వాటికల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు... నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని స్మశాన వాటికల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అభివృద్ధి పరచాలి.దోమల నివారణ....నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని అన్నీ డివిజన్లలో పెరుగుతున్న దోమల వ్యాప్తిని నివారించేందుకు ఫాగింగ్ ను విధిగా నిర్వహించాలి.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ, ఎమ్మార్వో పూల్ సింగ్, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## దేశ వ్యాప్తంగా బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహనకు 'పింకాథాన్'

– 'జైడస్-పింకాథాన్' భాగస్వామ్యంతో మహిళల్లో ఆరోగ్య చైతన్యం
– జైడస్ ఎండీ డాక్టర్ శర్విల్ పటేల్,
పింకాథాన్ ఫౌండర్ మిలింద్ సోమన్




**హైదరాబాద్, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి) :** దేశ వ్యాప్తంగా బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు 'జైడస్-పింకాథాన్' భాగస్వామ్యంతో డిసెంబర్ 21న ముంబై పింకాథాన్ దేశ వ్యాప్తంగా జరగనుందని జైడస్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శర్విల్ పటేల్, పింకాథాన్ ఫౌండర్ మిలింద్ సోమన్ గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ బీకేసీ, ఎంఎంఆర్‌డిఏ గ్రౌండ్స్‌లో జరగబోయే ఈ రన్‌లో వేలాది మహిళలు పాల్గొననున్నట్లు చెప్పారు. మహిళల ఆరోగ్య చైతన్యం కోసం ఈ కార్యక్రమాన్ని జైడస్ లైఫ్‌సైన్సెస్, మహిళల అతిపెద్ద రన్‌గా పేరుగాంచిన పింకాథాన్‌తో కలసి చేపడుతోందన్నారు. 2025-26లో ముంబైతో పాటు బెంగళూరు, ఢిల్లీ, హైదరాబాద్, కోల్‌కతా, చెన్నై నగరాల్లో ఈ రన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. మొత్తం 30 వేల మందికి పైగా మహిళలు పాల్గొనే అవకాశం ఉందన్నారు. ముంబై ఎడిషన్‌లో 3కిమీ, 5కిమీ, 10కిమీతో పాటు 50కిమీ, 75కిమీ, 100కిమీ అల్ట్రా రన్స్, రీలే రన్‌లను కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి నెల మూడు నిమిషాల సెల్ఫ్ బ్రెస్ట్ ఎగ్జామ్ మహిళల ప్రాణాలను కాపాడగలదని, పింకాథాన్‌తో కలసి ఎక్కువమందిని చైతన్య పరచడమే తమ లక్ష్యం అన్నారు. మహిళలు తమ ఆరోగ్యాన్ని ప్రాధాన్యంగా తీసుకోవాలన్నారు. ఈ భాగస్వామ్యంతో మరింత పెద్ద స్థాయిలో అవగాహన కలిగించ గలుగుతున్నాం అన్నారు. భారత దేశంలో ప్రతి సంవత్సరం రెండు లక్షలకుపైగా మహిళలు బ్రెస్ట్ క్యాన్సర్ బారిన పడుతున్నారని తెలిపారు. ప్రతి ఎనిమిది నిమిషాలకు ఒక మహిళ మరణిస్తోందని గణాంకాలు చెబుతున్నాయని అన్నారు. ఆరంభ దశలో గుర్తిస్తే చికిత్స సాధ్యమని నిపుణులు స్పష్టం చేస్తున్నారని తెలిపారు. అక్టోబర్ బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన మాసంలో భాగంగా 'ఈజియెస్ట్ ఎగ్జామ్' రెండో ఎడిషన్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. 'రెండు చేతులు, మూడు నిమిషాలు, ఒక సులభ పరీక్ష' అనే సందేశంతో ఈ ప్రచారం కొనసాగుతుందని తెలిపారు.

### ఉపాధ్యాయులు సున్నగంటి రాజు కుటుంబానికి
# పి.ఆర్.టి.యు సభ్యుల ఆర్థిక చేయూత




**పరిగి, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా పి.ఆర్.టి.యూ టియస్ పరిగి మీడియా కన్వీనర్ సున్నగంటి రాజు సెప్టెంబర్ 4న కాన్సర్ తో మరణించారు. వారి కుటుంబానికి ఉపాధ్యాయ లోకం మేమున్నామని మనో ధైర్యాన్ని కల్పిస్తూ ఆర్థిక చేయూతగా పి.ఆర్.టి.యూ టియస్ క్రియాశీల సభ్యత్వం ఇన్సూరెన్సు మొత్తంఒక లక్ష రూపాయలు దానితో బాటు పరిగి, పూడూర్, బొంరాస్ పేట్, దోమ మండలాల ఉపాధ్యాయులు కలిసి 250,000 రెండు లక్షల యాభై వేయిల రూపాయలు మొత్తము 3.50000 మూడు లక్షల యాభై వేల రూపాయలు జిల్లా అధ్యక్షులు చంద్ర శేఖర్, ప్రధానకార్యదర్శి అమర్ నాథ్ డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి హన్మంతు ముదిరాజ్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పరిగి బుగ్గయ్య, గౌరవ అధ్యక్షులు ఉస్మాన్ అలీ, రాకేష్, పూడూర్ మండల ఉపాధ్యాయులు శివ కుమార్, ప్రవీణ్ బొంరాస్ పేట్ మండల ఉపాధ్యాయులు అనిల్, శశిధర్, కులకచర్ల..బస్వరాజ్, దోమ.. కేశవులు, ప్రవీణ్ సింగ్, అలాగే దుద్యాల్..నరేందర్ వికారాబాద్.. శ్రీనివాస్, రాఘవేందర్, గౌరవ ప్రాథమిక సభ్యులు వివిధ మండలాల రాష్ట్ర బాధ్యులు, జిల్లా బాధ్యులు మండల బాధ్యులు సంఘ అభిమానులు తదితరులు పాల్గొని ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందించారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మండల బాధ్యులు మాట్లాడుతూ సున్నగంటి రాజు సంఘ కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ ఉండేవారని, వారి కుటుంబానికి చేయూతగా పి.ఆర్.టి.యు కుటుంబ సభ్యులు చేయూతనివ్వడం అభినందనీయం అన్నారు. అదేవిధంగా వారి కుటుంబ సభ్యునికి త్వరగా కారుణ్య నియామక కింద ఉద్యోగం త్వరగా ఇప్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యంతో కూడిన భరోసానిచ్చారు. ఆర్థిక చేయూతను అందించిన ప్రతి ఉపాధ్యాయునికి అందుకు సహకరించిన మండల బాధ్యులకు జిల్లా శాఖ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

## కొడంగల్‌లో కూల్చిన దర్గాను యధా స్థానంలో ఏర్పాటు చేయాలి



– బిఆర్ఎస్ మైనారిటీ నాయకులు
– మైనార్టీలను కలవడానికి వెళ్లిన మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి
– నరేందర్ రెడ్డి అరెస్టు చేసి దోమ పోలీస్ స్టేషన్‌కు తరలింపు
– దోమలో మహేష్ రెడ్డి, మీర్ మహేమూద్ అలీ, బిఆర్ఎస్ నాయకులు అరెస్టు చేన్గోముల్ పి.యస్ కు తరలింపు




**పరిగి, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి) :** కోడంగల్ పట్టణంలోని కోస్గి రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా దర్గా, స్మశాన వాటికలను తొలగించడం లో కాంగ్రెస్ ప్రభుత్వం తొందరపాటు చర్యగా పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. గురువారం కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అలాగే మాజీ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఇబ్రహీం ఇసాక్ కొడంగల్ మైనారిటీ నాయకులను కలవడానికి వెళ్లిన నేపథ్యంలో కొడంగల్ పోలీసులు వారిని అరెస్ట్ చేసి మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి దోమ పోలీస్ స్టేషన్ కు మాజీ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఇబ్రహీం ఇసాక్ పరిగి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సమాచారం అందిని వెంటనే పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తోపాటు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మీర్ మహేమూద్ అలీ, ప్రవీణ్ కుమార్ రెడ్డి, సురేందర్ మాజీ కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీ తోపాటు బిఆర్ఎస్ నాయకులు దోమ పోలీస్ స్టేషన్ కు బయలుదేరి పట్నం నరేందర్ ని కలిసారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీ లకు ద్రోహం చేస్తూ ఇప్పుడు దౌర్జన్యానికి దిగిందని, ఈ ప్రభుత్వంలో ప్రజలు అన్ని వర్గాల ప్రజలు అన్ని విధాలుగా బాధలు ఎదుర్కొంటున్నారని, అన్నారు. లగచర్ల లో గిరిజనులపై కక్ష పెట్టుకొని సీయం రేవంత్ రెడ్డి వారిని జైలుకి పంపించాడని గుర్తు చేశారు. అదేవిధంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మీర్ మహేమూద్ అలీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధికి మైనార్టీలు వ్యతిరేకం కాదని దర్గాతో పాటు స్మశానవాటికలను తొలగించడం సరైంది కాదన్నారు, తొలగించిన దర్గాను, యధా స్థానంలో ఉండే విధంగా చూడాలన్నారు,

ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం ఆలోచించి యధా స్థానంలో దర్గాను, ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అవుతున్న ఒక్క ముస్లిం మంత్రి నియమించపోవడం శోచనీయం అని, అది డిల్లీ లో అధికారంలో వున్న పెద్దలకు సంతోష పెట్టడానికే అని అన్నారు. కొడంగల్ తన స్వంత నియోజకవర్గంలో రోడ్డు విస్తారణ సాకుతో దాదాపు 500 సంవత్సరా మూడు ముస్లిం స్మశాన వాటికలను అలాగే రెండు మెహబూబ్ సుభాని దర్గలను ముఖ్యమంత్రి ఆదేశంతో అర్ధరాత్రి రెండు గంటల సమయంలో కూల్చడంతో ముస్లింల మనోభావాలను దెబ్బతీశారని, దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని మైనార్టీ నాయకులు మీర్ మహేమూద్ అలీ అన్నారు, అనంతరం సీయం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలతో ధర్నా నిర్వహించడంతో దోమ పోలీసులు పరిగి బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి చెన్గోముల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి వర్గం వారు ఇబ్బందులు ఎదుర్కొంటన్నారని అక్రమ అరెస్టులతో భయపడదు లేదని హక్కులను కాపాడుకునే వరకు ప్రభుత్వం పై పోరాటం సాగుతుందని మైనార్టీల నాయకులు తెలిపారు.

## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి కలిసి వినతిపత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి మున్సిపాలిటీ లో మొగుళ్ళ కుంట చెరువు నుండి ఊర చెరువు నుండి పాక్ సాగర్ కి నాళా లేకపోవడం వాళ్ళ వర్షానికి అక్కడున్న పరిసరప్రాంతాలు ముంపునకు గురై ప్రజలు తీవ్రయిబ్బందులు పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కలిసి వినతిపత్రం అందజేస్తూ ఆపర్ణ పార్క్, గణనంద, ఆదిత్య పార్క్, నూజివీడు సీడ్స్ మరియు పరిసర ప్రాంతాల సమస్యను అతిత్వరగా పరిష్కరించాలని కోరడం జరిగింది..అనంతరం కూన శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో నెలకొన్న పలు సమస్యలను కూడ పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోరారు..మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అడిగిన వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి.. సంబంధిత అధికారులకు ఆదేశాలు జరిచేశారు..ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పాటు కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్ పాల్గొన్నారు.

## భారతదేశంలో గుండె ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరం



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):** వరల్డ్ హార్ట్ డే 2025 రాబోతోంది. కానీ భారతదేశంలో గుండె ఆరోగ్యం పరిస్థితి ఇంకా ఆందోళనకరంగానే ఉంది. అవగాహన కార్యక్రమాలు ఎన్నో జరిగినా, గుండెజబ్బుల సంఖ్య తగ్గడం లేదు.అసలు ప్రశ్న మనకు ఏ అలవాట్లు గుండెను కాపాడతాయో తెలుసు. కానీ వాటిని మనం ప్రతిరోజూ ఆచరిస్తున్నామా?దేశంలోని ప్రముఖ కార్డియాలజిస్టులు చెబుతున్నది ఏమిటంటే, సమాచారం అందరికీ ఉంది కానీ ఆచరణలో మాత్రం లోటు ఉంది. కూర్చున్న పనులు, అధిక ఒత్తిడి, ప్రాసెస్ చేసిన ఆహారాలపై ఆధారపడటం, పొగాకు వినియోగం ఇవన్నీ కలిపి పరిస్థితిని మరింత దిగజార్చుతున్నాయి.ఒకప్పుడు పెద్దవారిలో మాత్రమే కనిపించిన హార్ట్ అటాక్స్ ఇప్పుడు 40 ఏళ్లలోపు వారినీ దాటవేయడం లేదు.వరల్డ్ హార్ట్ డే కేవలం క్యాలెండర్‌లోని తేదీ మాత్రమే కాదు, అది మన చేతుల్లోనే ఉన్న నివారణకు గుర్తు,అంటున్నారు డాక్టర్ ఎం. రామకృష్ణ రెడ్డి, ఎమ్‌డి డీఎమ్ కార్డియో,శ్రీరామ్ హార్ట్ సెంటర్, హనుమకొండ. "సమస్య సమాచారం లోపం కాదు, ఆచరణ లోపం. సరిగా తినడం, క్రమం తప్పని వ్యాయామం, మంచి నిద్ర, ఒత్తిడిని నియంత్రించడం,పొగ త్రాగకపోవడం ఇవన్నీ పనిచేస్తాయని మనందరికీ తెలుసు. కానీ ఎక్కువమంది మార్పులు చేయడాన్ని ఆరోగ్య సమస్య వచ్చేవరకు వాయిదా వేస్తారు. ప్రతి మిస్సైన చెకప్, ప్రతి అదనపు జంక్ ఫుడ్ ప్యాకెట్, ప్రతి సిగరెట్ చివరికి గుండెపోటుకు దారితీస్తుంది.

భారత యువత ఐసీయూలలో పడకూడదంటే హార్ట్ హెల్త్ ప్రోటోకాల్స్‌ను ప్రతిరోజూ ఆచరించాలి, అది ఒక్కరోజు జరిగే క్యాంపెయిన్ కాదు."

పరిశోధనలు చూపుతున్నాయి – తాజా పండ్లు, కూరగాయలు, ధాన్యాలు, గింజలు, లీన్ ప్రోటీన్లు ఎక్కువగా తినడం గుండెను బలపరుస్తుంది. కానీ ఉప్పు, చక్కెర, ట్రాన్స్‌ఫ్యాట్స్ అధికంగా ఉన్న ప్రాసెస్ చేసిన ఆహారాలు రక్తపోటు, ఊబకాయం, మధుమేహం లాంటి ప్రధాన కారణాలవుతున్నాయి. వ్యాయామం కూడా తప్పనిసరి. వారానికి కనీసం 150 నిమిషాలు మితమైన వ్యాయామం చేయాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతుంది. కానీ భారతదేశంలో ఒక్క నలుగురిలో ఒకరే ఈ లక్ష్యం చేరుకుంటున్నారు. పనిభారం, వాహనాలపై ఆధారపడటం, మొబైల్ స్క్రీన్ సమయం పెరగడం వల్ల శారీరక చలనం లేకపోవడం మరో "సైలెంట్ కిల్లర్"గా మారింది. నిద్ర, ఒత్తిడి నియంత్రణను తేలికగా తీసుకోవడం కూడా ప్రమాదకరం. తగినంత విశ్రాంతి లేకపోవడం, నిరంతర ఒత్తిడి శరీరంలో రక్తపోటును పెంచి, హార్మోన్ సమతుల్యతను దెబ్బతీస్తుంది. యోగా, ధ్యానం, శ్వాస వ్యాయామాలు లేదా క్రమబద్ధమైన నిద్రపట్టిక గుండె ఆరోగ్యాన్ని రక్షిస్తాయి. కానీ చాలా మందికి పనిభారం, ఆందోళన ఇవన్నీ మొదటి ప్రాధాన్యతగా ఉంటాయి.

ఇంకా ఎక్కువగా నిర్లక్ష్యం చేయబడుతున్నది – క్రమం తప్పని ఆరోగ్య పరీక్షలు. రక్తపోటు, కొలెస్ట్రాల్, చక్కెర స్థాయిలను సమయానికి తనిఖీ చేస్తే ముందుగానే ప్రమాదాన్ని అడ్డుకోవచ్చు. కానీ చాలా మంది లక్షణాలు కనిపించే వరకు వెయిట్ చేస్తారు. అప్పటికే విలువైన సమయం వృథా అవుతుంది.

పొగాకు, మద్యం – గుండెకు అతిపెద్ద శత్రువులు. అయినప్పటికీ భారతదేశంలో ఇవి విస్తృతంగానే కొనసాగుతున్నాయి. ధూమపానం పూర్తిగా మానేయడం, మద్యాన్ని పరిమితం చేయడం గుండెజబ్బుల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

## ఏసీబీ అధికారులకు చిక్కిన అవినీతి చేప

– మోమిన్‌పేట్ మండలం ప్రజల్లో విస్తృత చర్చనీయాంశంగా మారిన ఈ అవినీతి ఘటన, అవినీతి వ్యతిరేక చర్యలకు మరో మైలురాయిగా నిలిచింది. – అవినీతి వ్యవహారం బహిర్గతం



**మోమిన్ పెట్ సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి) :** వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండలంలో వ్యవసాయ శాఖ అధికారిగా పనిచేస్తున్న జయశంకర్ రూ.50,000 లంచం స్వీకరిస్తూ అవినీతి నిరోధక శాఖ అధికారుల చేత రంగేహస్తం పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళితేఃమోమిన్‌పేట్ మండలానికి చెందిన ఒక ఎరువుల దుకాణ యజమాని నుండి ఫర్టిలైజర్ షాప్ లైసెన్స్‌కి అనుమతి మంజూరుకు మొత్తం రూ.1 లక్ష 70 వేల లంచం డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. దాంతో బాధితుడు ఏసీబీ అధికారులను సంప్రదించగా, వికారాబాద్ ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఏర్పాటుతో ఉచ్చుపన్నింది. ప్రణాళిక ప్రకారం, ఫిర్యాదుదారు ఇచ్చిన సంకేతం మేరకు, బుధవారం నాడు జయశంకర్ రూ.50,000 స్వీకరిస్తున్న సమయంలో ఏసీబీ అధికారులు దాడి చేసి అరెస్ట్ చేశారు. ఆ సమయంలో లంచం రూపాయలు ఆయన వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నారు. ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి, తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు డీఎస్పీ ఆనంద్ కుమార్ వెల్లడించారు. ఈ సంఘటనతో స్థానిక రైతు సంఘాలు మరియు ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వ అధికారులు పారదర్శకంగా పనిచేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పించాలి



**మోమిన్ పెట్ సెప్టెంబర్ 25( ప్రజాజ్యోతి) :** మోమిన్ పెట్ సొసైటీ చైర్మన్ బండ విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారము నాడు మోమిన్ పేట్ మండల పరిధిలోని టేకులపల్లి గ్రామంలో ని రైతు వేదికలో స్వచ్ఛతపై ప్రజలకు ప్రతిజ్ఞ చేయించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వచ్ఛ తెలంగాణ ధ్యేయంగా గ్రామ ప్రగతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాలలో స్వచ్ఛత అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతీ ఒక్కరు బాగస్వాములు కావాలన్నారు. గ్రామ ప్రగతి ద్వారా టేకులపల్లి గ్రామాన్ని వందశాతం స్వచ్ఛతను సాధించాల న్నారు. తడి, పొడి, హానికరమైన చెత్తను విభజించి చెత్త సేకరణ వాహనాలకు అందించాలన్నారు. ఎవరైనా చెత్తను బయట వేస్తే జరిమానా విధిస్తామన్నారు. గ్రామాల్లో యువత ముందుకు వచ్చి మరి ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. గ్రామాల్లో ఎప్పటికప్పుడు రోడ్లు మురుగు కాలువలు మంచినీటి ట్యాంకుల వద్ద బ్లీచింగ్ పౌడర్ చల్లి ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాధవి. కారోబార్ నరసింహులు. అంగన్వాడి ఆశ వర్కర్లు. పంచాయితీ సిబ్బంది గ్రామస్తులు. పాల్గొన్నారు

## రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి
గంటి సురేష్ కుమార్



**కోడంగల్ సెప్టెంబర్ 25 ప్రజాజ్యోతి :** వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్ డిమాండ్ చేశారు, గురువారం కోడంగల్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలోని రైతులు కష్టపడి పంటలకు పెట్టుబడి పెట్టి పంట పండించి చేతికి వస్తదని ఆశతో ఉన్న రైతులకు వర్షాలతో నిరాశే మిగిలిందని అన్నారు, ఏ పంటలు వర్షానికి దెబ్బతిన్నాయో ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా సమాచారం తీసుకుని జిల్లా వ్యాప్తంగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు,ఇప్పటికైనా సంబంధిత అధికారులు సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలని డిమాండ్ చేశారు.

## నిరంతరం ప్రజా సమస్యల పరిష్కానికి కృషి

: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్‌లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ నియోజకవర్గానికి చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, నాయకులు పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు వారు సానుకూలంగా స్పందించారు. వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. గౌరవనీయులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు..

## ముక్తా మహబూబ్ పేట్ గ్రామస్తులకు తుకమ్మ నిమజ్జనానికి ఏర్పాట్లు



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):** మియాపూర్ డివిజన్ లోని ముక్తా మహబూబ్ పేట్ గ్రామ వాసులకు బతుకమ్మ లు నిమజ్జనం చేయడానికి వీలు లేకుండా ఇరిగేషన్ అధికారులు చెరువును తవ్వేయడంతో గ్రామస్థులు చందానగర్ సర్కిల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన డిప్యూటీ కమిషనర్ శశిరేఖ ఇంజనీరింగ్ విభాగం అధికారులను ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు గురువారం చెరువును సందర్శించి గ్రామస్తులతో చర్చించారు. చెరువు కట్టపై నుండి నిమజ్జనం చేయడానికి, మహిళలు ఇబ్బందులు పడకుండా తగిన ఏర్పాట్లు చేస్తామని ఏ ఈ సంతోష్ తెలిపాడు.ఈ కార్యక్రమంలో నాగులు గౌడ్, ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, మాణిక్ రావు, గుండె గణేష్ ముదిరాజ్, జే. శ్రీను, వినోద్, విజేందర్ పి.బసవ శివ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్ ను కలిసిన తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం జిల్లా ఇంచార్జీ సంజయ్ రెడ్డి



జగిత్యాల,సెప్టెంబర్ 25,ప్రజాజ్యోతి

జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్ ను రూరల్ పోలీస్ స్టేషన్లో తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా ఇంచార్జీ ఆకుల సంజయ్ రెడ్డి లిసినట్టు తెలిపారు. జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్ తో క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ 2010 గురించి చర్చించినట్టు తెలిపారు.

## నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

జగిత్యాల,సెప్టెంబర్ 25,ప్రజాజ్యోతి

జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి గ్రామంలో 20 లక్షల నిధులతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన



జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి, డిఈ మిలింద్,ఎంపిఓ రవిబాబు, ఎంఈఓ గంగాధర్,మాజీ ఏఎంసీ చైర్మన్లు కొలుగురి దామోదర్ రావు, నక్కల రాధా రవీందర్ రెడ్డి,మాజీ పాక్స్ చైర్మన్ సదాశివ రావు,మాజీ సర్పంచ్లు బాలముకుందాం బుర్ర ప్రవీణ్ మాజీ ఎంపిటిసి శంకర్ మాజీ ఉపసర్పంచ్ రమ్యశ్రీ రాజగోపాల్ రావు నాయకులు అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టి.యు.డబ్ల్యు.జే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు

మెట్ పల్లి, సెప్టెంబర్ 25, ప్రజా జ్యోతి :

టీయూడబ్ల్యూజే(ఐజేయు) జగిత్యాల జిల్లా అధ్యక్షులు చీటీ శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు మెట్ పల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు



బూరం సంజీవ్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్, ఉపాధ్యక్షులు జంగం విజయ్, సాజిద్ పాషా, గౌరవ అధ్యక్షులు మాసుల ప్రవీణ్ , గౌరవ సలహాదారులు దాసం కిషన్, క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, పింజరి శివ,ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పోనగాని మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, ముత్యాల రమేష్ , ఎండి అఫ్రోజ్,బాసెట్టి హరీష్ ,విజయసాగర్, సభ్యులు ఆగ సురేష్, బొల్లం రాజు,ఆదిల్ పాషా, ఏసమేని గణేష్, ఎండి అభిద్, ఓంకార్ శ్రీనివాస్, రాజశేఖర్, అమ్ముల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా కేంద్రంలో డాక్టర్ వి.ఆర్. కె. కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో వరల్డ్ ఫార్మసిస్ట్స్ డే సందర్భంగా ర్యాలీ

జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 25,ప్రజాజ్యోతి

వరల్డ్ ఫార్మసిస్ట్స్ డే సందర్భంగా డాక్టర్ షా ఆలం రసూల్ ఖాన్ చైర్మన్ డాక్టర్ వి ఆర్ కే ఎడ్యుకేషనల్ సొసైటీ హైదరాబాద్ ఆదేశాల మేరకు ప్రొఫెసర్ డాక్టర్ దండు రామకృష్ణ డైరెక్టర్, ప్రొఫెసర్ డాక్టర్ శశిధర్ కో ఆర్డినేటర్ సహకారంతో ప్రొఫెసర్ డాక్టర్ పరమేశ్వర్ ప్రిన్సిపల్, మీర్ కాజిమ్ అలీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పర్యవేక్షణలో డాక్టర్ వి ఆర్ కే కాలేజ్ ఆఫ్ ఫార్మసీ జగిత్యాల విద్యార్థులు ఉపాధ్యాయులు ఆరోగ్య సంరక్షణలో ఫార్మసిస్టుల పాత్ర అనే అంశం పై అవగాహన ర్యాలీ జగిత్యాల లోని పాత బస్ స్టాండ్ నుండి కొత్త బస్ స్టాండ్ వరకు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమ ముఖ్య అతిథిగా జగిత్యాల డిఎస్పి రఘుచందర్ జెండా ఊపి ర్యాలీనీ ప్రారంభించారు.అనంతరం డిఎస్పి ఫార్మాసిస్టులందరికీ వరల్డ్ ఫార్మసిస్ట్స్ డే శుభాకాంక్షలు తెలియజేస్తూ విద్యార్థులు బాగా కష్టపడి గొప్ప ఫార్మసిస్టులుగా ఎదిగి ప్రపంచ స్థాయిలో సేవలు అందించాలని డాక్టర్ వి ఆర్ కె కాలేజ్ ఆఫ్ ఫార్మసీ జగిత్యాల పేరు ప్రతిష్టలను ప్రపంచ స్థాయిలో నిలబెట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం నిర్వహించిన యాజమాన్యానికి ప్రిన్సిపల్ కి, విద్యార్థులకు ఉపాధ్యాయులకు అభినందించారు.



## 150 కొట్టు – పొట్టేలు పట్టు... దసరాకి బంపర్ ఆఫర్

### జగిత్యాల జిల్లా సారంగాపూర్ లో బంపర్ ఆఫర్

జగిత్యాల టౌన్,సెప్టెంబర్25, ప్రజాజ్యోతిజి

తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద పండుగగా దసరాను జరుపుకుంటారు. అయితే సాధారణంగా ఈ పండుగలకు వివిధ వ్యాపార సంస్థలు అనగా బట్టల దుకాణాలతో పాటు మొబైల్ ఇతర వస్తువులను అమ్మే షాపింగ్ మాల్స్ భారీగా దసరాకు ఆఫర్లను పెడుతూ కస్టమర్లను ఆకర్షించడం అందరికీ తెలిసిందే. కానీ కొందరు యువకులు ఏమనుకున్నారో ఏమో కానీ మందు, మటన్ని కూడా ఆఫర్లలో ఇస్తే ఎలా ఉ ంటుందని ఆలోచన చేశారేమో దసరా లక్కీ డ్రా పేరుతో వివిధ గ్రామాల్లో మేక, మందు, నాటుకోడిని బహుమతులుగా పెట్టి ఒక్కో కూపన్కు వంద రూపాయలు ధర నిర్ణయించి దసరా బంపర్ లక్కీ డ్రా పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గతంలో ద్విచక్ర వాహనాలు, ప్రెజర్ కుక్కర్, ఇంట్లో వంట సామాగ్రిల కోసం కూపన్ ధరలు నిర్ణయించి లక్కీ డ్రాలు తీసేవారు.తాజాగా గ్రామాల్లో యువకులు మేక, మందు, నాటుకోడిల పేరుతో కూపన్ల ధర నిర్ణయించి లక్కీ డ్రాలు




ఏర్పాటు చేయడం స్థానికులను ముక్కున వేలేసుకునేలా చేస్తుంది. కొందరు పెద్దలు సంస్కృతి ఎటువైపు వెళుతుంది అని అంటుండగా మరికొందరు యువకులు ఇలాంటి ఆలోచనలు ఎలా వస్తాయి రా బాబు అంటూ నెట్టింట్లో కామెంట్లు చేస్తున్నారు. జగిత్యాల జిల్లా సారంగాపూర్ గ్రామానికి చెందిన తిరుపతి అనే వ్యక్తి దసరా పండుగ సందర్భంగా ఒక బంపర్ లక్కీ డ్రా పేరుతో రూ.150 కొట్టు.. మేకను పట్టు అంటూ లక్కీ డ్రా ప్రకటించాడు.మొదటి బహుమతిగా మేక, రెండో బహుమతిగా కాటన్ బీర్లు, మూడో బహుమతిగా ఫుల్ బాటిల్, నాలుగో బహుమతిగా నాటు కోళ్లు,ఐదో బహుమతిగా చీర అందించనున్నట్లు తెలిపారు. అక్టోబర్ 1న ఈ డ్రా తీయనున్నారు. ఈ ఆఫర్ ప్రజలను విశేషంగా ఆకర్షిస్తుంది.

## ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేసుకోవాలి

- **రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి**
- **కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
- **చందుర్తి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన**

రాజన్న సిరిసిల్లసెప్టెంబర్ – 25 (ప్రజా జ్యోతి)

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు ఇచ్చారు. చందుర్తి మండల కేంద్రం, కట్టలింగంపేట గ్రామాల్లో తుది దశకు చేరుకున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను క్షేత్ర స్థాయిలో కలెక్టర్ గురువారం పరిశీలించారు. చందుర్తి మండల కేంద్రంలో పోలిశెట్టి లక్ష్మీ, కట్టలింగంపేటలో పల్లికొండ మౌనిక, మారుపాక నర్సవ్వ, కొంక సృజన ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటుండగా వారితో కలెక్టర్ మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు దీపావళి లోగా పూర్తి చేసుకుని గృహ ప్రవేశం చేసుకోవాలని



సూచించారు.
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు క్యాప్చర్ చేస్తూ ఆన్ లైన్ లో నమోదు చేయాలని, లబ్ధిదారులకు ప్రభుత్వ తరఫు నుంచి ఆర్థిక సహాయం సకాలంలో అందేలా అధికారులు చూడాలని, పెండింగ్ ఉ ండకుండా జాగ్రత్త వహించాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తుందని, ఇసుక తీసుకెళ్ళేందుకు కూలీ, రవాణా చార్జీలు మాత్రమే లబ్ధిదారులు చెల్లించాల్సి ఉంటుందని, జిల్లాలో ఎక్కడైనా 1500 కంటే ఎక్కువ ట్రాక్టర్ ఇసుక సరఫరా కోసం వసూలు చేస్తే అధికారుల దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇసుక కోసం ఇబ్బందులు ఎదురైతే సంబంధిత తహసీల్దార్లను సంప్రదించాలని, లబ్ధిదారులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు.పర్యటనలో పిడి హౌసింగ్ శంకర్ రెడ్డి, హౌసింగ్ ఏఈ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మహిళకు వైద్య పరీక్షలు చేయాలి

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ –25 (ప్రజా జ్యోతి )

స్వస్థ్ నారి, సాశక్త్ పరివార్ అభియాన్ కింద జిల్లాలోని ప్రతి మహిళకు వైద్య పరీక్షలు చేయాలని కలెక్టర్ సందీప్



కుమార్ ఝా ఆదేశించారు. సెప్టెంబర్ 17 వ తేదీ నుంచి వచ్చే నెల 2 వ తేదీ వరకు కొనసాగనున్న స్వస్థ్ నారి, సాశక్త్ పరివార్ అభియాన్ లో భాగంగా చందుర్తి మండలం మూడపల్లి పల్లె దవాఖానలో గురువారం మహిళలకు వైద్య శిబిరం నిర్వహించగా, కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మహిళలకు వివిధ పరీక్షలు వైద్యులు, సిబ్బంది చేస్తుండగా ఆరా తీశారు.
కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ప్రతి రోజూ ప్రత్యేక వైద్య నిపుణులు ఆసుపత్రుల్లో అన్ని ఆరోగ్య పరీక్షలు చేస్తారని తెలిపారు. మహిళల్లో ఎక్కువగా కనిపించే రక్తహీనత దయాబెటిస్, రక్తపోటు సమస్యలపై ప్రత్యేక పరీక్షలు సలహాలు అందించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబము అనే కార్యక్రమం కింద ప్రత్యేక వైద్య నిపుణులతో కంటి పరీక్షలు, చెవి ముక్కు గొంతు, రక్తపోటు, దయాబెటిస్, దంత పరీక్షలు, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు పరీక్షలు, టీబీ పరీక్షలు చేస్తారని, సికిల్ సెల్ ఎనీమియా, మాతా శిశు సంరక్షణ, ఆరోగ్యకరమైన జీవనశైలి కొరకు వంట నూనెలను తగ్గించడం ద్వారా ఊబకాయాన్ని తగ్గించడం, రుతుక్రమ పరిశుభ్రత, పోషకాహారం గురించి మహిళలకు అవగాహన కల్పిస్తారని వివరించారు.
రక్తహీనత ఉన్న గర్భిణులు, బాలింతల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వారికి కావలసిన మందులు, పౌష్టికాహారం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించాలని ఆదేశించారు. మహిళలు శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.శిబిరంలో వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. వేములవాడ మండలం మర్రిపల్లిలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించారు. ఆ విద్యాలయంలో టాయిలెట్స్ నిర్మిస్తుండగా, కలెక్టర్ పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## గర్భిణీ లకు శ్రీమంతం

రాజన్న సిరిసిల్ల సెప్టెంబరు 25 (ప్రజా జ్యోతి)

పోషణమాసం సందర్భంగా డి డబ్ల్యూ ఓ, సిడిపిఓ ఆధ్వర్యంలో గర్భిణీ లకు. శ్రీమంతం, అన్నప్రాసన, పిల్లలకు అక్షర బ్యాసం, పుట్టినరోజు వేడుకలు మరియు ప్రీ స్కూల్ బుక్స్ గురించి, పోషకాహారము గురించి అవగాహన కలిగించారు. ఆయిల్ వాడకాన్ని తగించాలి షుగర్ వాడకం తగ్గించడం 1000రోజుల ప్రాముఖ్యత గురించి వివరించారు ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ఓ అన్ని రకాల పోషకాహారల గురించి అవగాహనా కల్పించారు సిడిపిఓ ఫ్రీ స్కూల్ బుక్స్ గురించి అవగాహనా కల్పించడం జరిగింది. ఏఎన్ఎం రక్త హీనత గురించి అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యూ ఓ లక్ష్మీరాజాం , సిడిపిఓ ఉమారాణి , సూపెర్వైజర్ సుష్మిత గారు అంగన్వాడీ టీచర్స్ జి. వింద్యారాణి, అరుణ,పద్మలత, సునీత. జ్యోతి,.మంజుల మరియు ఆయాలు గర్భవతులు, బాలింతలు మరియు చిన్నారులు పాల్గొన్నారు.



## జగిత్యాల నలంద డిగ్రీ కళాశాలలో ఘనంగా జరిగిన బతుకమ్మ వేడుకలు.

జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 25 ,ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణంలోని నలంద డిగ్రీ కళాశాలలో నలంద కల్చరల్ క్లబ్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమం లో కరస్పాండంట్ శ్రీపాద నరేష్ మాట్లాడుతూ దేవుణ్ణి



పూలతో పూజిస్తాం కానీ పూవులనే దేవునిగా భావించి పూజించే పవిత్ర పండగ బతుకమ్మ అని తెలంగాణ కే ప్రత్యేకమైన ఈ పండగను ప్రతి సంవత్సరం ఘనముగా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం లో వివిధ ఆకృతులలో విద్యార్థినిలు చేసిన బతుకమ్మలు, బతుకమ్మ వేశాధారణ లో అమ్మాయిలు ఆహుతులను ఆకట్టుకున్నారు,విద్యార్థినిలు ఉత్సాహంగా బతుకమ్మ పాటలకు నృత్యాలు చేశారు.ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## క్షణికావేశం..... కుటుంబానికి తప్పని శోకం...

### - పురుగుల మందు తాగి డ్యాన్స్ మాస్టర్ మృతి
### - శోకసంద్రంలో కుటుంబ సభ్యులు...

రామడుగు సెప్టెంబర్25( ప్రజా జ్యోతి)

క్షణికావేశ నిర్ణయంతో కుటుంబం శోక సంద్రంలో మునిగింది. రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామానికి చెందిన దాసరి శేఖర్ డాన్స్ మాస్టర్ గా ఓ ప్రైవేటు పాఠశాలలో వృత్తి చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఏమైందో మూడు రోజుల క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. అనంతరం కరీంనగర్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. గ్రామంలో మంచి పేరు సంపాదించుకున్న శేఖర్ ఇలా మృత్యువాత పడడం పట్ల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. శేఖర్ చిన్నప్పటినుండే డాన్స్ మీద ఎంతో



ఆసక్తితో పలు డాన్స్ షో లు కూడా పాల్గొని మంచి ప్రతిభను చాటాడు.ఆయన టాలెంట్ ను చూసి ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం పాఠశాలలో డాన్స్ మాస్టర్ గా పెట్టుకున్నారు.అందరితోనూ ఎంతో ప్రేమగా మాట్లాడే శేఖర్ మరణ వార్త వినగానే శోకసంద్రంలో మునిగితేలారు. మృతికి గల కారణాలు ఇంకా తెలియలేదు.యువత అనాలోచిత నిర్ణయాలతో కుటుంబాలు ఆగమవుతున్నాయని దీని పట్ల సంబంధిత అధికారులు యువతకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## కోనరావుపేటలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వోట్ చోరీ అవగాహన కార్యక్రమం..

కోనరావుపేట: సెప్టెంబర్.25(ప్రజా జ్యోతి)

కొనరావుపేట మండల కేంద్రంలోని బూత్ నంబర్లు 237, 239 లో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి ప్రభాకర్ ఆధ్వర్యంలో వోట్ చోరీ నిరోధక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడంలో ప్రతి ఓటు



విలువైనదని,వోట్లు దొంగిలించే చర్యలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు నిత్యానందం సందీప్, సృజన్, జెలంధర్,శ్రీనివాస్,జనార్ధన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయనీ కి నివాళులు అర్పించిన బిజెపి శ్రేణులు

సుల్తానాబాద్ సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి)

సుల్తానాబాద్ మున్సిపాలిటీలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ గారి జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ సేవా పక్వాడ అభియాన్ జిల్లా కన్వీనర్ నల్ల మనోహర్ రెడ్డి కో కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు చౌదరి మహేందర్ సుల్తానాబాద్ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ కొల్లూరి సంతోష్ కోట నాగేశ్వర్ సుల్తానాబాద్ రూరల్ మండల కో కన్వీనర్ సంతోష్ రెడ్డి రాజేశ్వర్ రెడ్డి పట్టణ కన్వీనర్ ఎల్లంకి రాజు కో కన్వీనర్ మరో కోకన్వీనర్ వలస సాయి కిరణ్ గుడ్ల వెంకట్ ,భూసారపు సంపత్ రామిడి రవీందర్ తదితరులు నివాళులు అర్పించారు ఇట్టి కార్యక్రమంలో మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పండిట్ దీన్ దయాల్ ఉ పాధ్యాయ అంత్యోదయ విధానాన్ని ప్రవేశపెట్టి అట్టడుగు వర్గాల పేద ప్రజల కొరకై జీవితాన్ని అంకితమిచ్చారని తెలిపారు.



## గ్రూప్ 1 కొలువు సాధించిన పూరేటి అజయ్

### ఎంపీడీవో గా ఉద్యోగం

సత్తుపల్లి సెప్టెంబర్25(ప్రజా జ్యోతి)

గ్రూప్ వన్ కొలువను సింగిల్ టైంలో,కోచింగ్ లేకుండా ఎంపీడీవో ఉద్యోగాన్ని సాధించిన ఘనత పట్టణంలో చోటుచేసుకుంది. పూరేటి అజయ్ వారి తల్లిదండ్రులు శామ్యూల్, ఝాన్సీల కుమారుడు



గురువారం ప్రకటించిన గ్రూపు1 ఫలితాలలో ఎంపీడీవో ఉద్యోగాన్ని కైవసం చేసుకున్నాడు. తండ్రి శామ్యూల్ తెలిపిన ప్రకారం 10వ తరగతి 9.8, ఇంటర్మీడియట్ 988, బీటెక్ ఐఐటి భువనేశ్వర్ లో పూర్తి చేశాడు. ఇంట్లో ఉంటూ గ్రూప్స్ ప్రిపేర్ అవుతూ గ్రూప్ 1 ఎగ్జామ్ రాసినాడు. ఈరోజు ప్రకటించిన ఫలితాలలో ఎంపీడీవో గా సెలెక్ట్ అయినాడు. ఈ విధంగా ఫస్ట్ అటెంప్ట్ లో ఉద్యోగం సాధించడం పట్ల పలువురు ఉద్యోగులు, అభిమానులు వారింటికి వెళ్లి అభినందనలు తెలియజేశారు. శామ్యూల్ తుంబూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లెక్కలు మాస్టారుగా పనిచేస్తున్నారు. ఈ విధంగా ఉద్యోగం సంపాదించడం పట్ల ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## దేవి నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఖమ్మం జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు దంపతులు..

పాలేరు,సెప్టెంబర్25 ( ప్రజా జ్యోతి)

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాలలో సందర్భంగా ఖమ్మం జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు దంపతులు



అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవదుర్గ యూత్ కమిటీ సభ్యులు విగ్రహం దాత ఎన్నబోయిన కృష్ణారావు కమిటీ సభ్యులు నంబూరి నరేష్ వడ్డెబోయిన నాగబాబు,ముద్ర బోయిన నాగబ్రహ్మం కాలింగ్ అశోక్ గోగుల వెంకటేష్ కోసూరి ఉపేందర్ లింగం మహేష్ బోయిన కిరణ్,బోయన నాగరాణి కోసూరు అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో టీపీసీ సభ్యుల సమావేశం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ టీపీసీ సభ్యులు గురువారం సమావేశమయ్యారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల




పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో బీఎస్ఎన్ఎల్ మెరుగైన సేవల కోసం 189 టవర్ల అవసరముందని టీపీసి కమిటీ, సంబంధిత అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో ఎంపీ ద్వారా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని తీర్మానించారు.బీఎస్ఎన్ఎల్ మెరుగైన నెట్వర్క్ విస్తరణ కోసం..ఎంపీ ఆధ్వర్యంలో ముందుకెళతామని టిపిసి సభ్యులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు.. కొప్పుల చంద్రశేఖర్,టీపిసి సభ్యులు ఉమ్మినేని కృష్ణ,ఇమామ్ భాయ్, అమరవాడి సత్యనారాయణ రెడ్డి, బానోత్ రంజిత్ నాయక్, మచ్చా రామారావు, పల్లెల రామ లక్ష్మయ్య గౌడ్ పాల్గొన్నారు.

## ఘనంగా పండిత్ దీన్ దయాల్ వర్ధంతి.

### గొప్ప సంఘసంస్కర్త. బిజెపి నాయకులు చిలుకూరి రమేష్.

జూలూరుపాడు, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని బిజెపి పార్టీ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సొసైటీ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చిలుకూరి రమేష్ మాట్లాడుతూ అంత్యోదయ, ఏకాత్మ,మానవవాద,సిద్ధాంత రూపకర్త, సంఘ సంస్కర్త, అర్థశాస్త్రవేత్త, రాజకీయ నాయకుడు, జర్నలిస్ట్ భారతీయ జనతా పార్టీకి పటిష్ట పునాదులు వేసిన సమర్థులు, నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహానుభావుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ అని ఆయన అన్నారు .

ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్, సిరిపురపు ప్రసాద్, బిజెపి మండల అధ్యక్షుడు భూక్య రమేష్, నిమ్మటూరి రామారావు, గుగ్లోత్ రాంబాబు, సిరుపరపు గోపాలరావు, వందనపు సుబ్బు, కిరణ్, మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధులకు నిలయంగా ఆ కాలనీ...

**అధికారులు పట్టింపేది..?**
**డ్రైనేజ్ ఏర్పాట్లు ఇంకెప్పుడు..?**
**అధికారులు స్పందించాలి.**

ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:

ప్రజా ఆరోగ్యాన్ని అనారోగ్యం పాలు చేసేలా సంబంధిత శాఖ అధికారుల పాలన ఉందని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదనే క్షేత్రస్థాయి దృశ్యాలను చూశాక చెప్పవచ్చు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనపై దృష్టి సారించి సంక్షేమ పథకాలను, ప్రజా ఉపయోగకరమైన కార్యక్రమాన్ని అందిస్తూ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుంది. ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పడేలా క్షేత్రస్థాయిలో అధికారుల తీరు ఉందని చెప్పాలి. వివరాల్లోకి వెళితే. మండలంలోని వెంకటగిరి గ్రామపంచాయతీలో గల ఎస్సీ బీసీ కాలనీలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఎక్కడబడితే అక్కడ నీరు ఆగిపోయాయి. దీంతో వర్షపు నీరు నిలువగా ఉన్నాయి. ఈ కాలనీలో నీరు నిలువ రూపంలో నిలిచిపోవడంతో దోమల వ్యాప్తికి నిలయంగా మారింది. దోమలు విపరీతంగా పెరిగిపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉంది. దోమ కాటు వలన ప్రజలకు సీజనల్ వ్యాధులు ప్రభావితం చేసే ప్రమాదం కూడా పొంచి ఉందని చెప్పాలి. వీధిలో డ్రైనేజీ ఏర్పాటు లేకపోవడం వల్ల. ఉన్న కూడా నీరు బయటకు వెళ్లే మార్గం లేకపోవడంతో, నీరు పల్లపు ప్రదేశంలో నిలిచిపోతుంది. ప్రజలకు అవసరమైన పరిస్థితి కూడా స్థానికంగా లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. రోడ్డు పక్కన ముళ్ళ పొదలు ఉన్న వాటిని తొలగించే వారే





మౌలిక వసతులు కల్పనలో భాగంగా డ్రైనేజీ వ్యవస్థ కూడా ముఖ్యమైనదే. ప్రభుత్వం ప్రజా కార్యక్రమాల కొరకు నిధులు వెచ్చిస్తున్న అధికారుల పర్యవేక్షణ లోపం వలన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్ననే ఉన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య పనులు ముచ్చట అనేదే ముచ్చటగానే మిగిలిందని చెప్పాలి. కనీసం బ్లీచింగ్ చల్లే లేకపోయారు. అవి కాస్త పాములకు నిలయంగా మారాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. పల్లెల్లో శానిటేషన్ లోపించి ఉండడంతో మున్సిపాలిటీ అధికారుల వీధి నిర్వహణ తీరును పలువురు ప్రశ్నించే విధంగా ఉందని చెప్పాలి. వర్షాలకు ఎప్పటికప్పుడు స్పెషల్ శానిటేషన్ పనులు చేయాల్సిన మున్సిపాలిటీ అధికారుల పర్యవేక్షణ లోపమా..!? లేక నిర్లక్ష్యమా..!? తెలియదు. ఈ విషయంలో ప్రజలు మాత్రం అనారోగ్యం పాలయ్యే ప్రమాదం పొంచి ఉందని చెప్పాలి. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రజలు కోరుతున్నారు.

## కల్లూరు పట్టణంలో మంత్రి పొంగలేటి పర్యటన

**షాది ఖానా ప్రారంభోత్సవం,అంబేద్కర్ లైబ్రరీ భవన శంకుస్థాపన చేసిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

కల్లూరు సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి

స్థానిక ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు ఆశా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ చేశారు.కల్లూరు పట్టణంలో పలు కార్యక్రమాలను ప్రారంభించి శంకుస్థాపనలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. ఒక మధ్య తరగతి రైతు సంపాదనలో మేము సైతం అంటూ ముందుకు వచ్చి ఈనాడు ప్రజా జీవితంలో ఆశ స్వచ్ఛంద సంస్థ ద్వారా తమ వంతు సేవ చేస్తున్నారని అన్నారు.ఎమ్మెల్యే మట్ట రాగమయి అంటే నియోజకవర్గం ఆడపడుచు అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంది. నాస్వార్థం నా ఆశ నా ప్రాంతంలో నేను సద్వినియోగం చేయాలి అధికార యంత్రాంగానికి ఆదేశించారు. 15 రోజుల్లో హాస్టల్ బిల్డింగ్ నియోజకవర్గ ఎమ్మెల్యేతో కలిసి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కల్లూరు సబ్ డివిజన్ కార్యాలయం పక్కన అంబేద్కర్ లైబ్రరీ మరియు రీడింగ్ రూమ్స్ కు శంకుస్థాపన,వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాల్లో





కుటుంబంలో నారాయణ పురం కృక్ గ్రామంలో జన్మించి ప్రభుత్వ పాఠశాలల్లో మరియు కళాశాలలో విద్యా ఆభ్యాసంతో పాటు విద్యార్థి దశలోనే విద్యార్థి సంఘానికి నాయకుడుగా పోటీ చేసి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం క్యాబినెట్ లో ముఖ్య భూమిక పోషిస్తున్న రాష్ట్ర మంత్రి శ్రీనివాసరెడ్డి విద్యార్థులతో చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకు చేసుకున్నారు. ప్రతిరోజు కళాశాలకు నాలుగు కిలోమీటర్లు తనకున్న పాత సైకిల్ పై మిత్రులతో ప్రయాణం తల్లిదండ్రుల తో వ్యవసాయ పనులు పాల్గొనటం గుర్తు చేసుకున్నారు. పొంగులేటి మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశించే సత్తుపల్లి నియోజకవర్గంలో దాదాపు వ్యవసాయ బ్యాక్ గ్రౌండ్ తో ఎకరం రెండు ఎకరాల వ్యవసాయం వ్యవసాయ కూలీలుగా నిత్యం తల్లిదండ్రులు వ్యవసాయ పనులు ప్రయాసతో ఆశతో పిల్లల ప్రయోజనం కోసం జీవిత గమ్యానికి ఏమి కావాలి అని నిర్ణయించుకుంటారు.ఉదాహరణకు సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ కొద్దిపాటి అనే తపన నలుగురికి మంచి జరిగితే ఆ విషయం నా దృష్టికి వస్తే నేను సాయం చేస్తాను అని పొంగులేటి అన్నారు.వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ సత్తుపల్లి బంగారు పల్లి కొనియాడారు. ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగి రాష్ట్ర ప్రభుత్వంలో ఎదురులేని శక్తిగా సేవా కార్యక్రమంలో ముందుండే వ్యక్తి పొంగులేటి శీనన్న అని అన్నారు.ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ మాట్లాడుతూ ఈ ప్రాంతానికి అన్నా అంటే నేనున్నానంటూ ప్రతి విషయంలో అన్నగా అండగా ఉంటున్న శీనన్న కు కృతజ్ఞతలు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరావు సమన్వయంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గెలుపుకు బిఆర్ఎస్ ఓటమికి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య కారణం అని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల వినతి మేరకు ప్రభుత్వం హాస్టల్ వసతి కొత్త క్లాస్ రూమ్స్ ఏర్పాటు, డిజిటల్ క్లాసుల మెటీరియల్ ఏర్పాటు లోటు పోస్టుల ఏర్పాటు చేయాలని పాల్గొని ఆడపడుచులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, దయానంద్ వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, ఖమ్మం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ కుమార్, కల్లూరు సబ్ డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎమ్మార్వో పులి సాంబశివుడు ఎంపీడీవో సురేష్,వ్యవసాయ అధికారి రూప,ప్రభుత్వ అధికారులు ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చందర్రావు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ తొట్టి ఆనందబాబు,కల్లూరు మండలం కాంగ్రెస్ నాయకులు అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, ఏనుగు సత్యంబాబు, చెన్నూరు కాంగ్రెస్ నాయకులు కె.వి.ఆర్, వీరబాబు, మైనార్టీ నాయకులు ముస్లిం మత పెద్దలు కల్లూరు మండలం కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## బంతి తోట లాభాల బాట.

### రైతులకు సిరులు కురిపిస్తున్న బంతి సాగు. పూజా కార్యక్రమాలతో పూలకు గిరాకీ.

జూలూరుపాడు,సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగారైతులు వాణిజ్య పంటలపై మొగ్గు



చూపుతున్నారు. మొక్కజొన్న, బంతి సాగులపై దృష్టి సారించారు. వ్యవసాయ అధికారుల అంచనాల ప్రకారం మండల వ్యాప్తంగా బంతి సాగు సుమారు 20 ఎకరాల్లో జరుగుతోంది. అయితే బంతి సాగు కోసం రహదారుల వెంట ఉన్న పొలాలను కొందరు రైతులు కౌలుకు తీసుకొనిఉ బంతిని సాగు చేస్తున్నారు. సెప్టెంబర్ అక్టోబర్ నెలల్లో పూజా కార్యక్రమాలు ఎక్కువగా ఉండటంతో ఈ నెలల్లో బంతిపూలు కోతకు వచ్చే విధంగా రైతులు బంతిని సాగు చేస్తుంటారు. వినాయక చవితి ఆ తర్వాత దేవీ నవరాత్రులు తర్వాత దీపావళి పండుగలకు పూజలు చేసేందుకు పూలకు మంచి గిరాకీ ఉంటుంది బంతి పూలకు గిరాకీ ఉండడంతో రైతులు బంతి సాగుకు మొగ్గు చూపుతున్నారు. మార్కెట్లో బంతి గిరాకిన్ పట్టి డిమాండ్ ఉంటుంది. ప్రస్తుతం కిలో 100 రూపాయలుగా బంతిని అమ్ముతున్నారు పూజా కార్యక్రమాలు ఎక్కువైనప్పుడు. డిమాండ్ తో 100 నుంచి 400 వరకు రేటు చేరుతోంది.

మార్కెటింగ్ సులభం

బంతి పూల కోసం వ్యాపారస్తులు నేరుగా పూల తోటల రైతులు వద్దకు వచ్చి హోల్సేల్ గా పూలను తీసుకువెళ్తుంటారు మరియు రైతులకు మరో అవకాశం కూడా మార్కెటింగ్ చేసుకోవడానికి ఉంటుంది ప్రధాన రహదారులు పక్కన బంతిపూలను పొలాల



పక్కనే పోసి విక్రయాలు జరపడంతో వాహనదారులు సైతం రోడ్లు వెంట ఆగి పూలను కొనుగోలు చేస్తుంటారు.

రైతులు హర్షం

మార్కెటింగ్ ఉండి డిమాండ్ కూడా ఉండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు బంతి సాగుకు ఖర్చు తక్కువ కావడం లాభాలు ఉండటంతో రైతులు లాభాల బాటపడుతున్నారు. బంతిపూలను దూరప్రాంతాలకు తీసుకువెళ్లాల్సిన అవసరం లేకపోవడం వారి పొలాల వద్దనే విక్రయాలు జరుగుతుంటాయి. గత కొన్ని సంవత్సరాలుగా నెలలను బట్టి మొక్కజొన్న ఆ తర్వాత బంతిపూలను సాగు చేస్తుంటామని రైతులు చెబుతున్నారు.

## కార్మికుల హక్కుల సాధనకై ఎఐటీయూసీ కృషి

ఇల్లందు,సెప్టెంబర్ 25, ప్రజాజ్యోతి:

జెకెఓసి పరిధిలో గుర్తింపు కార్మిక సంఘం ఎఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం గేట్ మీటింగ్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె. సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎం.డి. నజీర్ అహ్మద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎఐటీయూసీ పిట్ కార్యదర్శి నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముగ్గురు మహిళా జనరల్ అసిస్టెంట్లు,ఈపీ ఆపరేటర్లు ఎఐటీయూసీలో చేరారు. వారికి నాయకులు కండువాలు కప్పి ఆహ్వానించారు. నాయకులు మాట్లాడుతూ, గత ఒక సంవత్సరంగా యాజమాన్యంతో పలు సార్లు చర్చలు జరిపినా,కార్మిక సమస్యల పరిష్కారంలో ఎలాంటి పురోగతి కనిపించలేదని విమర్శించారు. మారుపేర్ల సమస్య, స్వంత ఇల్లు



పథకం,మెడికల్ బోర్డు, లాభాల వాటా, ట్రాన్స్ఫర్ పాలసీ, డిస్మిస్ కార్మికులకు అవకాశం,కేడర్ స్కీమ్ అమలు, కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు,ఓవర్మన్ ప్రమోషన్లు, క్లరికల్ ఖాళీలు, ఎన్–1 విధానం రద్దు వంటి అంశాల్లో యాజమాన్యం నిర్లక్ష్యం చూపుతోందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్కమ్ టాక్స్ పెర్క్ విషయంలో కార్మికులపై భారం మోపడం అన్యాయం అని, కోల్ ఇండియా మాదిరిగానే యాజమాన్యం భరించాలని డిమాండ్ చేశారు. పర్మినెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్టు కార్మికులకు లాభాల నుంచి రూ.5,500 చెల్లించనున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షుడు దాసరి రాజారామ్, సహాయ కార్యదర్శి గడదాసు నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కొరిమి సుందర్, జిల్లా సమితి సభ్యులు గుగులోత్ కృష్ణ, ఆర్.పైడి రాజు, సయ్యద్ అజీజ్ పాషా, పెరుగు వెంకటేశ్వర్లు, ప్రసాద్ రెడ్డి, పూర్ణచంద్రరావు, రాజు, మఖ్బుల్ షరీఫ్, బొర్ర నాగేశ్వరరావు, మహబూబ్, మఖ్బుల్ జాని, శాంతి, జరీనా, దుర్గా తదితరులు పాల్గొన్నారు

## భద్రాచలం గోదావరి ఘాట్ వద్ద రామభక్తుడిపై దాడి

భద్రాచలం, సెప్టెంబర్ 25 ,ప్రజాజ్యోతి :

భద్రాచలం గోదావరి స్నాన ఘాట్ వద్ద ఓ రామభక్తుడిపై షాపు నిర్వాహకుడు దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, స్నాన ఘాట్ వద్ద పిండప్రధాన, పూజా సామాగ్రిని అధిక ధరలకు అమ్ముతున్నారని ప్రశ్నించిన భక్తుడిపై మద్యం మత్తులో ఉన్న షాపు నిర్వాహకుడు బూతులు తిట్టి, దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిలో భక్తుడి తలకు తీవ్ర గాయాలు కాగా, అతనితో ఉన్న ఇద్దరు చిన్నారులు భయభ్రాంతులకు గురై కన్నీళ్లు



పెట్టుకున్నారు.

స్నాన ఘట్టాల వద్ద వ్యాపారులు, కొంతమంది పూజారులు కూడా భక్తులను నిలువన దోచుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. పూజారులు ఇతర ప్రాంతాల నుంచి పిండప్రధానాలు చేయడానికి వచ్చే భక్తులతో దురుసుగా మాట్లాడుతున్నారని, డబ్బులు కూడా కేటగిరీల వారీగా డిమాండ్ చేస్తున్నారని వారు వాపోతున్నారు. ఖమ్మం నుండి వచ్చిన ఓ భక్తుడు తెలిపిన వివరాల ప్రకారం, అస్తికలు తెచ్చి పిండప్రధానం చేయాలనుకున్నప్పుడు పూజారుల ప్రవర్తన ఎంతో మనస్తాపానికి గురిచేసిందని తెలిపారు. డబ్బులు తీసుకునే తీరు, మాట్లాడే విధానం భక్తులను బాధపెట్టేలా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భక్తుల భావాలను దెబ్బతీస్తున్న ఈ తరహా ఘటనలపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

## స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం

చర్ల, సెప్టెంబర్ 25:(ప్రజా జ్యోతి ):

చర్ల మండలంలో గురువారం 81 బెటాలియన్ సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ ప్రధాన కార్యాలయం, ఎస్.ఎన్. పురం , చర్ల పోలీస్ అధికారులు స్వచ్ఛతా హీ సేవా అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమాన్ని కేరళ–కర్ణాటక సెక్టార్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, డాక్టర్ విపుల్ కుమార్, ఐపీఎస్ 81 బెటాలియన్ సిఆర్పిఎఫ్ కమాండెంట్ ముఖేష్ కుమార్ సింగ్ ఉదయం 08 గంటలకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జవాన్లు వారి కుటుంబ సభ్యులు స్థానిక పౌరులు స్వచ్ఛతా హీ సేవా అభియాన్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్ డాక్టర్ విపుల్ కుమార్, ఐపీఎస్ దళ అధికారులు, జవాన్లు స్థానిక పౌరులను ఉద్దేశించి మాట్లాడుతూ పరిశుభ్రత అనేది కేవలం ప్రభుత్వం ఏదైనా సంస్థల బాధ్యత మాత్రమే కాదు అని ప్రతి పౌరుడి విధి అని అన్నారు. తమ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో బాధ్యతాయుతంగా సహకరించాలని ఆయన పౌరులకు పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా జరిగే స్వచ్ఛతా కార్యక్రమం లక్ష్యం కేవలం పరిశుభ్రత మాత్రమే కాదు అని సమాజంలో అందరు పరస్పర సామరస్యం సహకార స్ఫూర్తిని బలోపేతం చేయడం అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా హాజరైన అధికారులు సైనికులు తమ చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచడంలో ఎల్లప్పుడూ సహకరిస్తామని ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యాలయ ప్రాంగణం, నివాస ప్రాంతం, చుట్టుపక్కల రోడ్లను శుభ్రం చేశారు. అదేవిధంగా స్థానిక పౌరులు పాల్గొని విద్యార్థులు పరిశుభ్రత పై నినాదాలు పోస్టర్లను ప్రదర్శించారు. పరిశుభ్రత అనేది కేవలం ఒక రోజు కార్యక్రమం కాదు నిరంతరాయంగా అందరు కలిసి చేయాలి అని అన్నారు . ఈ కార్యక్రమం ముగింపులో ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కమాండెంట్ పాల్గొన్న వారందరినీ వారి సహకారాన్ని అభినందించారు ఈ కార్యక్రమం ద్వారా స్థానిక పౌరులు బలగాల సిబ్బందికి మధ్య పరస్పర సహకారం సంబంధాలు కూడా బలోపేతం అయ్యాయి అని అన్నారు .ఈ కార్యక్రమం లో శ్ రాజేష్ డోగ్రా (డిప్యూటీ కమాండెంట్), ఇన్స్పెక్టర్ కృష్ణ కుమార్ సింగ్, ఇన్స్పెక్టర్ నరేంద్ర కుమార్ యాదవ్, చర్ల సిఐ రాజు వర్మ ,ఎస్ ఐ నర్సిరెడ్డి ,ఎస్ ఐ కేశవ , డాక్టర్ నగేష్ పీహెచ్సి సత్యనారాయణ పురం , సత్యనారాయణ పురం గ్రామ పంచాయతీ అధికారి కె . ప్రియదర్శిని గ్రామ పంచాయతీ అధికారి ఈ శ్రీరామ్ మూర్తి కలివేరు,గ్రామ పంచాయతీ అధికారి ఆర్ శోభ రాణి ఆర్ కొత్తగూడెం , గ్రామ పౌరుల , పెద్దలు , పత్రికా మిత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# జటాప్రోల్ ఉన్న దేవాలయాలను మరల మల్లేశ్వరంలో నిర్మించాలని గ్రామ ప్రజలు ఎదురుచూపులు

కొల్లాపూర్ సెప్టెంబర్ 24 గురువారం. (ప్రజా జ్యోతి)
కొల్లాపూర్ నియోజక వర్గం పెంట్లవెల్లి మండలం పాత మల్లేశ్వరం 1980లో శ్రీశైలం డ్యామ్ నిర్మాణం కొరకు మా గ్రామాన్ని ఎత్తేశారుఅప్పుడు మాకు దేవాలయము ఉండేది,ఆ దేవాలయాలను జటప్రోలు సంస్థానం వారు తీసుకు పోయారు.ఇప్పుడు నేటి లేని విధంగా చూడ చక్కని శిల్పాలతో చెక్కిన అందచందాలతో రూపురేఖలతో రూపొందించిన విగ్రహాలు దేవాలయంలో ఉన్నాయి.అలాంటి దేవాలయాన్ని మళ్లీ మల్లేశ్వరం గ్రామంలో పూర్వ వైభోగంలాగా నిర్మించాలని కోరుకుంటూ గ్రామ ప్రజలు మంత్రి జూపల్లి కృష్ణారావుకు మొరపెట్టుకున్నారు, కృష్ణా నది అంగరంగ వైభవంగా ఏర్పాటు చేసుకోవాలని ప్రజలు యువకులు ఐకాన్ బ్రిడ్జి నిర్మిస్తున్నారు. కాబట్టి హైలాండ్గా ప్రకటించిన పెద్ద గుట్ట ఉన్నది. అనంతరం మా గ్రామ దేవాలయాలు మాకు కావాలి అని





తీసుకున్న నిర్ణయం,వారి ఆవేదనలు ప్రభుత్వానికి వ్యక్తం చేస్తున్నారు. హైలాండ్ గా ప్రకటించిన పెద్ద గుట్ట పైన జటప్రోలు లో ఉన్న దేవాలయాలను తీసుకొచ్చ పైన దేవాలయము ఉంటే చుట్టుముట్టు ప్రాంతాల ప్రజలు అదేవిధంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి దేవాలయా అందాలను తిలకిస్తారని గ్రామ ప్రజల అభిప్రాయం. పాత మల్లేశ్వరం గ్రామంలో వెలసిన దేవాలయానికి చరిత్ర ఉండేది. పురాణాలలో గ్రామ ప్రజలు లిఖితపూర్వకంగా ప్రజా పాలన గ్రామసభ సమక్షంలో అధికారులకు ప్రభుత్వానికి తెలియపరచి కూడా 15 నెలలు గడుస్తున్నది. మా దేవాలయాలను మా ఊర్లో నిర్మించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డికి. తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ







యువతరం ప్రజలు మరల తిరిగి మల్లేశ్వరం దేవాలయంని కొత్త మల్లేశ్వరంలో నిర్మించాలని గ్రామ యువకులు ప్రజలు అనుకున్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమునీకీ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర పర్యటక టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మన జిల్లా నుంచి మంత్రిగా ఉండడం మన అదృష్టం ఆయనకు పలుసార్లు మా దేవాలయ గురించి వివరించాము. చుట్టుపక్కల ఉన్న దేవాలయాల కంటే మా గ్రామ దేవాలయానికి చరిత్ర ఉన్నది ఎక్కడ సెంటర్లో ఉన్న పెద్దగుట్టను హైలాండ్గా నిర్మించాలని మంత్రి ప్రకటన చేశారు అదేవిధంగా గ్రామాన్ని టూరిజంగా ప్రకటిస్తామని మాట ఇచ్చారు. టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఉన్నందున మా అదృష్టం. ఐలాండ్ గా ప్రకటించిన పెద్దగుట్ట పైన టూరిజం గ్యారేజీలు కట్టాలి అని ఆలోచన ఉన్న ప్రభుత్వం.గ్యారేజీలు కట్టే బదులు దేవాలయం నిర్మిస్తే చాలా బాగుంటుందని గ్రామ ప్రజల అభిప్రాయం, జట్ పోల్ గ్రామంలో ఉన్న దేవాలయాలను తీసుకువచ్చి మళ్లీ గతంలో ఉన్నట్లు దేవాలయాన్ని మల్లేశ్వరము పెద్దగుట్ట పైన. నిర్మించుకుంటే బాగుంటుందని గ్రామ యువకులు ప్రజలు మంత్రి జూపల్లి కృష్ణారావుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డికి యువకులు ప్రజలు మొరపెట్టుకుంటున్నారు. పెద్దగుట్ట పైన దేవాలయాన్ని కట్టుకుంటే చుట్టుపక్కల ఉన్న ప్రకృతి అందాలు సముద్రా అలలు దేవాలయానికి తాకి పుణ్యక్షేత్రంగా వెలుస్తుందని యువకులు ప్రజల అభిప్రాయం.అనంతరం మా గ్రామం శివారులో నుంచి రెండు గట్ల మధ్యన సాధువులు మా దేవాలయం గర్భగుడి లోపలి క్రింద భాగముల నుండి సాదులు ప్రతి సంవత్సరము శివరాత్రి వచ్చినప్పుడు కాలినడకలతో శివదీక్షతో స్వాములు గర్భగుడి క్రింద గృహలోనుండి శ్రీశైలం క్షేత్రంలో ఉన్న పార్వతి పరమేశ్వరులను దర్శించుకోవడానికి ప్రయాణం చేస్తూ ఉండేవారు అని పురాణాలు చెబుతూ మంత్రి మరియు టూరిజం మంత్రి జూపల్లి కృష్ణారావుకి మల్లేశ్వరం గ్రామ యువకులు ప్రజలు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు.మా గ్రామం దగ్గర సప్త నదులు కలుస్తూ ఉంటాయి దేవాలయము ఉంటే పుణ్యక్షేత్రముగా మాగ్రామ దేవాలయం ఉంటుందని గ్రామ యువకులు ప్రజలు తెలుపుతున్నారు.

## తమవి అక్రమ భూములు కావు.. సక్రమ భూములే

### చెన్నూరు గ్రామరైతు పత్తి రాజు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 25, (ప్రజా జ్యోతి)
మంచిర్యాల జిల్లాలోని చెన్నూ ర్ గ్రామ శివారంలో ఉన్న తన భూములు అక్రమ భూములం టూ కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అవి సక్రమమైన భూమిలేనని ఆ భూముల య జమాని, రైతు పత్తి రాజు తెలి పారు. ఇటీవల గత 17వ తేదీ న "బినామి పేరున అక్రమ భూ ములు" అనే శీర్షికతో చెన్నూరు డెట్ లైన్ తో ప్రజాజ్యోతి దిన పత్రికలో తన భూములు అక్ర మమైన భూములు అంటూ వ చ్చిన వార్తాకథనాలను ఆయ న తీవ్రంగా ఖండించారు. గురు వారం ఆయన ఆదిలాబాద్ ప్ర జాజ్యోతి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధితో మాట్లాడారు. చెన్నూరు శివారంలో ఉన్న 867/2/3 సర్వే నంబర్ లో 2.3 ఎకరాలు, 869/2/1/1 స ర్వే నంబర్ లో 1.1 ఎకరము లు, సర్వే నంబర్ 869/2/2లో రెండు ఎకరములు గల భూ ములు అసైన్మెంట్ భూములు అని తప్పుడు, దుష్ప్రచారం చేస్తున్నారని, అవి కొనుగోలు చేసిన రిజర్వేషన్ పట్టా భూ ములు అని ఆయన పేర్కొన్నా రు. మొత్తం 5.13 ఎకరాల భూ మిని ఆ సైన్ మెంటు భూమి గా చిత్రీకరిస్తూ కొందరు పుష్ప చారం చేస్తున్నారని, తన పట్ల గిట్టని వారు ఈ దుష్ప్ర చారా నికి ఒడి గడుతున్నారని పేర్కొ న్నారు. తమ భూములకు బ యట మార్కెట్లో మంచి ధర ప లకడం వల్ల ఓర్వలేని, గిట్టని వారు కొందరు అవి అసైన్మెంట్ భూములు అంటూ దుష్ప్రచా రం చేస్తున్నారన్నారు.

## ఐఏఎస్ స్మితాసబర్వాల్‌కు హైకోర్టులో ఊరట

మొదటిపేజీ తరువాయి..

ఆమెపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని న్యాయస్థానం ఆదేశాలు జారీచేసింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఘోష్ కమిషన్ విచారణ జరిపి ప్రభుత్వానికి సమర్పించిన నివేదిక అమలును నిలిపివేయాలంటూ స్మితా సభర్వాల్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌పై వాదనలు విన్న ధర్మాసనం.. నివేదిక ఆధారంగా ఆమెపై చర్యలు తీసుకోవద్దని ప్రభుత్వానికి స్పష్టం చేసింది. స్మితా సభర్వాల్ గత ప్రభుత్వ హయాంలో సీఎంవోలో అదనపు కార్యదర్శిగా పనిచేశారు. ఘోష్ కమిషన్ రిపోర్టు ఆధారంగా తనపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వానికి మధ్యంతర ఆదేశాలివ్వాలని కోరారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తనను సాక్షిగా పిలిచిందని, అయితే తనపై ఆరోపణలు చేసే ముందు చట్టప్రకారం ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని తెలిపారు. విచారణ కమిషన్ చట్టం–1952లోని 8బీ, 8సీ సెక్షన్ల ప్రకారం నోటీసు ఇచ్చి వివరణ తీసుకోవాలన్న నిబంధనలను కమిషన్ అమలు చేయలేదని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, రాష్ట్ర ప్రభుత్వ అధికారిగా ఆ నిర్మాణ పురోగతిని సమీక్షించానని తెలిపారు. సీఎంవో ప్రత్యేక కార్యదర్శి హోదాలో మూడు బ్యారేజీల నిర్మాణ స్థలాలను కూడా సందర్శించినట్టుగా కమిషన్ నివేదికలో ఉన్నదని పేర్కొన్నారు. మేడిగడ్డ, అ న్నారం, సుందిల్ల బ్యారేజీల నిర్మాణానికి పరిపాలనా అనుమతి, ఆమోదాల మంజూరులో తన ప్రమేయం లేదని తెలిపారు. తనకు వ్యతిరేకంగా వాంగ్మూలం ఇచ్చిన సాక్షులను విచారించే అవకాశం కూడా కల్పించకపోవడం చట్ట వ్యతిరేకమని ప్రకటించాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో తన పాత్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు లోబడి ఉన్నదని తెలిపారు. క్యాబినెట్ ఎదుట ఫైళ్లు ఉంచలేదు కాబట్టి చర్యలు తీసుకోవాలని కమిషన్ పేరొనడం చెల్లదని తెలిపారు. కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటే తన ప్రతిష్ఠకు భంగం వాటిల్లుతుందని తెలిపారు. నివేదిక రద్దు చేయాలనని, తుది ఉత్తర్వులు వెలువరించే వరకు నివేదిక అమలును నిలిపివేస్తూ మధ్యంతర ఉ త్తర్వులు ఇవ్వాలని కోరారు.

## సచివాలయంలో ఘనంగా బతుకమ్మ

మొదటిపేజీ తరువాయి..

హాజరయ్యారు. తెలంగాణ సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ బతుకమ్మ ఉత్సవాలలో సచివాలయంలోని ఉన్నతాధికారుల నుండి అన్ని



స్థాయిల్లోని మహిళా ఉద్యోగులు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళా ఉద్యోగులు, వారి పిల్లలు, చిన్నారులు అంతా ఒక చోట చేరి ఆటపాటలతో సంబరాలు చేశారు. దాండియా, బతుకమ్మ ఆటపాటల మధ్య జరిగిన ఈ ఉత్సవాలలో సచివాలయ ఉన్నతాధికారులు, ఉ ద్యోగుల సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సచివాలయ ఉ ద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మహిళా ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు రమాదేవి, సంఘం సభ్యులు శైలజ, మంగ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలపై బీఆర్ఎస్ అప్రమత్తం

మొదటిపేజీ తరువాయి..

ఉండాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. అందరితో మమేకమై ఉండే గెలుపు గుర్రాలకు పోటీకి అవకాశం కల్పించేలా చూడాలని సూచించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని.. ప్రజలు భారత రాష్ట్ర సమితి, కేసీఆర్ వైపు ఎదురు చూస్తున్నారన్నారు. హామీలు అమలు చేయకపోవడం, ప్రభుత్వ వైఫల్యాలు, స్థానిక సమస్యల్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పల్లె ప్రగతి పేరిట గ్రామీణ ప్రాంతాల్లో భారత రాష్ట్ర సమితి హయాంలో చేసిన కార్యక్రమాలు, వాటి ఫలితాలు.. ఇప్పుడు పల్లెల్లో పరిస్థితిని కూడా ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని వివరించారు. బతుకమ్మ పండుగకు కూడా రాష్ట్ర ప్రభుత్వం సరైన ఏర్పాట్లు- చేయలేదని, తెలంగాణ సంస్కృతి పట్ల కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. స్థానికంగా భారత రాష్ట్ర సమితి నేతల ద్వారా బతుకమ్మ కోసం ఏర్పాట్లు- చేసేలా చూడాలని సూచించారు. అదే సందర్భంలో ప్రజలతో నిత్యం సంబంధాలు నెరుపుతూ ముందుదాలని అన్నారు.

## పింఛన్లు పెంచడం చేతకాకపోతే రాజీనామా చేయి

**రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచాలి**

**మానవత్వం లేని ముఖ్యమంత్రి**

**నవంబర్ లో ఛలో హైదరాబాద్..పెన్షన్ దారుల మహాగర్జన**

దేవరకద్ర సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి
వికలాంగులకు పింఛన్లు పెంచడం చేతకాకపోతే వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలని తెలంగాణ వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకుడు రాష్ట్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. గురువారము మండల కేంద్రంలో శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో వికలాంగుల హక్కుల పోరాట సమితి, చేయూత పెన్షన్ దారుల ఆధ్వర్యంలో నియోజకవర్గ సన్నాహక సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మందకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ రూ 6 వేలకు మరియు వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, మరియు అన్ని రకాల చేయూత పెన్షన్లు రూ 4 వేలకు పెంచాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. వృద్ధులకు,వితంతువులకు, ఒంటరి మహిళలకు 4000/-మరియు వికలాంగుల కు 6 వేలు పెన్షన్ ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవ్వకుండా మోసం చేశాడని అన్నారు. 2023 ఎన్నికల సమయంలో వికలాంగుల పెన్షన్ 6 వేలు , మిగితా చేయూత పెన్షన్ దారుల పెన్షన్ రూ 4 వేలకు





పెంచుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బహిరంగంగా హామీ ఇచ్చారు. ఈ నెల ఓటు వేయండి,వచ్చే నెల నుండే పెన్షన్ తీసుకోండని మాట్లాడిన రేవంత్ రెడ్డి ఓటు వేశాక ముఖ్యమంత్రి అయి పెన్షన్ దారులందర్నీ ఘోరంగా మోసం చేశాడని ఆయన విమర్శించారు. రేవంత్ రెడ్డి చేసిన మోసం గురించి ప్రతిపక్షాలు కూడా మాట్లాడకుండా చేయూత పెన్షన్ దారులకు అన్యాయం చేస్తున్నాయని ఆయన అన్నారు. 50 లక్షల పెన్షన్ దారుల పక్షాన వికలాంగుల హక్కుల పోరాట సమితి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పోరాటం చేస్తుందని ఆయన అన్నారు.వెంటనే 4000 /-6000 /- పెంచి ఇవ్వాలని అదేవిధంగా కొత్త పెన్షన్ దారులకు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ ఆయన చేశారు. పెన్షన్లు పెంచకపోతే చలో హైదరాబాద్ నవంబర్ లో పరేడ్ గ్రౌండ్ లో లక్షలాది మందితో మహా గర్జన నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో వి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లపల్లి నరేందర్, వి హెచ్ పి ఎస్ జాతీయ ఉపాధ్యక్షులు బి.కె నరసింహం, ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి (జిల్లా ఇంచార్జి) బొర్ర బిక్షపతి మాదిగ,రాష్ట్ర కార్యదర్శి (జిల్లా కొ ఇంచార్జి) భైరపోగు శివకుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ దేవరకద్ర నాయకుడు బాలరాజు మాదిగ వి హెచ్ పి ఎస్ మండలం ఇంచార్జి మట్టం పారిజాత, వీహెచ్పీఎస్ మండలం అధ్యక్షులు వెంకటేష్,శ్రీలక్ష్మి,కొండ తిరుపతయ్య, ఎం ఆంజనేయులు, మాధవ్ రెడ్డి,వెంకటమ్మ, కృష్ణ రెడ్డి, వెంకట్రాములు, జైపాల్ రెడ్డి, నాగన్న,శ్రీరాములు, దగ్గుల బాలరాజు,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలపై ప్రభుత్వం దాష్టీకం

మొదటిపేజీ తరువాయి..

ఎక్కడిక్కడ అరెస్టులు చేసి పోలీసు స్టేషన్లకు తరలించడం సిగ్గుచేటు- అని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళా ఉద్యోగులకు గౌరవం లేదా... గుర్తింపు లేదా..? అని ప్రశ్నించారు. ప్రజా పాలన అని రాక్షస పాలన కొనసాగిస్తారా..? అని నిలదీశారు. ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ సంబురం లేకుండా చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వారి ఉసురు తగులుతుందని అన్నారు. అంగన్‌వాడీల సేవలను గుర్తించిన కెసిఆర్ వారు వర్కర్లు కాదని, అంగన్‌వాడీ టీ-చర్లు అని పోస్టును ఉన్నతీకరించి వారి గౌరవాన్ని పెంచారని గుర్తు చేశారు. 2014 నాటికి అంగన్‌వాడీ టీ-చర్లకు కేవలం రూ.4,200, వారి సహాయకులకు రూ.2,200 వేతనం లభించేదని, కానీ బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీ టీ-చర్ల వేతనాన్ని రూ.13,650లకు, మినీ అంగన్ వాడీ టీ-చర్ల వేతనాన్ని రూ.7,800లకు, అంగన్‌వాడీ హెల్పర్ల వేతనాన్ని రూ.7,800 లకు పెంచి దేశంలోనే అత్యధికంగా చెల్లించారని చెప్పారు. అభయహస్తం పేరిట ఇచ్చిన ఎన్నికల



మేనిఫెస్టోలో అంగన్‌వాడీ టీచర్ల వేతనాన్ని 18,000లకు పెంచుతామని, ఇపిఎఫ్ పరిధిలోకి తీసుకువచ్చి ఉద్యోగ భద్రత కల్పిస్తామని ప్రకటించారని పేర్కొన్నారు. మాయ మాటలు చెప్పి, 22 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీకి అతీ లేదు, గతీ లేదని విమర్శించారు. మహాలక్ష్మి పేరిట సిఎం అమలు చేస్తున్న ఉచిత బస్సుల్లోనే జిల్లాల నుంచి సచివాలయం వద్దకు వచ్చి మిమ్మల్ని నిలదీస్తున్నారని, రేవంత్‌రెడ్డి మోసపూరిత వైఖరి పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. అరెస్టులు చేసిన అంగన్‌వాడీలను వెంటనే విడుదల చేయాలని, ఎన్నికల మేనిఫెస్టోలో వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హరీశ్‌రావు బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

## అంగన్‌వాడీలకు దసరా సెలవులు

మొదటిపేజీ తరువాయి..

చేయాలని ఐఎన్టీయూసీ అనుబంధ తెలంగాణ స్టేట్ ఇందిరా ప్రియదర్శిని అంగన్వాడీ టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ బి.అన్నపూర్ణ, ఇతర ప్రతినిధుల బృందం మంత్రి సీతక్కను ప్రత్యేకంగా కలిసి ఇటీ-వల విజ్ఞప్తి చేశారు. వీరి విజ్ఞప్తిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన మంత్రి సీతక్క సెలవులు మంజూరు చేయించారు. ఈ మేరకు 27 నుంచి అక్టోబర్ 4 వరకు దసరా సెలవులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు విడుదలయ్యాయి. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ టేక్ హోమ్ రేషన్ విధానంలో లబ్ధిదారులకు యధావిధిగా పోషకాహారాన్ని అందజేయాలని సూచించారు. అంగన్వాడీలకు సెలవులు మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి, మంత్రి సీతక్కకు అంగన్వాడీ టీ-చర్లు, హెల్పర్లు కృతజ్ఞతలు తెలిపారు. 8 రోజుల పాటు- అంగన్‌వాడీ కేంద్రాలు మూసి ఉండనున్నాయి.

## మద్యం దుకాణాల కేటాయింపు షెడ్యూల్ ఖరారు

మొదటిపేజీ తరువాయి..

పద్ధతిలో దుకాణాలను కేటాయించనున్నారు. 2025 డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30వ తేదీ వరకు అంటే రెండేళ్ల కాలానికి అనుమతులతో ఎక్సైజ్ శాఖ కొత్త లైసెన్సులు జారీ చేయనుంది. కొత్త మద్యం దుకాణాలకు దరఖాస్తు రుసుం రూ. 3 లక్షలుగా నిర్ధారించారు. ఎక్సైజ్ చట్టం 1968 ప్రకారం శిక్ష పడిన వారు, ప్రభుత్వానికి బకాయిలు



పడి సక్రమంగా చెల్లింపులు చేయని వారు దుకాణాలు పొందేందుకు అనర్హులు. ఇక మద్యం దుకాణాల కేటాయింపుల్లో గౌడ సామాజిక వర్గానికి 15 శాతం, ఎస్సీలకు 10, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించనున్నారు. ఈ నేపథ్యంలో రిజర్వేషన్ దరఖాస్తుదారులకు కుల ధ్రువీకరణ పత్రాన్ని తప్పనిసరి చేశారు అధికారులు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967